
బుధవారం 25 ఫిబ్రవరి 2026

https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు







## ప్రభుత్వ డైట్, బీఈడీ, బీపీఈడీల బలోపేతం

- మంత్రి నారా లోకేష్

- వివరాలు 5 లో..



## నాటినుంచీ హిందూమతంపై

# వ్యవస్థీకృత దాడి



- తిరుమల గిరులను కుదించారు... కల్తీతో అపవిత్రం చేశారు
- తిరుమల డిక్లరేషన్‌పై జగన్ ధిక్కారం
- గత పాలనలో టీటీడీలో ఉద్దేశపూర్వకంగా అన్యమత ప్రచారం
- జరిగిన అపచారాలపై తీవ్రంగా స్పందించిన హైందవ మఠాలు
- కల్తీకి ఆస్కారంలేని విధంగా కఠినతరంగా నిబంధనలు
- హిందువుల మనోభావాలు కాపాడే బాధ్యత మాది
- కల్తీ నెయ్యి వ్యవహారంపై శాసనసభలో లఘు చర్చలో సీఎం చంద్రబాబు
- మహాపాపం పేరిట సభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్

2

### కొత్తగా

## సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ

- ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయం, ఆమోదం
- సీఎం అధ్యక్షతన మంత్రిమండలి భేటీ
- అజెండాలోని 55 అంశాలపై చర్చ, ఆమోదం
- అభివృద్ధిని సమర్థంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి..
- బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రులకు హితవు
- రాజమండ్రి, శ్రీకాకుళం ఘటనలపై సీఎం సీరియస్

3

### హిందూ ధర్మంపై దాడి జరిగితే

## ముక్త కంఠంతో ఖండించాలి



- భాష, కులం, ప్రాంతాలకు అతీతంగా జరగాలి
- లేదంటే.. ఆ పరంపర కొనసాగే ప్రమాదముంది
- గత టీటీడీ బోర్డు, వెనకేసుకొస్తున్నవారే పాపానికి బాధ్యులు
- మహాపచారానికి పాల్పడిన వారికి శిక్ష పడి తీరాలి
- కల్తీ నెయ్యిపై లఘు చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

4

## మార్కాపురానికి నేడు సీఎం

- కొత్త జిల్లాలో చంద్రబాబు తొలి పర్యటన
- వెలిగొండ ప్రాజెక్టు సందర్శన
- ఫీడర్ కెనాల్ పనులకు శంకుస్థాపన

5

### 2020లో నెయ్యి సేకరణ

## నిబంధనలు మార్చారు

- సమగ్ర అధ్యయనం లేకుండా సడలింపు
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

17



## జూ.కాలేజీల్లో ఖాళీల భర్తీ

- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కాలేజీల పరిపుష్టి
- శాసనమండలిలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్

5

### మహిళలు, చిన్నారుల భద్రతకు

## అధిక ప్రాధాన్యం



- గంజాయి సాగును పూర్తిగా అరికట్టాం
- డ్రగ్స్ నియంత్రణకు పటిష్ట చర్యలు
- కూటమి వచ్చాక నేరాల శాతం తగ్గింది
- దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన నిందితుడి కుటుంబసభ్యులపైనా దృష్టి
- మండలిలో హోంమంత్రి అనిత

15

### పర్యాటకంలో

## కీర్తి కిరీటంగా విశాఖ



- మూడు నగరాలను హబ్‌లుగా తీర్చిదిద్దుతాం
- సీఆర్‌జెడ్ 19 అమలుతో తొలగనున్న అడ్డంకులు
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

16

### • లోకేష్ ఆతిథ్యంలో గోదావరి మమకారం!



ఆత్మీయ ఆతిథ్యానికి చిరునామా అయిన గోదావరి జిల్లా పరిధి కాకినాడ, అమలాపురం పార్లమెంటు కూటమి ప్రజాప్రతినిధులు, కుటుంబసభ్యులకు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన విందు ప్రేమ ఆప్యాయతల మధ్య సాగింది.

6

### • 'ఆట'విడుపు



ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ ఆటవిడుపులో భాగంగా మూడు రోజులపాటు నిర్వహించే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్రీడా ఉత్సవాలు విజయవాడలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.

14

చైతన్యరథం

## నాటి నుంచి హిందూమతంపై

# వ్యవస్థీకృత దాడి

- తిరుమల గిరులను కుదించారు... కల్తీతో అపవిత్రం చేశారు
- తిరుమల డిక్లరేషన్ పై జగన్ ధిక్కారం
- గత పాలనలో టీటీడీలో ఉద్దేశపూర్వకంగా అన్యమత ప్రచారం
- జరిగిన అపచారాలపై తీవ్రంగా స్పందించిన హైందవ మఠాలు
- కల్తీకి ఆస్కారం లేని విధంగా కఠినతరంగా నిబంధనలు
- హిందువుల మనోభావాలు కాపాడే బాధ్యత మాది
- కల్తీ నెయ్యి వ్యవహారంపై శాసనసభలో లఘు చర్చలో ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- వైసీపీ హయాంలో మహాపాపం పేరిట సభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సీఎం



అమరావతి (చైతన్య రథం): 2005 నుంచీ ఓ పద్ధతి ప్రకారం హిందూమతంపై దాడి జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తిరుమల పరిధిని ఏడు కొండలనుంచి రెండు కొండలకు మాత్రమే పరిమితం చేస్తూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జీవో తీసుకొచ్చారని, అప్పటినుంచే హిందూ మతంపై క్రమబద్ధంగా దాడి మొదలైందని ఆక్షేపించారు. అప్పటి పంచాయితీరాజ్ శాఖ కార్యదర్శిగా ఉన్న శామ్యూల్ అనే క్రైస్తవ అధికారి ఈ జీవో జారీ చేశారని గుర్తు చేశారు. హిందూ సమాజంతోపాటు రెండేళ్లపాటు తాము చేసిన పోరాటాల కారణంగా వెనక్కి తగ్గారని సీఎం స్పష్టం చేశారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై శాసనసభలో చేపట్టిన లఘు చర్చలో భాగంగా ముఖ్యమంత్రి సుదీర్ఘంగా పసంగించారు. ఈ వ్యవహారంపై ‘మహాపాపం’ పేరిట అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వైసీపీ హయాంలో 20.01 కోట్ల లడ్డూ ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో తయారు చేసి ఘోర అపచారం చేశారని ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. రాజకీయ వివాదం ఉండకూడదని సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులతో సిట్ ఏర్పాటైందని సీఎం వివరించారు. సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేసి విచారణ చేయాలని ఆదేశించినట్టు తెలిపారు. తప్పుచేసిన నిందితులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపించిందన్నారు. అందుకే ఈ వ్యవహారంపై ఏకసభ్య కమిటీ వేయాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. లడ్డూ వ్యవహారంలో అనేక తప్పులు చేశారని సీఎం పేర్కొన్నారు. 2019–24 మధ్య 59.71 లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగించారన్నారు. రూ.231.51 కోట్ల అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనల్ని నీరుగార్చారని, కల్తీ నెయ్యి వ్యవహారం ఓ ప్రణాళిక ప్రకారం లాలూచీ పడిన లూటీ అని స్పష్టంగా తేలిందన్నారు. కల్తీ నెయ్యి అని నిర్ధారణ అయినా... నివేదికలు వచ్చినా అప్పటి టీటీడీ చైర్మన్ దానిని తొక్కి పెట్టారన్నారు. లడ్డూలో జంతు కొవ్వు కలిసిందని తానేమీ సొంతగా చెప్పలేదని.. ఎన్డీడీబీ కాఫ్ ఇచ్చిన నివేదికనే బయటకు వెల్లడించానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

> ***2005 నుంచీ ఓ పద్ధతి ప్రకారం హిందూమతంపై దాడి జరిగింది. తిరుమల పరిధిని ఏడు కొండలనుంచి రెండు కొండలకు మాత్రమే పరిమితం చేస్తూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తెచ్చిన జీవోనుంచే హిందూమతంపై ఈ దాడులు మొదలైనట్టు భావించాలి. హిందూ సమాజంతోపాటు రెండేళ్లపాటు మేము చేసిన పోరాటాల కారణంగా.. వెనక్కి తగ్గారు. లేదంటే పరిస్థితి ఇంకెలా ఉండేదో..***

### అప్పటి బోర్డుకు, చైర్మన్‌కు తెలియకుండా తప్పులు జరిగాయా?

కల్తీ నెయ్యి సరఫరాకు అనుగుణంగా టెండర్ నిబంధనల్ని సడలించారని.. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సరఫరా చేయాలన్న నిబంధన తొలగించారని పేర్కొన్నారు. నెయ్యి ఉత్పత్తిలో అనుభవాన్ని 3ఏళ్ల నుంచి ఏడాదికి కుదించారన్నారు. రోజుకు 12 టన్నుల వెన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 8 టన్నులకు తగ్గించారన్నారు. అక్రమాలకు తెరతీసేలా డెయిరీల వార్షిక టర్నోవర్ రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు పరిమితం చేశారన్నారు. సాంకేతిక అధ్యయనం, ఫీల్డ్ విజిట్లకు పూర్తిగా మినహాయింపు ఇచ్చారని.. వీటితోపాటు ఫుడ్ సేఫ్టీ నిబంధనల్ని కూడా నీరుగార్చారన్నారు. ఈ కల్తీ నెయ్యి వ్యవహారంలో ప్రధాన సూత్రధారులుగా పోమిల్ జైన్, విపిన్ జైన్‌తో పాటు భోలే బాబా ఆర్గానిక్ డెయిరీ ఉందన్నారు. ఏఆర్, శ్రీవైష్ణవీ, మాల్ గంగా డెయిరీలు భోలేబాబా డెయిరీకి షెల్ కంపెనీలుగా వ్యవహరించి కల్తీ నెయ్యి సరఫరా చేశారని సీఎం స్పష్టం చేశారు. రూ.4.5 కోట్ల లంచం డబ్బుతో నాటి చైర్మన్ పీఏ చిన్నప్పన్న అడ్డంగా దొరికి పోయారని సీఎం తెలిపారు. తప్పుడు రిటర్నులతో తప్పుదారి పట్టించారని.. ల్యాబ్ నివేదికల్ని కూడా ఫోర్జరీ చేశారన్నారు. ల్యాబ్‌ల కన్నుగప్పి టెండర్లు దక్కించుకున్నారన్నారు. కల్తీ నెయ్యి తయారీకి, సరఫరాకు ఓ ముఠాగా ఏర్పడ్డారని... తయారీకి వివిధ రకాల రసాయనాలు వినియోగించినట్టు కూడా సిట్ తేల్చిందన్నారు. శ్రీవారి ప్రసాదాన్ని కలుషితం చేసి ఘోర అపచారం చేశారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. టీటీడీలోని సాంకేతిక నిపుణులకు కూడా ఖరీదైన ఫోన్లు ఎరవేసి కల్తీ నెయ్యికి గేట్లు తెరిచారన్నారు. మోనో గ్లిసరైట్, ఎసిటిక్ యాసిడ్‌లాంటి ద్రమ్ములను, లంచాల వివరాలతో కూడిన డైరీని కూడా సిట్ స్వాధీనం చేసుకుందని తెలిపారు. ఈ కుట్రకు పాల్పడిన నిందితులపై సిట్ అభియోగాలు కూడా మోపిందన్నారు. తప్పుచేసిన వ్యక్తులు ఇప్పుడు మళ్లీ బుకాయించి మాపైనే ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ టీటీడీ బోర్డు చైర్మన్‌కు తెలియకుండా జరుగుతాయా? అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఆ సమయంలో ప్రసాదం తీసుకున్న ప్రతీ ఒక్కరూ నాణ్యత తగ్గిందని చెప్పారని గుర్తు చేశారు.

> ***వైసీపీ హయాంలో 20.01 కోట్ల లడ్డూ ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో తయారు చేసి ఘోర అపచారం చేశారు. 2019–24 మధ్య 59.71 లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగించారు. రూ.231.51 కోట్లమేర అక్రమాలకు పాల్పడ్డారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనల్ని నీరుగార్చారు. లడ్డూలో జంతు కొవ్వు కలిసిందన్నది నేను చెప్పే విషయం కాదు. ఎన్డీడీబీ కాఫ్ ఇచ్చిన నివేదిక సారాంశం అదే.***

### టీటీడీని'అన్యమతస్తులతో నింపేశారు

ఎవరికి ఏ బాధ వచ్చినా శ్రీ వేంకటేశ్వరస్వామిని మొక్కుకుని ఆయనతో చెప్పుకుంటామని.. 2019–24 మధ్య స్వామికి జరిగిన అపచారంపట్ల తీవ్ర ఆవేదన చెందామన్నారు. శ్రీవారి ఆలయంలో అన్యాయం జరుగుతోందని, రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని పోరాడితే కేసులు పెట్టి వేధించారని శాసనసభలో సీఎం వివరించారు. రామతీర్థంలో రాముడి తల నరికారని.. అక్కడికి వెళ్తే తనపైనా కేసులు పెట్టారని తెలిపారు. బ్రిటీషర్లు కూడా తమ పాలనలో తిరుమల శ్రీవారి జోలికి వెళ్లలేదని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. సామాన్య భక్తులు ఏడు కొండలవాడా గోవిందా అనే నామాన్ని స్మరిస్తూ తిరుమలకు వెళ్తారని.. అలాంటి ఏడు కొండలను రెండు కొండలకు కుదిస్తూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దాడి మొదలెట్టారన్నారు. ఈ నిర్ణయంపై రెండేళ్లపాటు దేశంలోని హిందువులంతా తీవ్ర ఆందోళనలు చేయటంతో ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారన్నారు. ఈ అంశంపై పోరాటం చేసిన తనపైనా ఆరోపణలు, ఫేక్ ప్రచారం చేశారని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. ఉడిపి పెజోవర్ మఠాధిపతి విశ్వేశ్వర తీర్థ స్వామిజీ ఆదేశంమేరకు ఏర్పాటైన ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ తిరుమలలో అన్యమత జోక్యంపై నివేదిక ఇచ్చిందన్నారు. తిరుమలతోపాటు అక్కడి విద్యా సంస్థల్లో అన్యమత ప్రచారం జరిగిందని, ఉద్యోగులు, దుకాణాల్లోనూ అన్యమతస్తులు ఉన్నట్టుగా తేల్చిందని వివరించారు. గతంలో తిరుమల స్పెసిఫైడ్ అథారిటీ అధ్యక్షుడిగానూ క్రైస్తవుడైన అధికారిని తప్పించాలని ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ నివేదిక ఇచ్చిందని ముఖ్యమంత్రి వివరించారు. శ్రీవేంకటేశ్వరా యూనివర్సిటీ, పద్మావతి విశ్వవిద్యాలయాలకు కూడా వీసీలుగా క్రిస్టియన్లనే వైఎస్ రాజశేఖరరెడ్డి నియమించారని పేర్కొన్నారు. వారి హయాంలో బలవంతపు మత మార్పిడులు కూడా జరిగాయని ఆరోపణలు వచ్చినట్టు వివరించారు. 2019 వైసీపీ అధికారంలోకి వచ్చాక తిరుమలకు వెళ్లే ఆర్టీసీ బస్సు టికెట్లపైనా జెరుసలేం యాత్రకు వెళ్లాలంటూ అన్యమత ప్రచారం చేశారన్నారు. టీటీడీ ప్రతిష్ఠ దిగజార్చేలా గత పాలకులు వ్యవహరించారని.. అన్యమతస్తులైన చైర్మన్లను నియమించారన్నారు. నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సతీమణి క్రిస్టియన్‌గా బైబిల్ పట్టుకుని తిరిగారని ఆరోపించారు. అప్పటి టీటీడీ చైర్మన్ భూమన కుమార్తెకు మెదక్ చర్చిలో క్రైస్తవ సంప్రదాయంలో వివాహం జరిగిందని గుర్తు చేశారు. ఇలాంటివారిని చైర్మన్లుగా ఎలా నియమిస్తారని సీఎం ప్రశ్నించారు. గత పాలకుల హయాంలో టీటీడీ వెబ్‌సైట్‌లో ఏసు ప్రభువు ఫోటో, శిలువ కూడా వచ్చేసిందన్నారు. దీనిపై పత్రికల్లో రాస్తే... ఆ పత్రికల్ని బెదిరించటానికి వంద కోట్ల డిఫమేషన్ వేయించారని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

> ***ఎవరికి ఏ బాధ వచ్చినా –ఆపద మొక్కులవాడిగా వేంకటేశ్వరస్వామికి చెప్పుకుంటాం. అలాంటి శ్రీవారి ఆలయంలో అన్యాయం జరుగుతోందని, రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని పోరాడితే కేసులు పెట్టి వేధించారు. ప్రపంచంలోని హిందువులకు అత్యంత విశ్వాసపాత్రమైన కలియుగ దైవానికి –గత ప్రభుత్వ హయాంలో జరిగిన అపచారాలు అన్నీ ఇన్న కావు.***

### తిరుమల అంటే గత పాలకులకు చులకన

లేని పింక్ డైమండ్ చోరీ అంటూ గతంలో తనపై దుష్ప్రచారం చేశారని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. శ్రీవారిని అప్రతిష్టపాలు చేసే కుట్రకు ఇది మరో ఉదాహరణ అన్నారు. జంబో పాలక మండలి నియామకంతో రాజకీయ పునరావాసంగా టీటీడీని మార్చేశారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు తప్పు పట్టటంతో గత పాలకులు ఆ జీవోను వెనక్కి తీసుకున్నారని తెలిపారు. పరకామణిలో చోరీ జరిగితే దానిని కూడా సెటిల్ చేసేందుకు రాజీ ప్రయత్నాలతోపాటు చోరీని సమర్థిస్తూ చులకనగా గత పాలకులు మాట్లాడారని గుర్తు చేశారు. దేవదేవుడి హుండీలో చోరీ జరిగితే ఇంత చులకనగా మాట్లాడతారా? అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. తిరుమల క్షేత్రానికి వెళ్లిన ఎవరైనా అక్కడ నిర్దేశించిన ఆచార సంప్రదాయాలను పాటిస్తారని... శ్రీవారి ఆలయానికి వెళ్లి డిక్లరేషన్‌పై సంతకం చేయమంటే చేయకుండా గత పాలకుడు ధిక్కరించారని అన్నారు. డిక్లరేషన్‌పై క్యాన్సిల్ అని నమోదు చేసి దౌర్జన్యం ప్రదర్శించారని ఆక్షేపించారు. అధికారం ఉంది కదా అని అహంభావంతో ప్రవర్తించారని ఆక్షేపించారు. 2019–24 మధ్య ప్రణాళికా బద్ధంగా హిందూమతంపై దాడి జరిగిందని ఆరోపించారు. మొత్తం 2032 దేవాలయాలపై దాడులు జరిగాయని, విగ్రహాలను ధ్వంసం చేశారని, వేటిపైనా కేసుపెట్టి సరైన విచారణ చేయలేదన్నారు. రామతీర్థం, అంతర్వేది రథం, దుర్గగుడి వెండి సింహాల చోరీలాంటి ఘటనలు చాలా జరిగినా నిందితులపై ఎలాంటి చర్యలూ లేవన్నారు. కూటమి హయాంలో దేవాలయాలపై దాడులకు పాల్పడితే ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. తిరుమలలో జరిగిన ఈ వ్యవహారాలపై హిందూ మఠాలు, పీఠాధిపతులనుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వచ్చాయన్నారు.

### కూటమి వచ్చాకే టీటీడీ ప్రక్షాళన

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే టీటీడీలో ప్రక్షాళనా చర్యలు మొదలు పెట్టినట్టు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శ్రీవారి లడ్డూ ప్రసాద నాణ్యతను పెంచామని... ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ధృవీకరణ తర్వాతే లడ్డూ తయారీకి వినియోగించే పదార్థాలు కొనుగోలు చేసేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. భక్తులకు వడ్డించే అన్న ప్రసాద పాత దిట్టాన్ని తిరిగి అమల్లోకి తీసుకువచ్చామని...

- (మిగతా వివరాలు 3లో)

# కొత్తగా సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ



- ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయం, ఆమోదం
- సీఎం అధ్యక్షతన మంత్రిమండలి భేటీ
- అజెండాలోని 55 అంశాలపై చర్చ, ఆమోదం
- అభివృద్ధిని సమర్థంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి..
- బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రులకు హితవు
- రాజమండ్రి, శ్రీకాకుళం ఘటనలపై సీఎం సీరియస్

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా సైన్స్. టెక్నాలజీ, ఇన్నోవేషన్ శాఖ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో మంగళవారం ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. సచివాలయం వేదికగా చంద్రబాబు అధ్యక్షతన ఏపీ మంత్రిమండలి సమావేశం జరిగింది. కేబినెట్ భేటీలో మొత్తం 55 అజెండా అంశాలపై మంత్రిమండలి చర్చించింది. అనంతరం పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, చీరాల, తిరుపతి, సత్యసాయి జిల్లాలలో పర్యాటక ప్రాజెక్టులకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే సోలార్, హైడ్రో, హైబ్రిడ్ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు పచ్చజెండా ఊపింది. ఇక కేబినెట్ భేటీలో భాగంగా విశాఖపట్నంలో రూ.2,387 కోట్లతో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. వివిధ సంస్థలకు భూకేటాయింపులపై మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. కొల్లేరు అభయారణ్య సరిహద్దుల ఖరారుపై కేంద్ర ప్రభుత్వానికి పంపే ప్రతిపాదనలకు కూడా ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించే ప్రతిపాదనకు కూడా ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ధ్రువీకరణ పత్రాలున్న దివ్యాంగులకు బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను ఫిబ్రవరి 28న పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఆరోజు అసెంబ్లీకి సెలవు ఇవ్వనున్నారు.

### క్యాబినెట్ ముఖ్య నిర్ణయాలు:

అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆమోదం. ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖలను అభివృద్ధి చేయాలని నిర్ణయం. విశాఖలో రూ.2,387 కోట్లతో నిర్మించే సెమీకండక్టర్ పరిశ్రమకు ఆమోదం. వివిధ సంస్థలకు భూకేటాయింపులపై నిర్ణయం. సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ శాఖ ఏర్పాటు చేయాలని నిర్ణయం. కొల్లేరు అభయారణ్య సరిహద్దుల ప్రతిపాదనకు ఆమోదం. సరిహద్దుల ఖరారుపై కేంద్రానికి పంపే ప్రతిపాదనలకు ఆమోదం.

### రాజమండ్రి, శ్రీకాకుళం ఘటనలపై ప్రభుత్వం సీరియస్

అజెండా అంశాలు ముగిసిన అనంతరం తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. రాజమండ్రిలో పాలకల్తీ, శ్రీకాకుళంలో డయేరియా ఘటనలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని తెలిపారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసెంబ్లీలో బుధవారం మధ్యాహ్నం 12 నుంచి 2వరకు ఒక్కో అంశంపై లఘు చర్చ చేపడదామని, దీనికి సంబంధించి అంశాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. సాగు రంగానికి చేస్తున్న కృషి అసెంబ్లీ వేదికగా ప్రజల్లోకి వెళ్లాలని, సందర్భం మేరకు తాను, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చర్చల్లో పాల్గొంటామని చంద్రబాబు తెలిపారు. శాఖలవారీగా పద్దులపై జరిగే చర్చలకు మంత్రులు బాగా ప్రిపేర్ కావాలన్నారు.

### బాధ్యతాయుతంగా పని చేయాలి: సీఎం

ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామస్థాయి వరకు చేరేలా మంత్రులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. మంత్రులు తమ శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఏడాది పొడవునా ప్రజల్లో తిరిగి చేసే సేవలను అసెంబ్లీలో ఒకరోజు సమర్థంగా వివరించగలిగితే, అది ప్రతి ఇంటికీ చేరినట్లే అవుతుందని అన్నారు. ప్రభుత్వానికి రోజూ ఒక పరీక్షలాంటిదని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. శాఖలపై మరింత పట్టు సాధించి ప్రజలకు సరిగ్గా వివరించాల్సిన బాధ్యత మంత్రులదేనని స్పష్టం చేశారు. ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా వ్యవహరించకుండా రాజకీయాలకే పరిమితమవుతోందని సీఎం విమర్శించారు. అసెంబ్లీ చర్చలు అర్థవంతంగా ఉండాలని, ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేల ప్రసంగాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో విశ్లేషిస్తున్నామని సీఎం వెల్లడించారు. అసెంబ్లీలో ఎవరు ఎలా మాట్లాడుతున్నారో, ప్రజలకు ఎంత ఉపయోగపడుతున్నారో పరిశీలిస్తున్నామని తెలిపారు. ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, అంతా సమర్థవంతంగా పనిచేయాలని సీఎం పిలుపునిచ్చారు.

## భేష్.. లోకేష్!

**విద్యామంత్రి పనితీరుకు హైకోర్టు ప్రశంస**



అమరావతి (చైతన్య రథం): విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనితీరును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రశంసించింది. కస్తూర్బా పాఠశాలల సమస్యలపై మంత్రి వేగంగా స్పందించి చర్యలు తీసుకోవడాన్ని హైకోర్టు ధర్మాసనం అభినందించింది. సుమోటో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. విద్యారంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారంటూ కోర్టు ప్రశంసించింది. ధర్మాసనం ముందు విచారణ సందర్భంగా మంత్రి లోకేష్ ఇటీవల చేసిన ప్రకటనలను కోర్టు ప్రస్తావించింది. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీ)లో పని చేస్తున్న టీచర్ల జీతాలను పెంచడం, ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్టు ప్రకటించడం సానుకూల చర్యగా అభివర్ణించింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ఇటీవల కస్తూర్బా వసతి గృహంలో విద్యార్థినులను ఎలుకలు కొరికిన ఘటనపై మంత్రి తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన విషయాన్నీ ధర్మాసనం గుర్తు చేసింది. విద్యార్థుల భద్రత, సంక్షేమంపై మంత్రి చూపిన చొరవను కోర్టు అభినందించింది. అయితే మంత్రి ఆ స్థాయిలో పనిచేస్తుంటే అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హైకోర్టు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసింది. విద్యార్థుల భద్రత, పాఠశాలల నిర్వహణపై ప్రభుత్వం, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# నాటి నుంచి హిందూమతంపై వ్యవస్థీకృత దాడి

*(2వ పేజీ తరువాయి)*

నాణ్యత, రుచి కూడా పెరిగాయని.. 98 శాతం భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారని సీఎం శాసనసభలో వివరించారు. పీఏసీ 5 వెంకటాద్రి నిలయం వద్ద ఆధునిక వసతులతో వంటశాల అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. భక్తులకు కేటాయించే గదులు, కాటేజీలను కేంద్రీకృతం చేసి దర్శనాలతో అనుసంధానించామని వివరించారు. బ్రేక్ దర్శనాలను కూడా నియంత్రించి సాధారణ భక్తుల దర్శన సమయం పెంచామన్నారు. రద్దీ నియంత్రణ కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్ నిరంతర పర్యవేక్షణ జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లోనూ ఈ క్యూ మేనేజ్మెంట్ సిస్టం అమలు చేస్తామని చెప్పారు. దేశీయంగా 200 దేవాలయాల జీర్ణోద్ధరణ కార్యక్రమాన్ని కూడా చేపట్టామని తెలిపారు. వైకుంఠ ఏకాదశి, బ్రహ్మోత్సవాలు, రథసప్తమిలాంటి పర్వదినాల్లో తరలివచ్చిన లక్షల భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. 60 టీటీడీ దేవాలయాల్లో రూ.700కోట్లతో అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. తిరుమలలో గ్రీన్ కవర్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని.. 3.5 ఎకరాల్లో దివ్య ఔషధ వనం ప్రాజెక్టు కూడా త్వరలో ప్రారంభిస్తామని వివరించారు. అన్నదాన, ప్రాణదాన కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని తెలిపారు. శ్రీవారి సేవకుల కార్యక్రమం ద్వారా వైద్యులు కూడా సేవలందించేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. దేశవ్యాప్తంగా 5 వేల దేవాలయాలను నిర్మించేలా కార్యాచరణ చేపట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### హెరిటేజ్ నీతి నిజాయితీతో నిలబడింది

కుటుంబ వ్యాపార సంస్థగా ఉన్న హెరిటేజ్ ప్రభుత్వంతో ఎక్కడా ఒప్పందాలు చేసుకుని ఉత్పత్తులు విక్రయించలేదని సీఎం స్పష్టం చేశారు. ఏ ప్రభుత్వ శాఖ హెరిటేజ్ నుంచి ఒక్క కిలో నెయ్యి కూడా కొనుగోలు చేయలేదన్నారు. ప్రభుత్వ సహకారం లేకుండానే నీతి నిజాయితీతో హెరిటేజ్ నిలబడిందని శాసనసభలో వివరించారు. అయినా సాక్షి పత్రికలో ఇష్టానుసారంగా కథనాలు రాశారన్నారు. నేరస్తులు ఏవిధంగా సంస్థల క్రెడిబిలిటీని దెబ్బతీస్తారు అనటానికి ఈ రాతలే పెద్ద ఉదాహరణ అన్నారు. గత పాలనలో భారతీ సిమెంట్స్ నుంచి హౌసింగ్ పథకాలు, ప్రాజెక్టుల్లో సిమెంట్ కొనుగోలు చేశారని దీనిపై తామేమి మాట్లాడ లేదన్నారు. నెయ్యి వ్యవహారాన్ని హెరిటేజ్ డెయిరీతో ముడిపెట్టే ప్రయత్నం చేశారని సీఎం ఆక్షేపించారు. రోజూ 20 లక్షల లీటర్ల పాలు సేకరించి విక్రయిస్తున్న హెరిటేజ్ నీతి నిజాయితీతో వ్యాపారం చేస్తోందని తెలిపారు. ఇందాపూర్ డెయిరీకి హెరిటేజ్‌కు నెయ్యి విషయంలో అసలు సంబంధమే లేదని వివరించారు. పూణేలో ఉన్న ఇందాపూర్ డెయిరీ ప్రసిద్ధ కంపెనీలన్నిటికీ కో మాన్యుఫాక్చరింగ్ చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. మదర్ డెయిరీ, బ్రిటానియా, ఆయుర్వేద ఫీ పతంజలి, డిమార్ట్, రిలయన్స్, దొడ్ల, హాట్సన్, జీఆర్బీ, అమూల్, హెరిటేజ్ ప్రముఖ సంస్థలకు ఉత్పత్తుల కో మాన్యుఫాక్చరింగ్ చేస్తోందన్నారు.

> ***తిరుమల అంటే గత పాలకులకు చులకన. లేని పింక్ డైమండ్ చోరీ అంటూ నాపై దుష్ప్రచారం లేపారు. శ్రీవారిని అప్రతిష్టపాలు చేసే కుట్రలకు పాల్పడ్డారు. జంబో పాలక మండలి నియామకంతో రాజకీయ పునరావాసంగా టీటీడీని మార్చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే టీటీడీలో ప్రక్షాళన మొదలైందన్నది కంటికి కనిపించే సత్యం.***


రాజమహేంద్రవరంలో పాల కల్తీ ఘటన జరిగితే దానిపై చర్చించకుండా మండలిలో అడ్డుకున్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఎన్టీఏ ప్రభుత్వం ఈ ఘటనపై చర్చించి తగిన చర్యలు చేపట్టిందని తెలిపారు. గత పాలకులు చేసిన తప్పుల్ని ఒప్పుకోవాలని... దేవాలయాల పవిత్రతను దెబ్బ తీయవద్దని సీఎం హితవు పలికారు. తప్పుచేసిన వ్యక్తులే తమకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. హైందవ ధర్మంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నానన్నారు. వేర్వేరు మతాలకు చెందిన వారి మనోభావాలను దెబ్బతీసే అధికారం మరొకరికి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.

చైతన్యరథం

# శ్రీకాకుళం డయేరియా ఘటనపై
# సీఎం చంద్రబాబు సమీక్ష

**జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడిన ముఖ్యమంత్రి**

**బాధితులకు మెరుగైన వైద్య చికిత్సకు ఆదేశాలు**



అమరావతి (చైతన్య రథం): శ్రీకాకుళంలో డయేరియా ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. మంగళవారం ఘటనపై వేర్వేరుగా రెండుసార్లు జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో అందుతున్న వైద్యంపై సీఎం ఆరా తీశారు. శ్రీకాకుళం నగరంలో రోడ్ రిపేర్ పనుల కారణంగా డయేరియా వ్యాపించిందని అధికారులు సీఎంకు తెలిపారు. ఘటనలో మొత్తంగా 65మంది వివిధ ఆస్పత్రుల్లో చేరారని వివరించారు. ఎనిమిదిమంది ఆస్పత్రినుంచి డిశ్చార్జ్ అయ్యారని... ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో మొత్తం 55మంది చికిత్స పొందుతున్నారని అధికారులు తెలిపారు. శ్రీకాకుళం కిమ్స్ ఆసుపత్రిలో 30మంది, జిజిహెచ్‌లో 11 మంది, జెమ్స్‌లో ఆర్గురు, యుపిహెచ్‌సిలో నలుగురు, మెడికవర్‌లో ఒకరు, ఇతర ప్రైవేట్ ఆసుపత్రుల్లో ముగ్గురు బాధితులు చికిత్స పొందుతున్నట్టు వెల్లడించారు. జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని, ప్రస్తుతం వారికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మిగిలిన 53మంది బాధితుల ఆరోగ్యం నిలకడగా ఉందని, వారు వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని వివరించారు. డయేరియా ప్రభావంపై నగరంలో జరుగుతున్న క్షేత్రస్థాయి సర్వే గురించి సీఎం చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో భాగంగా డయేరియా లక్షణాలున్న మరో 79మందిని గుర్తించామని, అయితే వారి పరిస్థితి ఆందోళనకరంగా లేదని... ఆసుపత్రిలో చేర్చాల్సిన అవసరం లేదని డాక్టర్లు తెలిపినట్టు వివరించారు. వారికి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఇంటివద్దే అందజేస్తూ నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు అధికారులు తెలిపారు. బాధితులందరికీ అత్యుత్తమ వైద్యం అందేలా చూడాలని, ముఖ్యంగా వెంటిలేటర్‌పై ఉన్న ఇద్దరి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎం ఆదేశించారు. వ్యాధి మరింత ప్రబలకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తాగునీటి కాలుష్యం జరగకుండా క్లోరినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, మురుగునీటి కాల్వల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు భయాందోళనకు గురికాకుండా అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి బాధితులకు ధైర్యం చెప్పాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## హిందూ ధర్మంపై దాడి జరిగితే
# ముక్త కంఠంతో ఖండించాలి

- భాష, కులం, ప్రాంతాలకు అతీతంగా జరగాలి
- లేదంటే.. ఆ పరంపర కొనసాగే ప్రమాదముంది
- ప్రణాళికబద్ధంగా శ్రీవారి మహా ప్రసాదంపై కుట్ర
- జంతువుల కొవ్వు కలిసిందన్నది ఎన్‌డిడిబి నివేదికే
- నెయ్యిలో అసలు నెయ్యే లేదని సిట్ సైతం తేల్చింది
- పాలు లేకుండా నెయ్యి తయారు చేసే ఘనాపాటీలు వాళ్లు
- అరాచకాల్లోనూ నూతన ఆవిష్కరణల ఘనత వాళ్లది
- లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడడం తీవ్రమైన నేరం
- గత టీటీడీ బోర్డు, వెనకేసుకొస్తున్నవారే పాపానికి బాధ్యులు
- మహాపచారానికి పాల్పడిన వారికి శిక్ష పడి తీరాలి
- కల్తీ నెయ్యిపై లఘు చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి (చైతన్య రథం): "భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడటం అత్యంత తీవ్రమైన నేరం. ఈ నేరానికి పాల్పడిన బాధ్యులకు శిక్ష పడాలి. కేసులో దోషులను కూటమి ప్రభుత్వం కచ్చితంగా శిక్షిస్తుంద"ని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కుట్ర జరిగిందన్నారు. నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు నివేదికలో నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని చెబితే, సీబీఐ నేతృత్వంలోని సిట్ చేపట్టిన విచారణలో నెయ్యిలో అసలు నెయ్యే లేదని తేల్చిందన్నారు. పామాయిల్, ఇతర రసాయనాలు కలిపి తయారు చేసినట్టు స్పష్టమైన ఆధారాలు లభించాయి. ఇది శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేయడమేనన్నారు. అరాచకాల్లోనూ నూతన ఆవిష్కరణలు చేసిన ఘనత గత పాలకులకే దక్కుతుందనీ, పాలనుంచి కాకుండా రసాయనాలతో నెయ్యి తయారు చేయొచ్చని వారు చేసి చూపారని ఎద్దేవా చేశారు. జరిగిన తప్పునకు గత టీటీడీ పాలక మండలిదే బాధ్యతనీ, అలాంటి వారిని వెనకేసుకొస్తున్న గత ప్రభుత్వంలోని ముఖ్యమైన వ్యక్తి కూడా బాధ్యత వహించాలన్నారు. హిందూ ధర్మం మీద దాడి జరిగినప్పుడు భాష, కులాలు, ప్రాంతాలకు అతీతంగా ముక్తకంఠంతో ఖండించకపోతే ఇలాంటి పరంపరలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. మంగళవారం శాసన సభలో తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంపై జరిగిన చర్చలో ప్రసంగించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "గత ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డూ తయారీకి 68 లక్షల కిలోల కల్తీ నెయ్యి వాడారని సిట్ విచారణలో తెలిసింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన కొత్తలో ఎన్డీఏ శాసనసభ్యుల సమావేశంలో ముఖ్యమంత్రి గత ప్రభుత్వ అరాచకాలను వివరిస్తున్న క్రమంలో కల్తీ నెయ్యి వ్యవహారాన్ని ప్రస్తావించారు. ఈ సందర్భంగా నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు నివేదిక కూడా చదివాను. అప్పటికే పలు సందర్భాల్లో భక్తులు లడ్డూలో నాణ్యత లేదని చెప్పారు. సున్నితమైన వ్యవహారంలో రాజకీయ ఆరోపణలు చేయకూడదని అనుకున్నాం. వారి పాలనలో దేవాలయాలపై దాడులు జరిగినా దోషుల్ని పట్టుకోవాలని చెప్పాం. అయితే గత పాలకులు అస్సలు నెయ్యిలో కల్తీయే జరగలేదని చెబుతుంటే ఆ వ్యవహారంపై వివరణ ఇవ్వాలనిపించింది. గతంలో తిరుమల వెళ్లిన సందర్భంలోనూ చాలామంది ప్రసాదం నాణ్యత అంశాన్ని నా దృష్టికి తీసుకువచ్చారు. తప్పు జరిగిందని తెలిసి దాన్ని సరిగా ముందుకు తీసుకువెళ్లకపోతే ఎలా అన్న పశ్చాత్తాపంతో దీక్ష చేశాను. ఎన్‌డిడిబి నివేదిక నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిశాయని చెబితే అదే అంశాన్ని ట్వీట్ చేశాను. అప్పుడే దేవాలయాల పరిరక్షణకు సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేస్తే బాగుంటుందనిపించింది. మొన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి ఆ నెయ్యిలో అస్సలు నెయ్యే లేదని చెప్పారు.

### జరిగిన తప్పుకి గత పాలక మండలే జవాబుదారీ

"సభ సాక్షిగా చెబుతున్నా, ఈ వ్యవహారంలో గత ప్రభుత్వం తాలూకు వ్యక్తులు చేశారని ఎక్కడా చెప్పలేదు. ఈ తప్పుకి గత టీటీడీ పాలక మండలిదే బాధ్యత. గత ప్రభుత్వం నియమించిన పాలక మండలి చేసిన తప్పుకి వారే జవాబుదారీ అని చెప్పాను. ఈ వ్యవహారంపై ఎవరైనా నిష్పక్షపాతంగా కమిటీ వేసి బాధ్యులను శిక్షించాలని చెప్పాలి. కానీ వారు ఎందుకు వెనకేసుకొస్తున్నారో అర్థం కావడం లేదు. తిరుపతి లడ్డూ గురించి ఇంత సభా సమయాన్ని ఎందుకు వృథా చేయాలి. కల్తీ జరిగింది. చర్యలు తీసుకోండి అంటే తప్పు చేసిన వారికి శిక్ష పడుతుంది. అస్సలు కల్తీయే జరగలేదు. జంతువుల కొవ్వు లేదు అని మాట్లాడడమే ఇంత చర్చకు దారితీసింది" అన్నారు.

### నిబంధనలు మార్చి...
### నచ్చిన సంస్థలకు కాంట్రాక్టులు

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడారన్న కేసు దర్యాప్తు చేసిన సీబీఐ నేతృత్వంలోని సిట్ ఆ నెయ్యి తయారీకి ఒక్క లీటరు పాలు కూడా వినియోగించలేదని తేల్చింది. పామాయిల్లో రసాయనాలు కలిపి తయారు చేసినట్టు చెప్పింది. ఆ ఇతర రసాయనాలు ఏ మూలకాల నుంచి తయారయ్యాయో నిర్ధారించే సాంకేతికత తమ వద్ద లేదని ఛార్జ్ షీట్ లో పేర్కొంది. ఈ కేసులో 36 మందిని నిందితులుగా తేల్చింది. శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ఒక ప్రణాళికాబద్దంగా కుట్ర జరిగినట్టు సిట్ చెప్పింది. తమకి నచ్చిన సంస్థలకు నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టేందుకు ఓ ప్రణాళిక ప్రకారం టెండర్ నిబంధనలు సవరించారు. నెయ్యి సరఫరా సంస్థకి ఉండాల్సిన కనీస వార్షిక టర్నోవర్ రూ.250 కోట్ల నుంచి రూ. 150 కోట్లకి తగ్గించారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలను సేకరించాలన్న నిబంధనను తొలగించారు. డెయిరీ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలన్న నియమాన్ని ఏడాదికి కుదించారు. రోజుకి 12 టన్నుల వెన్న తయారు చేయాలన్న నిబంధనను 8 టన్నులుగా మార్చేశారు.

### 11 కోట్లమందికి కల్తీ నెయ్యి లడ్డూలు పంపిణీ

"సవరణ అనంతరం వాళ్ళు ఎంపిక చేసిన సంస్థలు 2020-2023 మధ్య నెయ్యి సరఫరా చేశాయి. నెయ్యి సరఫరా చేసిన సంస్థకి అందుకు కావాల్సిన కనీస అర్హతలు లేవని సిట్ ఛార్జ్ షీట్ చెప్పింది. వీరు నెయ్యి సరఫరాకి ఎంచుకున్న భోలే బాబా అనుబంధ సంస్థలు మాల్ గంగా, వైష్ణవి డెయిరీలు ఒక్క లీటరు నెయ్యిని కూడా పాల నుంచి తయారు చేయలేదు. 2019-2024 మధ్య కాలంలో సుమారు 11 కోట్లమంది భక్తులు శ్రీవారిని దర్శించుకుంటే, ఆ కాలంలో మొత్తం 48.76 కోట్ల లడ్డూ ప్రసాదాల విక్రయం జరిగింది. అందులో సుమారు 20.10 కోట్ల లడ్డూలు నకిలీ నెయ్యితో తయారయ్యాయని టీటీడీ రికార్డులు చెబుతున్నాయి. ఆ 11 కోట్ల మందికి రసాయనాలతో నిండిన ప్రసాదాన్ని విక్రయించారు. ఇందులో నుంచే లక్ష లడ్డూలు ఆయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా పంపిణీ చేశారు. మళ్లీ ఆ లడ్డూలు కల్తీ నెయ్యితో చేసినవి కాదు అంటారు. సిట్ రిపోర్టు నెయ్యిలో రసాయనాలు ఉన్నాయని చెప్పింది. ఆ రసాయనాల్లో ఏముందో పెరుమాళ్లకెరుక. హిందూ ధర్మానికి కాకుండా ఇంకా ఏ ధర్మానికి ఇలాంటిది జరిగినా దేశం మొత్తం గగ్గోలు పెట్టేసేవారు. మన దేశంలో ప్రతి హిందువు దర్గాకి వెళ్తారు. సకల ధర్మాలను గౌరవించడం మన దేశం తాలూకు మూల సంస్కృతి. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామికి పెట్టిన ప్రసాదాన్ని అపవిత్రం చేసి తప్పు లేదని మాట్లాడుతున్నారు. ఇలాగే ఇస్లాం, క్రిస్టియానిటీల్లో జరిగితే పరిస్థితులు ఇలా ఉండేవి కావు. ఇతర మతాల గురించి మాట్లాడితే ఓట్లు పోతాయి. హిందువుల గురించి మాట్లాడడం తేలిక అన్న పద్ధతిలో మార్పు రావాలి" అని ఉప ముఖ్యమంత్రి పవన్ పేర్కొన్నారు.

### రాజుకోసం వసూలు చేసేవారు..
### భగవంతుడి సేవకు అనర్హులు

కల్తీ నెయ్యి వ్యవహారంలో ప్రమేయం ఉన్న వారు తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నప్పుడు తప్పు చేశామన్న అపరాధ భావన వాళ్ళకు కలిగి తీరుతుంది. ఇన్ని తప్పులు చేసిన వారిని వెనకేసుకుని వచ్చే వారికి ఆ పాపం చుట్టుకుని తీరుతుంది. వైసీపీలు కేసుని సాగదీసే కొద్దీ వాళ్ల పాపం పెరుగుతుంది" అని డిప్యూటీ సీఎం పవన్ వ్యాఖ్యానించారు.

# ప్రభుత్వ డైట్, బీఈడీ, బీపీఈడీల బలోపేతం

- ముఖ గుర్తింపు వ్యవస్థ ద్వారా ప్రైవేటు బీఈడీల్లో అవకతవకలకు అడ్డుకట్ట
- శాసన మండలిలో రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ స్పష్టీకరణ

అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వ డైట్, బీఈడీ, బీపీఈడీ కళాశాలలను బలోపేతం చేస్తామని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల్లో అధ్యాపకుల కొరత, ఖాళీలను భర్తీ చేసేందుకు తీసుకున్న చర్యలతోపాటు ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయ శిక్షణా కళాశాలల వివరాలు, ప్రైవేటు ఉపాధ్యాయ శిక్షణా కళాశాలల్లో అవకతవకలు నివారించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పోటీతత్వ ఆధారిత విద్యకు అనుగుణంగా శిక్షణ విధానాలు, పాఠ్యాంశాల సవరణ గురించి శాసనమండలిలో సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, కావలి గ్రీష్మ, బి తిరుమలనాయుడు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. మంత్రి మాట్లాడుతూ.. "డైట్ (జిల్లా విద్యా, శిక్షణ సంస్థ) కళాశాలల్లో ఉన్న ఖాళీలను డిప్యూటేషన్ విధానంలో భర్తీ చేశాం. కరిక్యులమ్ అప్‌డేట్ విషయంలో కన్సల్టేషన్స్ అన్నీ ఈ ఏడాది ఫిబ్రవరి మాసంలో నిర్వహించాం. ఈనెల 26, 27 తేదీల్లో సెకెండ్ రౌండ్ కన్సల్టేషన్ జరుగుతుంది. అనంతరం నూతన కరిక్యులమ్ రివైజ్ చేసి అమలుచేస్తాం. ప్రధానంగా కాంపిటెన్సీ బేస్డ్ ఎడ్యుకేషన్, ఎఫ్ఎల్ఎన్ ప్రయారిటీ, టెక్నాలజీ ఇంటిగ్రేషన్, ఇండియన్ ఈథోస్ ఇంటిగ్రేషన్ కీలకమైనవని మేం భావిస్తున్నాం. ఇవి మొత్తం ఇంటిగ్రేట్ చేసి అమలుచేస్తాం" అని సభకు సమాధానమిచ్చారు.

ప్రైవేటు బీఈడీ కళాశాలల విషయంలో.. "ఇప్పటికే ముఖ గుర్తింపు వ్యవస్థ (ఎఫ్ఆర్ఎస్)ను అమలుచేశాం.




ఇంజనీరింగ్‌లో కూడా అమలు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేస్తున్నపుడు అటెండెన్స్ కూడా తెలుసుకోవాల్సిన బాధ్యత ఉంది. కాబట్టి ఇంజనీరింగ్‌లోనూ ఎఫ్ఆర్ఎస్‌ను అమలుచేయాలని నిర్ణయం తీసుకున్నాం. సభ్యులు చెప్పినట్లు మెథడాలజీ, పెడాలజీని కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాల్సిన అవసరముంది. ఒకవైపు మనం ఎస్‌సీఈఆర్టీని బలోపేతం చేస్తున్నాం. పాఠశాల విద్యలో కరిక్యులమ్ ప్రతి సైకిల్‌లో అప్‌డేట్ చేస్తున్నాం. ఇందులో భాగంగా ఇక్కడ కూడా చేయాల్సిన అవసరముంది. డైట్స్‌లో కూడా బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. తప్పనిసరిగా చేస్తాం. ట్రైనింగ్ సెంటర్స్‌లో మౌలిక వసతులు అభివృద్ధి చేసేందుకు ఆదేశాలు జారీ చేశాం" అన్నారు.

"ప్రభుత్వ డైట్, బీఈడీ, బీపీఈడీ కళాశాలల్లో 2019నుంచి 2024వరకు రిక్రూట్‌మెంట్ జరగలేదు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే 16వేలమంది ఉపాధ్యాయులను నియమించాం. ప్రతిఏడాది రిటైర్‌మెంట్స్ చూసుకుని ఏటా డీఎస్సీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నాం. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా ప్రకటించాం. నైతిక విలువలపై సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావును నియమించుకున్నాం. ప్రతివారం నైతిక విలువలపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. దీనిని ప్రతి పాఠశాలకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. పుట్టపర్తి శ్రీ సత్యసాయి ట్రస్ట్ ద్వారా రాగిజావ అందజేస్తున్నాం. అగ్రిమెంట్ కూడా పునరుద్ధరిస్తున్నాం. శ్రీ సత్యసాయి పవచనాలను కూడా పాఠ్యంశాల్లో చేర్చి నైతిక విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉంది. మారుతున్న కాలంలో మానసిక ఆరోగ్యం చాలా అవసరం. ఏఐ ద్వారా మానసిక సమస్యలను ముందుగానే గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్ర విభజనవల్ల ఎంత నష్టపోయామనేందుకు డైట్ కళాశాలలే నిదర్శనం. ఎస్‌సీఈఆర్టీ విభజనవల్ల మన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తెలంగాణలో ఉండిపోయాయి. పదేళ్ల తర్వాత ఎస్‌సీఈఆర్టీని బలోపేతం చేస్తున్నాం. రాబోయే రోజుల్లో 3 డైట్ కళాశాలలను సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్‌గా తీర్చిదిద్దుతాం. మిగతా డైట్ కళాశాలల్లో మౌలిక సౌకర్యాలను మెరుగుపరుస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

# మార్కాపురానికి నేడు సీఎం

- కొత్త జిల్లాలో చంద్రబాబు తొలి పర్యటన
- వెలిగొండ ప్రాజెక్టు సందర్శన
- ఫీడర్ కెనాల్ పనులకు శంకుస్థాపన
- ప్రజావేదిక సభనుంచి ప్రసంగం



అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం మార్కాపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి 12.40కు మార్కాపురం జిల్లాలోని గొంటావానిపాలెం చేరుకుంటారు. 12.50కి ఫీడర్ కెనాల్ పనులకు శంకుస్థాపన చేసి, కెనాల్‌ను పరిశీలిస్తారు. అక్కడి నుంచి 02.10కి మార్కాపురం పట్టణం చేరుకుని.. 2.30కు తర్లుపాడు రోడ్డులో నిర్వహించే ప్రజావేదిక సభనుంచి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సాయంత్రం 05.20 గంటలకు అమరావతికి చేరుకుంటారు.

## జిల్లా ఏర్పాటు తర్వాత మొదటి పర్యటన

మార్కాపురం జిల్లా ఏర్పాటు ఆ ప్రాంత ప్రజల చిరకాల కల. ఎన్నికలముందు అక్కడి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురాన్ని జిల్లాగా ఏర్పాటు చేస్తూ జనవరిలో ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. మార్కాపురం జిల్లా ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటిసారి పర్యటిస్తున్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం పూర్తికాని వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసింది. కెనాల్స్, ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్, జంట సొరంగాలు పనులు కాకపోవడంతో పాటు పునరావాసం కల్పించకుండానే జగన్ జాతికి అంకితం చేశారు. అయితే ప్రాజెక్టును పూర్తిచేసి ఆ ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఈ నేపథ్యంలోనే రూ.456 కోట్లతో నిర్మించే ఫీడర్ కెనాల్ పనులకు నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు.

# జూ.కాలేజీల్లో ఖాళీల భర్తీ

- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కాలేజీల పరిపుష్టి
- శాసనమండలిలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీ చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. అనంతపురం జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల మంజూరుపై శాసనమండలిలో సభ్యుడు ఏ శివరామిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి స్పందిస్తూ.. "ఉమ్మడి అనంతపురంలో 9 ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరు చేశాం. మొత్తం 9 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో బోధన సిబ్బంది, 5 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బోధనేతర సిబ్బంది పోస్టులను మంజూరు చేశాం. నేను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టేనాటికి.. ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కాలేజీల్లో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారో డేటా లేదు. ఏ టీచర్ ఎక్కడ పనిచేస్తున్నారో కూడా సమాచారం లేదు. ఈ సమాచారాన్ని సేకరించడానికి నాకు 20 నెలల సమయం పట్టింది. గతంలో నేను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు సమగ్ర సమాచారం అందుబాటులో ఉండేది. వైసీపీ హయాంలో విద్యాశాఖను నిర్లక్ష్యం చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాల మంజూరు చేసినా, జూనియర్ కాలేజ్ మంజూరు చేసినా ఇంటిగ్రేటెడ్ అప్రోచ్‌తో ముందుకు వెళ్తున్నాం. ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలను తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నాం. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఇందుకు అవసరమైన అధ్యాపకులను నియమించాల్సిన అవసరం ఉంది. ల్యాబ్‌లు కూడా ఏర్పాటు చేస్తాం. పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ అందజేయాల్సిన అవసరముంది. ఇంటర్ విద్యలో మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రారంభించాం. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తున్నాం. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీ చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం" అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.



## బొత్స వ్యాఖ్యలు అభ్యంతరకరం

- సోముపై వ్యాఖ్యలను రికార్డులనుంచి తొలగించాలి
- సభ్యులను మెప్పించడానికి మేం సభకు రాలేదు
- వాకౌట్ చేయడం ప్రతిపక్ష నేత బొత్సకు ఫ్యాషన్
- మండలిలో వైసీపీ తీరుపై మంత్రి లోకేష్ మండిపాటు



అమరావతి (చైతన్య రథం): శాసనమండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్ సోము వీర్రాజుపై ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని, ఇది వ్యక్తిగత దాడేనని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. శాంతిభద్రతల అంశంపై మండలిలో స్వల్ప కాలిక చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటలయుద్ధం జరిగింది. వైసీపీ హయాంలో చిలకలూరిపేటలో ప్రధాని సభను సరిగా నిర్వర్తించలేదని, దీంతో ఆ ఎస్పీని బదిలీ చేశారని, వైసీపీ పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఎత్తిచూపారు. దీనిపై వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం లేవనెత్తారు. సోము వీర్రాజు తన అవసరం కోసం ఎవరినో మెప్పించడానికి, భజన చేయడానికి యత్నిస్తున్నారని ఆరోపించారు. కూటమి పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయంటూ, ప్రధాని ప్రస్తావన తీసుకురావడాన్ని నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. వైసీపీ సభ్యులు నోటికొచ్చిన అబద్ధాలు మాట్లాడి, లేనిపోని ఆరోపణలు చేసి వాకౌట్ చేయడాన్ని హోంమంత్రి అనిత తప్పుబట్టారు. అటు బొత్స వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ తీవ్రంగా మండిపడ్డారు. "బొత్స వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం. సభ్యులను మెప్పించడానికి మేం ఇక్కడకు రాలేదు. ఆ రోజు ప్రధాని సభలో మేమంతా పాల్గొన్నాం. ఆ రోజు ఎంత ఇబ్బంది పడ్డామో మాకు తెలుసు. కనీస భద్రత కల్పించలేదు, బ్యారికేడ్లు విరిగిపోయాయి. ఆనాడు ప్రధాని మాట్లాడుతున్న సమయంలో మైక్ కూడా కట్ అయింది. దీని తర్వాత కేంద్ర ప్రభుత్వం నోటీసు జారీచేసి అధికారులను సస్పెండ్ చేసిన విషయం బొత్స తెలుసుకోవాలి. వాకౌట్ చేయడం ప్రతిపక్ష నేత బొత్సకు ఫ్యాషన్. ఈ తలుపునుంచి వస్తారు, ఆ తలుపు నుంచి వెళ్తారు. శాంతిభద్రతలపై చర్చ జరుగుతున్నప్పుడు ఎందుకు వాకౌట్ చేస్తున్నారు? వాస్తవాలను చెప్పాల్సిన బాధ్యత మాపై లేదా? వినాల్సిన బాధ్యత వారిపై లేదా? రెండు గంటలు కాగానే వారికి ఆకలేస్తుంది. దీంతో వాకౌట్ అని బయటకు వెళ్తారు. టైం చూశారు.. రెండు అయిందా లేదా అని. బొత్స అభ్యంతరకర పదాలను వినియోగించారు. సోము వీర్రాజు ఎవరో ఒకరిని మెప్పించాలనో, ఒక పార్టీని మెప్పించాలనో చూస్తున్నారంటూ ఆయనపై వ్యక్తిగత దాడికి దిగారని మండిపడ్డారు. ఇది సరికాదని అంటూనే.. బొత్స వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని ఛైర్మన్‌ను మంత్రి లోకేష్ కోరారు.

చైతన్యరథం















## లోకేష్ ఆతిథ్యంలో

# గోదావరి మమకారం!

### కాకినాడ, అమలాపురం పార్లమెంటు

### ప్రజాప్రతినిధులతో మంత్రి లోకేష్ ఆత్మీయ కలయిక

ఉండవల్లి (చైతన్య రథం): ఆత్మీయ ఆతిథ్యానికి చిరునామా అయిన గోదావరి జిల్లా పరిధి కాకినాడ, అమలాపురం పార్లమెంటు కూటమి ప్రజాప్రతినిధులు వారి కుటుంబసభ్యులకు మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో మంగళవారం ఇచ్చిన విందు ప్రేమ ఆప్యాయతలతో సాగింది. గోదావరి జిల్లాలకు వెళితే ఎంత చక్కటి ఆతిథ్యం ఇస్తారో.. అదే అతిథి మర్యాదలతో ఆత్మీయ కలయిక ఆనందంగా గడిచింది. గోదావరి జిల్లాకే ప్రత్యేకమైన రుచులు, చిత్రాలు, ప్రతిమలతో ఆతిథ్యం ఇచ్చిన లోకేష్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా లోకేష్ నేతలపై ఓ బాధ్యత మోపారు. తన తమ్ముడు, అమలాపురం ఎంపీ జీఎం హరీష్ బాలయోగికి మూడు నెలల్లో పెళ్లి చేయాలని, సంబంధాలు చూడాలని ప్రజాప్రతినిధులను కోరారు. ప్రేమ పెళ్లిళ్ల గురించి ఆసక్తికరమైన చర్చ సాగింది. ప్రేమించి, ఇరుపక్షాలనూ ఒప్పించి పెళ్లి చేసుకున్నామని.. ప్రేమ వివాహమే మా జీవితాలకు వెలుగునిచ్చిందని ఎంపీ సానా సతీష్‌బాబు, మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ తమ ప్రేమ పోరాటాలను, పెళ్లి విజయాలను చెప్పారు.

ఆయా ప్రజాప్రతినిధులు తమ పరిధిలో అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారం కోసం మంత్రి నారా లోకేష్‌కు ఇచ్చిన దరఖాస్తుల తాజాస్థితిని తెలుపుతూ ఓ నివేదికను ప్రజాప్రతినిధులకు అందజేశారు. తన ఆహ్వానాన్ని మన్నించి ఆత్మీయ కలయికకు హాజరైన ప్రజాప్రతినిధుల కుటుంబసభ్యులకు మంగళగిరి పట్టుచీరలను లోకేష్ బహూకరించారు. ఈ ఆత్మీయ కలయికకు కాకినాడ పార్లమెంటు నుంచి ఎంపీ సానా సతీష్ బాబు (రాజ్యసభ), ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ (ప్రత్తిపాడు), వనమాడి వెంకటేశ్వరరావు (కాకినాడ సిటీ) పంతం వెంకటేశ్వరరావు (కాకినాడ రూరల్ జనసేన), జ్యోతుల వెంకట అప్పారావు నెహ్రూ (జగ్గంపేట), ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, కర్రి పద్మశ్రీ, పిడుగు హరిప్రసాద్... అమలాపురం ఎంపీ జీఎం హరీష్ బాలయోగి, ఎమ్మెల్యేలు మంత్రి వాసంశెట్టి సుభాష్ (రామచంద్రాపురం), దాట్ల సుబ్బరాజు (ముమ్మిడివరం), అయితాబత్తుల ఆనందరావు (అమలాపురం), దేవ వరప్రసాద్ (రాజోలు జనసేన), గిన్ని సత్యనారాయణ (పి గన్నవరం జనసేన), బండారు సత్యానందరావు (కొత్తపేట), వేగుళ్ల జోగేశ్వరరావు (మండపేట) కుటుంబాలతో హాజరయ్యారు.














# మహాపాపం



The Conspiracy- The Syndicate -The Science -The Forensic Evidence & The Way Forward

## మహాపాపం

**59.71 లక్షల కేజీల**
కల్తీ నెయ్యి వినియోగం

**రూ.234.51 కోట్ల**
నిధుల అక్రమాలు

**36 మంది నిందితులు**
ఛార్జ్‌షీటు నమోదు

**2019-24**
మధ్య కాలంలో అక్రమాలు

**20.01 కోట్ల**
లడ్డూలు కల్తీ నెయ్యితో తయారీ

జరిగిన నేరం..
**వ్యవస్థీకృత నేరంతో లడ్డూ ప్రసాదం అపవిత్రం**

నేరం చేసిన విధానం..
**ల్యాబ్ ల కన్నుకప్పి టెండర్లను దక్కించుకున్న కొన్ని సంస్థలు**

కీలక సూత్రధారులు
**అధికారులు, నిపుణులు, సిండికేట్ కలిసి కుట్రలు**

ప్రస్తుత పరిస్థితి..
**23.1.2026న అభియోగపత్రం దాఖలు చేసిన సిట్**

## కల్తీ కుట్ర జరిగింది ఇలా

**2020 జనవరి ఫిబ్రవరి**
టెండర్ నిబంధనల్ని మార్చిన కమిటీ
371 నెంబరు రిజల్యూషన్‌తో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు

**2022 మే**
భోలే బాబా సంస్థపై ఫిర్యాదు, విచారణకు ఆదేశం

**2022 ఆగస్టు**
బీటా సిటోస్టెరాల్ తో నెయ్యి కల్తీ జరిగిందని నివేదిక
సీఎఫ్ టీఆర్ఐ ల్యాబ్ రిపోర్టు తొక్కిపెట్టిన మాజీ టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి

**2024 జూలై**
కల్తీ నెయ్యి వ్యవహారంలో కీలక పరిణామం
జంతు కొవ్వు కలిసిందని నిర్ధారించిన ఎన్డీడీబీ నివేదిక
బ్లాక్ లిస్టులో ఏఆర్ డైరీ

**2024 అక్టోబర్**
సిట్ లో సీబీఐ, ఎఫ్ఎస్ఎస్ఏఐను చేర్చిన సుప్రీం కోర్టు

**2026 జనవరి**
36 మంది నిందితులపై అనుబంధ అభియోగపత్రం

## కుంభకోణం జరిగిందిలా

**2019 ఆగస్టు**
టెండర్ నిబంధనల సడలింపు
రూ.250 కోట్లకు టర్నోవర్ తగ్గింపు
4 లక్షల లీటర్ల పాల సేకరణ సామర్థ్యం తగ్గింపు

**2019 ఆగస్టు**
బోలే బాబా డెయిరీ మారిన హార్ష్ ఫ్రెష్ డెయిరీ
దీనికి అర్హత లేదని తేల్చిన టీటీడీ

**2019 సెప్టెంబర్**
70 వేల కేజీల నెయ్యి సేకరణకు టెండర్లు పిలిచిన టీటీడీ
పాలసేకరణే లేదని హార్ష్ ఫ్రెష్ డెయిరీ బిడ్ తిరస్కరణ

**2019 అక్టోబరు- 2019 డిసెంబరు**
2 శాతం, కేజీకి రూ.5కమిషన్ తో శ్రీవైష్ణవి, మల్ గంగా మిల్క్ సంస్థలను కోరిన హార్ష్ ఫ్రెష్


**2020 జనవరి**
శ్రీ వైష్ణవీ ప్లాంట్ ను తనిఖీ చేసి,ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా సరఫరాకు అనుమతి

**2020 ఫిబ్రవరి**
నెయ్యి సరఫరా టెండర్ నిబంధనల భారీ సడలింపు
టర్నోవర్, అనుభవం, నెయ్యి తయారీ సామర్థ్యం లేకపోవటం వంటి అంశాల్లో మినహాయింపు

**2020 మార్చి**
27,200 కేజీల ఆవునెయ్యి కొనుగోలుకు శ్రీవైష్ణవీ సంస్థకే సప్లై ఆర్డర్

**2021 మార్చి**
శ్రీ వైష్ణవి ట్యాంకర్లను పరిశీలించి సరఫరాకు అనుమతించిన RSSVR సుబ్రమణ్యం, డాక్టర్ వెంకటసామి వెంకట సుబ్రమణియన్

**2021 జూలై -2021 సెప్టెంబరు**
బోలే బాబా గా మారిన హార్ష్ ఫ్రెష్ సంస్థ నెయ్యి కల్తీకి హార్ష్ ఫ్రెష్ డెయిరీ ఫుడ్స్ నూనెల సరఫరా



*2019-24 మధ్య హిందూ మతంపై వైసీపీ ప్రభుత్వం దాడులకు పాల్పడింది. 2,032 హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయి. విగ్రహాలను అపవిత్రం చేశారు. ఇదేంటని అడిగితే పిచ్చివాళ్ల చేష్టలు, వీధికుక్కలు అంటూ దాటవేత ధోరణి సమాధానాలిచ్చారు. 59 విగ్రహాలు చోరీకి గురయ్యాయి. ఇలాంటి ఏ ఘటనపైనా కేసులు నమోదు చేయకుండా వైసీపీ ప్రభుత్వం సమర్ధించి హిందువుల మనోభావాలను దెబ్బతీశారు. 2020 సెప్టెంబరులో అంతర్వేది రథం దగ్ధమైంది. రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహంపై దాడులపై ప్రశ్నిస్తే మాపై కేసులు పెట్టారు. మా ప్రభుత్వంలో దేవాలయాలు, హిందువుల మనోభావాలతో ఆడుకుంటే ఎవ్వరినీ వదిలిపెట్టం.*

# లూటీ జరిగిన క్రమం

**2021 నవంబరు**
20.5 లక్షల కేజీల నెయ్యికి టీటీడీ టెండర్లు

**2022 మార్చి**
కేజీకి రూ.329 చొప్పున భోలే బాబాకు నెయ్యి సప్లై ఆర్డర్

**2022 మే**
భోలేబాబా ను లంచం అడిగిన చిన్నప్పన్న అంగీకరించని భోలేబాబా, తనిఖీకి టీటీడీ జీఎంపై ఒత్తిడి

**2022 జూన్**
ఫతేపూర్ లోని భోలేబాబా ప్లాంట్ తనిఖీ చేసిన టీటీడీ భోలే బాబాపై అనర్హత వేటు

**2022 ఆగస్టు**
భోలే బాబా, శ్రీవైష్ణవి, ప్రీమియర్ అగ్రిఫుడ్స్ కు చెందిన నెయ్యి శాంపిల్లు కల్తీ అని సీఎఫ్ టీఆర్ఐ నివేదిక

**2022 ఆగస్టు**
సీఎఫ్ టీఆర్ఐ నివేదికను తొక్కిపట్టిన అప్పటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

**2022 అక్టోబరు**
బ్లాక్ లిస్టులో పడటంతో నేరుగా నెయ్యి సరఫరా నిలిపివేసిన భోలే బాబా శ్రీవైష్ణవి, మల్ గంగా లాంటి షెల్ కంపెనీలతో టీటీడీకి నెయ్యి సరఫరా

**2022 అక్టోబరు**
ప్రీమియర్ అగ్రిఫుడ్స్ తో డీల్ కుదుర్చుకున్న చిన్నప్పన్న సీబీఐ సిట్ విచారణలో వెలుగు చూసిన మనీ ట్రెయిల్

**2023 ఏప్రిల్- 2023 అక్టోబరు**
శ్రీ వైష్ణవీ డెయిరీని కొనుగోలు టెండర్లలో పాల్గొనాలని ఏఆర్ డెయిరీని సంప్రదించిన భోలేబాబా కేజీకి రూ.3 రూపాయలు ఇస్తామని ఆఫర్

**2023 అక్టోబరు- 2023 నవంబరు**
ఏఆర్ డైరీ, శ్రీవైష్ణవీ డెయిరీల లోపాలు ఉన్నా అనుమతుల మంజూరు

**2024 ఫిబ్రవరి**
10 లక్షల కేజీల ఆవు నెయ్యి కోసం టీటీడీ టెండర్లు

**2024 మార్చి**
ఫేక్ డాక్యుమెంట్లతో తక్కువ ధరకే అధికారుల సహకారంతో టెండర్ దక్కించుకున్న ఏఆర్ డెయిరీ

**2024 మే**
రూ.319.80కి కేజీ చొప్పున 10 లక్షల కేజీల నెయ్యికి ఏఆర్ డైరీకి సప్లై ఆర్డర్

## CFTRI Report 2022

**Adulteration Detected**

**Beta-Sitosterol — Positive** (Should be Negative)

Phone : 0821-2514972 ई-मेल : E-mail : csc@cftri.res

cftri — Giving Food a Future

ಸಿಎಸ್ಐಆರ್ – ಕೇಂದ್ರೀಯ ಆಹಾರ ತಾಂತ್ರಿಕ ಸಂಶೋಧನಾಲಯ, ಮೈಸೂರು – 570 0
सी एस आई आर – केन्द्रीय खाद्य प्रौद्योगिक अनुसंधान संस्थान, मैसूरु – 570 0
CSIR-Central Food Technological Research Inst...

CFTRI CUSTOMER SERVICE CE

TEST REPORT

ULR | T | C | 5 | 2 | 5 | 3 | 2 | 2 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 5 | 3 | – 0 3 0 8 2 2

| | | |
|---|---|---|
| Name & Address of the Customer | The Dy. Exe. Officer (Ware Housing) TTD. Marketing Department, Tirupati. | Page 1 of 2 |
| Request Reference | Your letter Ref. No.: ROC.NO.MG4/01/MRKT/DYEO(WH)/2021 Dated : 04.06.2022 | |
| Name of the Product/Sample* | Cow Ghee 1) Code No.: PB 46M 6611(6) (Tanker) 2) Code No.: AP 26 TB 8388(6) (Tanker) | |
| Sample Receipt Date | 08.06.2022 | |

SAMPLE NOT DRAWN BY US

| SL. No. | Parameters | Result (1) | Result (2) | Specifications FSSR : 2.1.8 | Test Method |
|---|---|---|---|---|---|
| 1. | Moisture, % | 0.16 | 0.20 | Max : 0.5 | AOAC 21st Edn. 2019, 925.10 FSSAI- 02.001.2021 |
| 2. | BRR @40°C | 43.49 | 42.33 | 40.0 - 43.0 | AOAC 21st Edn. 2019, 921.08 FSSAI- 02.003.2021 |
| 3. | RM Value* | 24.40 | 28.34 | Min : 24.0 | AOAC 21st Edn. 2016, 925.41 FSSAI- 02.011.2021 |
| 4. | Free Fatty Acid, % | 0.46 | 0.49 | Max : 3.0 | AOAC 21st Edn. 2019, 940.38 FSSAI- 02.009.2021 |
| 5. | Melting Point | 27.1 | 27.0 | -- | IS 548, 1976, Part II FSSAI- 02.006.2021 |
| 6. | Test for Added colours | Negative | Negative | Shall be Negative | |
| 7. | Test for Mineral Oil | Negative | Negative | Shall be Negative | IS 548, 1976, Part II FSSAI- 02.030.2021 |
| 8. | Baudouin Test | Negative | Negative | Shall be Negative | IS 548, 2021, Part II FSSAI- 02.013.2021 |
| 9. | Test for Rancidity | Negative | Negative | Shall be Negative | Chemical analysis of food by Pearson, 7th Edn 1976. FSSAI- 02.043.2021 |
| 10. | Test for β- Sitosterol, mg/Kg | Positive | Positive | Shall be Negative | AOAC 21st Ed.2019, 993.08, 970.51 |

## NDDB CALF (23rd July 2024)

NDDB CALF **TEST REPORT** TC-11516 NABL Scope

**Issued to:** Water and Food Analysis Laboratory TTD
Marketing Godown,
Tirumala, Andhra Pradesh
Tirupati-517504
Email: sreenivasa981@gmail.com
Kind Attention: Shri Shreenivasa Swamy

**Lab Ref. No.:** AB023654
**Booking ID :** BID-011161
**Report number :** NCL-026172
**Report issue date :** 23-07-2024
**ULR No. :** TC1151624000010521F
**Customer Request ref.:**

**Very high Fatty acids**

High levels of Lauric (10.6–13.8%) and Myristic (4.5–5.5%) acids in the low-fat TTD ghee samples indicate adulteration.

Annexure-1
Lab. Ref. No. AB023654
Sample Name : Ghee
Table- 1. S-Values for sample

| Equation No. | S-Value | Standard S value limits as per method |
|---|---|---|
| 1 | 86.62 | 98.05 to 101.95 |
| 2 | 106.89 | 99.42 to 100.58 |
| 3 | 22.43 | 95.90 to104.10 |
| 4 | 117.42 | 97.96 to 102.04 |
| 5 | 19.72 | 95.68 to 104.32 |

**Interpretation**


- The S value of all equations for sample coded as **AB023654** are **falling out of the range** as prescribed by method.
- If any S-value falls outside the corresponding limits, consider the sample to contain a foreign fat.

Table -2. S-value equation for its suspected adulterants as per ISO 17678 : 2019

| Equation No. | Foreign fat |
|---|---|
| 1 | Soya bean, Sunflower, Olive, Rapeseed, Linseed, Wheat germ, Maize germ, Cotton seed, Fish oil |
| 2 | Coconut and Palm kernel fat |
| 3 | Palm oil and Beef tallow |
| 4 | Lard |
| 5 | Total |

## టెండర్ నిబంధనలకు నీళ్లు

1.రోజుకు 4 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధన తొలగింపు
2. నెయ్యి ఉత్పత్తిలో అనుభవాన్ని 3 ఏళ్ల నుంచి ఏడాదికి కుదింపు
3.రోజుకు 12 టన్నులుగా ఉండాల్సిన వెన్న తయారీ 8 టన్నులకు తగ్గింపు
4. డెయిరీల వార్షిక టర్నోవర్ రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు పరిమితం
5. సాంకేతిక అధ్యయనం, ఫీల్డ్ విజిట్ లకు పూర్తిగా మినహాయింపు
6.ఫుడ్ సేఫ్టీ నిబంధనల్ని నీరు గార్చారు



గత ప్రభుత్వ పాలనలో వేంకటేశ్వరస్వామి దగ్గర పరకామణిలో అవినీతి జరిగింది. హుండీ డబ్బులను వెంకటేశ్వరస్వామికి దానమిచ్చారు. స్వామివారిని అవహేళన చేశారు. వెంకటేశ్వరస్వామి వద్దకు అన్యమతస్తులు వస్తే.. డిక్లరేషన్ ఇవ్వాలని అడిగితే జగన్ ఇవ్వకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడు. అహంకారంతో వ్యవహరించాడు. పింక్ డైమండ్‌పై దుష్ప్రచారం చేశారు. తిరుమలలో అన్యమత ప్రచారం చేశారు. వెంకటేశ్వరస్వామి ప్రతిష్టను దెబ్బతియ్యాలని వరుసగా చాలా తప్పులను వైసీపీ పాలనలో చేస్తూ వచ్చారు.



చైతన్యరథం

# ముఠా కట్టిన కల్తీ రాయుళ్లు

**ప్రధాన సూత్రధారులు**

పోమిల్ జైన్, విపిన్ జైన్
భోలేబాబా ఆర్గానిక్ డైరీ

**నెయ్యి సరఫరా చేసిన షెల్ కంపెనీలు**

1. ఏఆర్ డైరీ ఫుడ్స్, (దిండిగల్) — Used to bypass tender ineligibility.
2. శ్రీవైష్ణవీ డైరీ (పునబాక) — Used to bypass tender ineligibility.
3. మాల్ గంగా మిల్క్ (ఆగ్రోప్రోడక్ట్స్) — Used to bypass tender ineligibility.

**కల్తీకి సహకారం**

**కల్తీ నెయ్యికి రసాయనాలు సరఫరా**
అజయ్ కుమార్ సుగంధ్,
మహేష్ కుమార్ రోహిరా, ఆశిష్ అగర్వాల్
**షెల్ కంపెనీలు, భోలే బాబా డైరీకి వీరి సహకారం**

బ్యాంకు అకౌంట్ లో రూ.4.69 కోట్ల లంచం డబ్బుతో దొరికిన టీటీడీ ఛైర్మన్ పీఏ చిన్నప్పన్న

కల్తీ నెయ్యి సరఫరా దారులకు సహకారం అందించిన చిన్నప్పన్న

# పాపం చేసింది ఇలా...

### నకిలీలతో మకిలి

తప్పుడు ధృవపత్రాలతో నెయ్యి సరఫరా బిడ్లు వేసిన భోలే బాబా అనర్హత ఉన్నా ఏ1,ఏ6,ఏ19 లను ముందు పెట్టి నెయ్యి సరఫరా

### తప్పుడు రిటర్నులతో బురిడీ

టీటీడీకి సమర్పించిన రిటర్నుల్లో తేడాలు
ఆన్ లైన్, ఫిజికల్ రిటర్నుల్లో వ్యత్యాసాలు

### ల్యాబ్ నివేదికల ఫోర్జరీ

అపెక్స్ ల్యాబ్ పేరుతో ఫోర్జరీ నివేదిక ఇచ్చిన మాల్ గంగ సంస్థ.
శాంపిళ్లు ఇవ్వకుండానే దొంగ రిపోర్టు

ప్రముఖ సంస్థల నెయ్యి నమూనాలు పంపి కల్తీ నెయ్యికి సర్టిఫికెట్లు పొందిన శ్రీవైష్ణవి

# కల్తీ నెయ్యి తయారీ ఇలా...

## కల్తీ నెయ్యి తయారీకి వాడిన రసాయనాలు




మహాపాపం
మహా మోసం
అగ్ మార్క్ పరీక్షలో ఆర్.ఎం.వాల్యూ కోసం ప్రమాదకర రసాయనాలతో కల్తీ నెయ్యి

# అవినీతి లంకెలు

### గేట్ కీపర్లకు ఎర

టీటీడీలో సాంకేతిక నిపుణులకు ప్రలోభం
ఖరీదైన ఫోన్లు, బంగారు, వెండి కాయిన్ల ఆఫర్

ప్లాంట్ తనిఖీల్లో అనుకూల నివేదికలిచ్చిన టీటీడీ నిపుణులు
బత్తుల సురేంద్రనాథ్, డాక్టర్ కులకర్ణి జయరాజా రావులకు లంచాల ఎర

### ఇంటిదొంగల భాగోతం


Accused No. 24, Kaduru Chinnappanna


కిలో నెయ్యికి రూ.25 కమిషన్ డిమాండ్ చేసిన పీఏ చిన్నప్పన్న

కల్తీ నెయ్యి అన్ లోడింగ్ సమయంలో లంచాలకు పడిపోయిన సిబ్బంది

నెగెటివ్ రిపోర్టులను తొక్కిపెట్టిన గోడౌన్ సిబ్బంది ముడుపులు తీసుకుని కల్తీకి యధేచ్ఛగా సహకారం

కల్తీ నెయ్యి సరఫదారులతో చేతులు కలిపిన సిబ్బందికి ప్రోటోకాల్ దర్శనాలు



చైతన్యరథం

# కల్తీ నెయ్యికి ఆధారాలు

## సిట్ దర్యాప్తుతో కలుగులో నుంచి వెలుగులోకి వచ్చిన ఆధారాలు



మోనో గ్లిసరైట్స్, ఎసిటిక్యాసిడ్ డ్రమ్ములు స్వాధీనం




వాట్సప్ చాట్‌లు, ఫేక్ ఇన్వాయిస్‌లు, ఖాళీ రసీదులు స్వాధీనం



లంచాల వివరాలతో డైరీ సీజ్




లంచంగా ఇచ్చిన ఖరీదైన ఫోన్లు దొరకబుచ్చుకున్న సిట్

# చట్టానికి చిక్కిన నిందితులు

**మొదటి ఛార్జిషీటులో నిందితులుగా:**

భోలేబాబా, ఏఆర్, శ్రీవైష్ణవీ డైరీల డైరెక్టర్లు (ఏ1-ఏ15)

**అనుబంధ ఛార్జిషీటులో:**

(ఏ16-ఏ36) నిందితులుగా రసాయనాల సరఫదారులు, టీటీడీ ఉద్యోగులు, సాంకేతిక నిపుణులు

**నిందితులపై అభియోగాలు**


- IPC సెక్షన్ 120 బీ నేరపూరిత కుట్ర
- IPC సెక్షన్లు 272/273 ఆహార కల్తీ
- IPC సెక్షన్ 420 మోసం
- IPC సెక్షన్ 295 ఏ (మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తన)
- PC ACT అవినీతి, లంచాలు తీసుకోవడం

# అసత్యాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు జగన్ రెడ్డి ప్రయత్నం(VIDEO)




# నెయ్యి కల్తీ నిజమేనన్న భూమన కరుణాకర్ రెడ్డి







చైతన్యరథం


# కల్తీ, అవినీతి నిగ్గుతేల్చిన సిట్ దర్యాప్తు



and 04.07.2024 respectively, and the same were accepted with earlier procedure of testing which doesn't include adulteration testing in TTD lab. The samples were drawn from 2 tankers on 06.07.2024 and 2 tankers on 12.07.2024 and forwarded to NDDB CALF Lab. TTD received the NDDB CALF Test Reports on 16.07.24 and 23.07.24 respectively which shows ghee adulteration with vegetable and animal fats. Thus, M/s A R Dairy Food Private Limited (A-1), Dindigul by supplying

35

Page-35



Vijay Gupta used to handle the cash transactions apart from their regular work while working with aforesaid company of Sri Jagmohan Gupta.

Investigation revealed that KaduruChinnappanna (A-24) accepted undue advantage of Rs.20 lakhs in cash on four instances of Rs.5,00,000/- on each occasion through Shri Aman Gupta during the years 2022 and 2023 on behalf of Shri Jagmohan Gupta, Managing Director, M/s. Premier Agri Foods Private Limited. Further, KaduruChinnappanna (A-24) accepted undue advantage of Rs.30,00,000/- in cash in five instances, of which Rs.5,00,000/- in four instances and Rs.10,00,000/- in one instance through Shri Vijay Gupta on behalf of above Shri Jagmohan Gupta during the said period.

Investigation revealed that the oral testimony of relevant witnesses, coupled with circumstantial evidence such as CDRs, the acquisition of properties disproportionate to his known sources of income, huge cash deposits in the accounts maintained by KaduruChinnappanna (A-24), purchase of landed properties in cash and other documentary evidence including the tender files of TTD, clearly established that KaduruChinnappanna (A-24) demanded and accepted undue advantage from Shri Jagmohan Gupta.

Investigation established that KaduruChinnappanna (A-24) was a public servant during the relevant period and he also acted as PA to then Chairman, TTD at New Delhi and he actively involved in the affairs of TTD including the ghee tenders. Being a public servant, he abused his official position and demanded undue advantage of Rs.25/- per kg as commission amount for supply of ghee to TTD from Pomil Jain (A-3), Director of M/s. Bhole Baba Oroganic Dairy Milk Private Limited (A-7). When Pomil Jain (A-3) was not inclined to pay the undue advantage of Rs.25/- per kg of ghee as demanded by him, KaduruChinnappanna (A-24) influenced RSSVR Subramanyam, then GM (Procurement) (A-29), TTD and in turn, RSSVR Subramanyam, then GM (Procurement) (A-29), TTD along with other members disqualified the bid of M/s. Bhole Baba Oroganic Dairy Milk Private Limited (A-7) after conducting plant inspection. After disqualifying M/s Bhole Baba Oroganic Dairy Milk Private Limited (A-7) in the above tender, M/s Alpha Milk Foods Pvt. Ltd, Hathras and M/s Premier Agri Foods Pvt. Ltd, Bareilly, UP became L-1 and L-2 respectively and got the supply orders of 65% and 35% respectively of

127

Page-127

# అన్యమత ప్రచారానికి ప్రోత్సాహం








# అసత్యాలు...అపచారాలు

**2018లో ఈ పింక్ డైమండ్ చోరీ అంటూ లేని పింక్ డైమండ్ పై ప్రచారం.**

**1843 నుంచి ఎటువంటి రికార్డులలోనూ పింక్ డైమండ్ లేదని స్పష్టం చేసిన కమిటీలు.**

**నాడు తప్పుడు ప్రచారంపై కోర్టులో టీటీడీ పరువునష్టం కేసు దాఖలు. అధికారంలోకి వచ్చిన వెంటనే కేసును వెనక్కి తీసుకున్న వైసీపీ ప్రభుత్వం**

# రాజకీయ పునరావాస కేంద్రం



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Revenue (Endowments) Department - Tirumala Tirupati Devasthanams - Nomination of Special Invitees to the Tirumala Tirupati Devasthanams - Orders-Issued.

REVENUE (ENDTS.III) DEPARTMENT

G.O.Rt.No.569 Dated:15-09-2021
Read the following:

1) G.O.Ms.No:213, Revenue (Endts.III) Department, dt. 08.08.2021.
2) G.O.Ms.No.245 , Revenue (Endts.III) Department, dt.15.09.2021.

@ @ @

ORDER:

In the G.O. 1st read above, the Tirumala Tirupati Devasthanams Board has been constituted afresh with Sri Y.V.Subba Reddy as Chairman and vide G.O. 2nd read above, members to the Board of Tirumla Tirupati Devasthanams have been appointed.

- రాజకీయ పునరావాసంగా టీటీడీని మార్చి జంబో బోర్డు ఏర్పాటు- కోట్టేసిన కోర్టు
- జీ.వో. నెంబర్ 569 ద్వారా 2021లో 50 మందికి టీటీడీ బోర్డులో స్థానం
- ప్రత్యేక ఆహ్వానితులతో కలిపి 85కి చేరిన టీటీడీ బోర్డు
- రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టిన హైకోర్టు-ప్రభుత్వ జీవో నిలిపివేత






చైతన్యరథం

# కల్తీ నెయ్యితోనే వాళ్ల పాపాలు ఆగలేదు

**పవిత్ర పరకామణి లో చోరీ**

హుండీలోని విదేశీ కరెన్సీ, బంగారం యదేచ్ఛగా దోపిడీ

2023 ఏప్రిల్ లో విదేశీ కరెన్సీ చోరీ చేస్తూ
దొరికిపోయిన పరకామణి క్లర్కు సి.వి. రవికుమార్

దేవుని సొమ్ము కాజేస్తే లోక్ అదాలత్ లో నాటి ప్రభుత్వ పెద్దల రాజీ
2025లో రాజీ వ్యవహారం రద్దు చేసిన ఏపీ హైకోర్టు

ఈ ఘటనలో సీఐడీ, ఏసీబీ విచారణలకు ఆదేశం
కేసు విచారణ అధికారి సతీష్ కుమార్ అనుమానాస్పద మృతి

పరకామణి చోరీ చిన్నదేనంటూ వెటకారమాడిన వైఎస్ జగన్


**పింక్ డైమండ్ సహా ఎన్నో అంశాల్లో బట్టబయలైన జగన్ తప్పుడు ఆరోపణలు..**




# తిరుమల ఆచారాలను ధిక్కరించిన జగన్


హిందూయేతరులు ఎవరు తిరుమల కొండకు వచ్చినా ఏడు కొండల వాడి పట్ల భక్తి, నమ్మకం ఉన్నాయని డిక్లరేషన్ ఇవ్వాలని 311 జీవో చెబుతోంది. డిక్లరేషన్ పై సంతకానికి నిరాకరించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

**హిందూ మతంపై నమ్మకం లేదని**
**తన చర్యలతో స్పష్టం చేసిన జగన్**


B 000983
Declaration Form
TIRUMALA TIRUPATI DEVASTHANAMS, TIRUPATI
Form of Declaration to be furnished by a Non-Hindu Pilgrim for Admission into Sri Tirumala Temple.
(As per Rule 136 of TTD Rules (Under Act 30/1987) issued vide G.O. Ms.No.311, Revenue Endowments-I Department, Dated:9-4-1990)
I, Y.S. Jaganmohan Reddy belong to (religion). However, I have faith in Lord Venkateswara and reverence to Him and to His worship.
I may be permitted to enter the temple and have darshan of the Lord.
Signature
Full Name: (IN CAPITAL LETTERS)
Mobile No.:
Witness:
Name :
Mobile No.:
Signature
Signature of permitting Officer/Authority
(To be retained by the registering officer)

B 000983
Declaration Form
TIRUMALA TIRUPATI DEVASTHANAMS, TIRUPATI
Form of Declaration to be furnished by a Non-Hindu Pilgrim for Admission into Sri Tirumala Temple.
(As per Rule 136 of TTD Rules (Under Act 30/1987) issued vide G.O. Ms.No.311, Revenue Endowments-I Department, Dated:9-4-1990)
I, Y.S. Jaganmohan Reddy, belong to (religion). However, I have faith in Lord Venkateswara and reverence to Him and to His worship.
I may be permitted to enter the temple and have darshan of the Lord.
Signature
(IN CAPITAL LETTERS)
Surname :
First Name :
Middle Name :
Address :
Cancelled
Mobile No :
ID Proof Produced (Tick ✓) : Ration Card / Driving Licence / Aadhar Card / Passport / Voter ID
Witness:
Full Name :
Mobile No. :
Signature
Signature of permitting Officer/Authority
(To be sent to the Peishkar's Office)

B 000983
Declaration Form
TIRUMALA TIRUPATI DEVASTHANAMS, TIRUPATI
Form of Declaration to be furnished by a Non-Hindu Pilgrim for Admission into Sri Tirumala Temple.
(As per Rule 136 of TTD Rules (Under Act 30/1987) issued vide G.O. Ms.No.311, Revenue Endowments-I Department, Dated:9-4-1990)
I, Y.S. Jaganmohan Reddy belong to (religion). However, I have faith in Lord Venkateswara and reverence to Him and to His worship.
I may be permitted to enter the temple and have darshan of the Lord.
Signature
Full Name: (IN CAPITAL LETTERS)
Mobile No.:
Witness:
Name :
Mobile No.:
Signature
Signature of permitting Officer/Authority
(To be handed over to the pilgrim to




# ప్రణాళికా బద్ధంగా హిందూమతం పై దాడి..

**2019 -24 మధ్య హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఘటనలు..**

**2032**
2019-24 మధ్య దేవాలయాలపై దాడులు


**32**
విగ్రహాల అపవిత్రం

**59**
విగ్రహాల చోరీ




పిచ్చివాళ్ల చేష్టలు,
వీధి కుక్కలు,
గుప్త నిధుల వేట అంటూ
తేలిగ్గా తీసుకున్న
నాటి ప్రభుత్వం
దాడుల కుట్రదారులపై
లేని చర్యలు

# విగ్రహాల విధ్వంసం ఆనవాళ్ళు...




## ఏడు కొండలు కాదు....రెండు కొండలని ఉత్తర్వులు!



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Township – Constitution of Township of religious importance in Chittoor District – "Tirumala Township" under sub Section (1) of Section 5 of Andhra Pradesh Panchayat Raj Act 1994 – Orders – Issued.

PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (PTS-IV) DEPARTMENT

G.O. Ms.No. 338 Dated: 16-09-2005

ORDER:

The appended notification will be published in English in the Extraordinary issue of the Andhra Pradesh Gazette, and in the languages of English and Telugu in the District Gazette of Chittoor.

2. The Director of Translation, Andhra Pradesh, Hyderabad is requested to translate the notification in Telugu and forward the same to the District Collector, Chittoor for publication in the District gazette of Chittoor.

3. The Commissioner of Printing, Stationery and Stores Purchase (PW), Andhra Pradesh, Hyderabad is requested to furnish 1000 copies of the notification to Panchayat Raj and Rural Development (PTs.IV) Department, Government of Andhra Pradesh, Secretariat Building, Hyderabad.

4. The District Collector, Chittoor is requested to take further action in the matter accordingly.

(By order and in the name of the Governor of Andhra Pradesh)

M. SAMUEL
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner, PR & RE, A.P., Hyderabad.
The Executive Officer, TTD, Tirupati.
The Commissioner, Printing, Stationery and Purchase, A.P., Hyderabad.
The Director of Translation, A.P., Hyderabad.
The District Collector(PW), Chittoor District.
Copy to the Principal Secretary to Govt., PR & RD Dept., Hyd.
Copy to the Principal Secretary to Govt., Revenue (Endts.-III) Dept. Govt. of A.P., Hyd.

NOTIFICATION

In exercise of the powers conferred by sub-section (1) of section 5 of the Andhra Pradesh Panchayat Raj Act, 1994 (act No.13 of 1994), the Government of Andhra Pradesh hereby declares the area indicated in the Schedule as a Township of religious importance for Tirumala Hills area in Chittoor District and henceforth to be called as "TIRUMALA TOWNSHIP"

SCHEDULE

1. Area in and around Tirumala village comprising an extent of 27.5 square kilometers known as Tirumala Tirupati Devasthanams.

2. The area with the boundaries specified below which was excluded from Tirupati Municipality in Local Administration Department notification No.659, dated the 16th June, 1941.

North : The sacred hills of Tirupati.

East : Line drawn in a southerly direction along the eastern boundary of the road leading from the Alwar Theertham to a distance of bout 60.90 meters along the eastern boundary of T.S.No.16.

South: The line joining the western and the eastern boundaries of the Tirumala road right across T.S.No.5-1 at about 201.17 meters from the north eastern corner of T.S.No.5-1 where it turns in northernly direction along the eastern boundary of Tirumala road T.S.No.5-1 up to the junction of T.S.No.5-1, 8 and 7-2A and 29 and from thence runs. In an easternly direction along the northern boundaries of T.S.No.7-2A and 29, 10 and 14-2 and 1 up to the junction of T.S.No.14-2-15 and 16 from thence along the western boundary of Alwar Theertham road T.S.No.16 where it cross T.S.No.16 and joins the eastern boundary described supra.

West : From the north-eastern corner of T.S.No.5 runs in southernly direction along the western boundary of the Tirumala road T.S.No.5-1 till it meets the southern boundary (described above).

3. (a) Pathways leading to the Tirumala Village :

(ii) From Chandragiri side beginning with the Devasthanams near Chandragiri mettu known as Srivari mettu;


(iii) From Tirupati.


(iii) From Balapalli beginning with Chittoor District border.


GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

## భగ్గుమన్న హిందూ సమాజం- ఆందోళనలతో తప్పు దిద్దుకున్న ప్రభుత్వం

## సమాజం మరిచిపోని నాటి వాస్తవాలపైనా నేడు ఫేక్ ప్రచారం




## 28న విజయనగరానికి సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 28న విజయనగరం జిల్లాకు రానున్నారు. ఈమేరకు ఆయన పర్యటన షెడ్యూల్‌ను మంగళవారం అధికా రులు ఖరారు చేశారు. ఆ రోజు ఉదయం 9.30 గంటలకు ఉండవల్లి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 11 గంటలకు చీపురుపల్లి మండలం రావివలస చేరుకుంటారు. 11.10 గంటలకు చంద్రబాబు అక్కడ నాయకులు, అధికారులను కలుస్తా రు. అక్కడి నుంచి 11.20 గంటలకు ప్రజావేదిక అయిన రావివలస చేరుకుంటారు. 11.20 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ ప్రజా వేదికలో పాల్గొని ప్రసంగిస్తారు. 1.30 గంట లకు రావివలస నుంచి పైలపేట గ్రామానికి వెళ్లి ఎన్టీర్ భ రోసా పెన్షన్‌లు పంపిణీ చేయనున్నారు. అక్కడ పెన్షన్ లబ్ధిదారులతో ముచ్చటిస్తారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 4 గంటల వరకూ పార్టీ నేతలతో సమావేశమౌతారు. అనంతరం హెలిపాడ్ వద్దకు వెళ్లి హెలికాప్టర్‌లో ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

# కొత్తగా 10 బీసీ గురుకులాలు

- ఆరు జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్
- హాస్టళ్లలో 971 మరుగుదొడ్ల నిర్మాణం
- నకిలీ క్లెయిమ్‌ల నియంత్రణకు చర్యలు
- వైసీపీ హయాంలో దారుణ పరిస్థితులు
- మండలి ప్రశ్నోత్తరాల్లో మంత్రి సవిత



అమరావతి(చైతన్యరథం): ముఖ ఆధారిత హాజరుతో బీసీ హాస్టళ్లలో డైట్ బిల్లు మంజూరులో నకిలీ క్లెయిమ్‌లను నియం త్రించామని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా 10 ఎంజేపీ బీసీ గురుకు ల పాఠశాలలను ప్రారంభించనున్నామని, ఆరు బీసీ గురుకులా లను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేస్తున్నామని వెల్లడిం చారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో చాలా దారుణ పరిస్థితులు నెలకున్నాయని, కనీసం మరమ్మతులైన కుళాయిలను కూడా మార్చలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వపు డైట్ బకాయిల చెల్లింపుతో పాటు బీసీ హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టామని వివరించారు. ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా మంగళవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగి ప్రశ్నలకు మంత్రి జవాబిచ్చారు. 891 బీసీ వసతి గృహాల్లో నిరంతర విద్యుత్ సరఫరాకు రూ.20 కోట్లతో యూపీఎస్ లు/ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 814 హాస్టళ్లలో రూ.16.85 కోట్లతో ఈ ఏడాది మే నాటికి ఆర్వో ప్లాంట్లు ఏర్పా టు పూర్తి చేస్తామని తెలిపారు. జల మిత్ర యాప్ ద్వారా ప్రతి 15 రోజులకొకసారి హాస్టళ్లలో నీటి నమూనాలను పరీక్షించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పౌర సౌకర్యాలు మెరుగుపరచడంలో భాగంగా 397 బీసీ హాస్టళ్లలో చిన్న చిన్న మరమ్మతులు చేశామ న్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా రూ.14.56 కోట్లతో బీసీ హాస్టళ్లలో 971 మరుగుదొడ్లు నిర్మిస్తున్నామని, ఈ ఏడాది జూన్ నాటికి వాటిని నిర్మాణాలు పూర్తి చేస్తామని వెల్లడిం చారు. రూ.500 కోట్ల సాస్కి నిధులతో 10 ఎంజేపీ గురుకుల పాఠశాలల భవనాలను నిర్మించబోతున్నామని తెలిపారు.

# ఆట విడుపు









**ఉల్లాసంగా, ఉత్సాహంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడోత్సవం**
**ఏపీ లెజిస్లేచర్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన**
**శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు,**
**శాసన మండలి చైర్మన్**
**కొయ్యే మోషేన్‌రాజు**








విజయవాడ (చైతన్యరథం): నిత్యం ప్రజల మధ్య ఉండే ప్రజా ప్రతినిధులకు క్రీడలు ఆటవిడుపుగా ఉంటూ వారి మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ ఆటవిడుపులో భాగంగా మూడు రోజుల పాటు నిర్వహించే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్రీడా ఉత్సవాలు-2026ను విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మంగళవారం ప్రారంభించారు. జ్యోతిప్రజ్వలన అనంతరం స్పోర్ట్స్ ఫ్లాగ్, నేషనల్ ఫ్లాగ్, అసెంబ్లీ ఫ్లాగ్‌లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.... ఈ వేదిక కేవలం క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిందని, ఎటువంటి రాజకీయాలకు తావులేదన్నారు. ప్రజలు, పనులు, అసెంబ్లీ సమావేశాలతో ప్రజాప్రతినిధులకు నిత్యం ఒత్తిడి (టెన్షన్) ఉంటుందని... వారికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉపశమనం ఇస్తాయన్నారు. 1983లో దివంగత సీఎం నందమూరి తారకరామారావు ప్రజాప్రతినిధుల కోసం క్రీడా పోటీలను ప్రారంభించారని, ఆ సంప్రదాయాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుత అసెంబ్లీలో దాదాపు 78% మంది యువ ఎమ్మెల్యేలు ఉన్నారని, వారి ఉత్సాహం ఈ పోటీలకు మరింత బలాన్ని ఇస్తుందన్నారు. ఈ పోటీలు కేవలం ప్రజాప్రతినిధులకే పరిమితం కాదని, ప్రజలు కూడా వచ్చి వీక్షించి తమ ప్రతినిధులను ప్రోత్సహించాలని కోరారు. తాను చిన్నతనంలో వాలీబాల్ ఆడేవాడినని, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తన ఆటను చూసి రాజకీయాల్లోకి ఆహ్వానించారంటూ... తన పాత జ్ఞాపకాలను స్పీకర్ గుర్తు చేసుకున్నారు. క్రీడల ముగింపు రోజున (అసెంబ్లీ చివరి రోజు) ఎమ్మెల్యేలు తమ కుటుంబ సభ్యులతో కలిసి రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారని, ఆ రోజు సాంస్కృతిక కార్యక్రమాలు,బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని స్పీకర్ చెప్పారు.

శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ... గతంలో దివంగత ఎన్టీ రామారావు హయాంలో ప్రారంభమై, మధ్యలో నిలిచిపోయిన ఈ క్రీడా సంప్రదాయాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తిరిగి ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. రాజకీయ కార్యకలాపాలు, సభల వల్ల కలిగే పని ఒత్తిడి నుంచి ప్రజా ప్రతినిధులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, వికాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. పార్టీలు, వ్యక్తుల మధ్య ఉండే చిన్న చిన్న విభేదాలను మర్చిపోయి అందరూ కలిసి మెలిసి ఉండటానికి ఇటువంటి కార్యక్రమాలు ఒక వేదికగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో మరుగునపడుతున్న గ్రామీణ క్రీడలను, పాఠశాలల్లో క్రీడల ప్రాధాన్యతను మళ్లీ ప్రజలకు గుర్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా రాష్ట్ర యువత, విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి, అవగాహన పెరుగుతుందన్నారు. ఇది జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను తయారు చేయడానికి నాంది కావాలని కోరారు.

శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు మాట్లాడుతూ... స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు శాసనసభ, శాసనమండలి సభ్యులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. గత ఏడాది కంటే ఈసారి పోటీలను అత్యంత ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఎనిమిది మంది సభ్యులతో కూడిన కమిటీ ఈ పోటీల ఏర్పాట్లను పర్యవేక్షిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను స్పోర్ట్స్ హబ్‌గా మార్చాలనే ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ముందుగా స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో కలిసి ప్రజాప్రతినిధులు అందరూ అధికారికంగా క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు.

కార్యక్రమంలో శాసనవ్యవస్థ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు, ప్రభుత్వ విప్‌లు జీవీ ఆంజనేయులు, పి.అనురాధ, శాప్ వైస్ చైర్మన్- మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.భరణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యం



- గంజాయి సాగును పూర్తిగా అరికట్టాం
- డ్రగ్స్ నియంత్రణకు పటిష్ఠ చర్యలు
- గత ప్రభుత్వం డ్రగ్స్‌కు బానిసలు చేసింది
- కూటమి వచ్చాక నేరాల శాతం తగ్గింది
- దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన
- నిందితుడి కుటుంబసభ్యులపైనా దృష్టి
- మండలిలో హోంమంత్రి వంగలపూడి అనిత

అమరావతి(చైతన్యరథం): మహిళలు, చిన్నారుల భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని హోంమంత్రి అనిత ప్రక టించారు. ఆడపిల్లల జోలికొస్తే అదే వారికి చివరిరోజు అనే సందేశం ప్రజల్లోకి పంపామని గుర్తుచేశారు. గత రెండేళ్లుగా రాష్ట్రంలో నేరాలు పెరిగాయన్న వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపణలను తిప్పికొట్టారు. గంజాయి సాగును పూర్తిగా అరిక ట్టామని, డ్రగ్స్ నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టామని తెలిపా రు. ఈ సంవత్సరం మహిళలపై అత్యాచారాలు, హత్యలు నాలుగు శాతం తగ్గాయని చెప్పడానికి చాలా గర్వంగా భావిస్తున్నా.. కూటమి ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపిందన్నా రు. గంజాయి నిర్మూలనకు ఈగల్ అనే ఒక ప్రత్యేకమైన టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని చెప్పారు.

గంజాయి సాగును జీరో చేశాం..మదనపల్లి ఘటన చాలా బాధాకరం..దారుణానికి ఒడిగ ట్టిన నేరస్థుడిపై ప్రభుత్వం వైపు నుంచి ఒత్తిడి పెరగడంతోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. నేరాలు చేసే ఎవరికైనా ఇదే గతి పడు తుందని హెచ్చరించారు. మహిళా రక్షణ, చిన్నారుల రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. పోక్సో కేసుల్లో శిక్షలు 15 శాతం పెంచగలిగామని వివరించారు.

506 మందికి శిక్షలు పడితే.. అందులో 9 మందికి మరణశిక్షలు పడ్డాయని, 169 మందికి జీవితఖైదు పడిందని చెప్పారు. నేరస్థులకు బెయిల్ రాకముందే శిక్షలు వేయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. గత ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్‌కు బానిసలు చేసింది.. ఇప్పుడు అదే స్కూల్ పిల్లలు రోడ్డు మీదకు వచ్చి గంజాయి వద్దు బ్రో- డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఏపీ డ్రగ్స్, గంజాయికు హబ్ అనే పరిస్థితుల నుంచి ఈరోజు గంజాయిని ఎలా అరికట్టాలో రాష్ట్రాన్ని చూసి నేర్చుకునే పరిస్థితికి తెచ్చాం..ఆఖరికి దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వారి కుటుంబసభ్యులపై కూడా దృష్టి పెట్టామని తెలిపారు.

# మార్చి 6 నుంచి కుంభాభిషేక మహోత్సవం

- విజయవాడ దుర్గగుడిలో నిర్వహణకు చర్యలు
- 12 ఏళ్లకోసారి జరిగే కార్యక్రమానికి ఏర్పాట్లు
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్

విజయవాడ(చైతన్యరథం): దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థా నంలో మార్చి 6 నుంచి 8 వరకు అత్యంత వైభవంగా కుంభా భిషేక మహోత్సవం జరగనుంది. ఆగమ శాస్త్రం ప్రకారం 12 ఏళ్లకోసారి ఆలయంలోని దైవికశక్తి పునరుద్ధరణకు కుంభాభిషేకం మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది. ఇందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. కుంభాభిషేక మహోత్సవం-2026 నిర్వహణపై జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయ ఈవో వీకే శీనా నాయక్ తదితరులతో కలిసి మంగళవారం మీడి యా సమావేశం నిర్వహించారు. కంచి కామకోటి



పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి చేతులమీదుగా కనకదుర్గమ్మ ప్రధాన ఆలయ శిఖర విమానగోపురానికి అభిమంత్రించిన అనేక పుష్కర మహా జీవనదులు, సముద్రోదకములతో కుంభాభిషేకం జరుగుతుందని వివరించారు. మహోత్సవానికి మార్చి 8న ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి హాజరవుతారని వివరించారు. దేశ విదేశాల నుంచి లక్షలాది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని, ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడిం చారు. కలెక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ టీమ్ ఎన్టీఆర్ ఆధ్వర్యం లో పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రోజుకు మూడు లక్షల మంది వచ్చినా ఇబ్బంది లేకుండా పూర్తి సన్నద్ధతతో రాజీ లేకుం డా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం పాలక మండలి సభ్యులు వెలగపూడి శంకర్‌రావు, సుకాసి సరిత, పద్మావతి ఠాగూర్, అవ్వారు శ్రీనివాసరావు, పద్మావతి, సరోజిని, మన్నె కళావతి, రమాదేవి, రాఘవరాజు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరు చూరి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి పాల్గొన్నారు.

# శాంపిల్స్ పరీక్షలతోనే కల్తీ పాలపై స్పష్టత

- మరో 3 నుంచి 5 రోజుల్లో ఫలితాలు
- బాధితుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ
- 24 గంటలూ అందుబాటులో ఉండేలా వైద్యులు
- చెన్నై, ముంబై నుంచి ప్రత్యేక మందులు
- యూరియా కలిసిన ఆనవాళ్ల సమాచారం లేదు
- పాల విక్రయ కేంద్రాల్లో తనిఖీలకు ప్రత్యేక డ్రైవ్
- వైద్య శాఖ ఉన్నతాధికారులు వీరపాండియన్, నీలకంఠారెడ్డి

అమరావతి (చైతన్యరథం): రాజమహేంద్రవరం కల్తీ పాల ఘటనకు సంబంధించి ఆసుపత్రిలో ఉన్న వారికి మెరుగైన వైద్యాన్ని అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ వెల్లడించారు. పాలలో యూరియా ఆనవాళ్ల గురించి ఇప్పటివరకు తమ దృష్టికి రాలేదని చెప్పారు. ఒకవేళ పాలలో యూరియా కలిసినట్లయితే వెంటనే కిడ్నీ ఫెయిల్యూర్, కాలేయం దెబ్బతినడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని పేర్కొన్నారు. యూరియా కలిసిన పాలను దీర్ఘకాలం సేవిస్తేనే కిడ్నీ, లివర్ ఫెయిల్యూర్, మూత్రం రాకుండా స్తంభించడం వంటి సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు చెప్పారని తెలిపారు. ఇథలిన్ గ్లైకాల్ కలిసిన పాలను సేవించిన మూడు, నాలుగురోజులకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని కూడా చెప్పారని పేర్కొన్నారు. అసు పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని




వివరించారు. మంగళవారం కొత్త కేసులు ఏమీ నమోదుకాలేదని చెప్పారు. మంగళగిరి వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఫుడ్ సేఫ్టీ డిపార్టుమెంట్) డైరెక్టర్ నీలకంఠారెడ్డితో కలిసి వీరపాండియన్ విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడిం చారు. రాజమండ్రి ఘటనకు సంబంధించి పాలను శీతలీకరణ చేసే మిషన్ కూలెంటుగా ఉపయోగించిన ఇథలిన్ గ్లైకాల్ లీక్ అయినట్లు పోలీసుల విచారణలో గుర్తించారని చెప్పారు. తాము బాధితుల ఇళ్లల్లో మిగిలిన పెరుగు, నెయ్యి, వెనిగార్, పాల నమూ నాలను 10 వరకు సేకరించి వాటిని పరీక్ష నిమిత్తం హైదరాబాద్, కాకినాడలోని జాతీయ ఆహార భద్రత సంస గుర్తించిన ప్రయో గశాలలకు పంపించామని తెలిపారు. విక్రేత విక్రయించిన పాలు దొరకలేదు..పెరుగు, పన్నీర్, నెయ్యి, మీగడ నమూనాలు సేకరించాం..వాటి ఫలితాలు బుధవారం నుంచి శనివారం మధ్య దశల వారీగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వాటి ఆధారం గానే పాల కల్తీకి సంబంధించి స్పష్టత వస్తుందని భావిస్తున్నామని తెలిపారు.

**ఏడుగురి పరిస్థితి ఆందోళనకరం**

రాజమహేంద్రవరం ఘటనకు సంబంధించి ఇప్పటివరకు నలుగురు మరణించారని తెలిపారు. ప్రస్తుతం 15 మంది పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని వివరించారు. వీరిలో ముగ్గురు వెంటిలేటర్లు, ఇద్దరు డయాలసిస్, మరో ముగ్గురు వెంటిలేటర్-డయాలసిస్‌పై ఉన్నారని వివరించారు. మొత్తం ఏడు గురి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. చికిత్స పొందుతున్న వారిలో ఐదునెలల పాపతో పాటు ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారని తెలిపారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని సీనియర్ నెఫ్రాలజిస్ట్ రవిరాజ్ సూచనల మేరకు కిడ్నీల పనితీరు త్వరగా మెరుగుపడేందుకు వీలుగా ఇక్కడ అందుబాటులో లేని మందు లను చెన్నై, ముంబయి నుంచి తెప్పిస్తున్నామని తెలిపారు. వీటితో వెంటనే బాధితులకు చికిత్స అందిస్తామని వెల్లడించారు. ఈ నెల 16న ఇళ్లకు పాల సరఫరా జరిగిందని..కొందరిలో ఆలస్యంగా లక్షణాలు బయటపడే అవకాశం ఉందని తెలిపారు. దీనివల్ల 24 గంటల పాటు వైద్యులను సదరు ప్రాంతాల్లో అందుబాటులో ఉంచామని చెప్పారు. మరో నెల వరకు ఈ చర్యలు కొనసాగు తాయని వెల్లడించారు.

**రక్త పరీక్షల తర్వాత ముగ్గురిని ఆసుపత్రుల్లో చేర్పించాం**

రక్త పరీక్షల ద్వారా క్రియాటినిన్ స్థాయి ఎక్కువగా ఉన్న వారిలో ఇద్దరిని గుర్తించి ఆసుపత్రుల్లో చేర్పించామని అధికారులు వివ రించారు. వ్యాపారి దగ్గర పాలు కొనుగోలు చేసి 110 కుటుంబా లకు చెందిన 315 మంది రక్తనమూనాలు సేకరించామన్నారు. వీరిలో ఇద్దరికి క్రియాటినిన్ సాయి ఎక్కువగా ఉండడం, మరొక రిలో అనుమానిత లక్షణాలు కనిపించడంతో ముగ్గురిని చికిత్స నిమిత్తం ఆసుపత్రుల్లో చేర్పించినట్టు చెప్పారు. వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడించారు.

**కొనసాగుతున్న పోలీసుల విచారణ**

రాజమహేంద్రవరం ఘటనకు సంబంధించి పోలీసులు అదు పులో ఉన్న వ్యక్తి నుంచి సేకరించిన సమాచారం ప్రకారం డెయిరీ పాల నిల్వల విషయంలో కూలెంటుగా వాడిన ఇథలిన్ గ్లైకాల్, ఇతర అంశాల గురించి విచారణ సాగుతుందని పేర్కొన్నారు. పాల శీతలీకరణ యంత్రానికి మరమ్మతులు చేసిన మెకానిక్‌ను సైతం పోలీసులు విచారించారని, అది మరమ్మతులకు గురైతే తాను సరిచేశానని తెలిపారు. పోలీసులు ఇంకా లోతుగా విచారణ జరుపుతున్నారని వివరించారు.

**పాల విక్రయ, నిల్వ కేంద్రాల్లో తనిఖీలు**

రాష్ట్ర వ్యాప్తంగా పాల వర్తకులు, పాల తయారీదారులు, నిల్వదారులు, హోల్‌సేల్ వర్తకుల నుంచి నమూనాల సేకరణ బుధవారం నుంచి ప్రారంభించనున్నట్లు ఐపీఎం డైరెక్టర్ నీలకంఠా రెడ్డి వెల్లడించారు. వారివద్ద ఆధీకృత లైసెన్సులు ఉన్నాయా? లేవా అన్న వాటిపై తనిఖీల్లో గుర్తించనున్నామని తెలిపారు.

చైతన్యరథం

# మార్కాపురం జిల్లా పర్యటనకు తొలిసారి సీఎం

- జిల్లాను సస్యశ్యామలం చేయడమే చంద్రబాబు లక్ష్యం
- వెలిగొండకు నిధుల కేటాయింపే చిత్తశుద్ధికి నిదర్శనం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ఎమ్మెల్యేలు, అధికారులతో ఏర్పాట్ల పరిశీలన

మార్కాపురం(చైతన్యరథం): వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి ఉమ్మడి ప్రకాశం జిల్లాను సస్యశ్యామలం చేయడమే సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. తాము అధికా రంలో వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లలో నిధుల కేటాయింపే వెలిగొండ ప్రాజెక్టుపై ప్రభుత్వ చిత్తశుద్ధిని నిదర్శన మని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాగా ఏర్పడిన తరువాత ముఖ్య మంత్రి చంద్రబాబు తొలిసారి మార్కాపురంలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1996లో వెలిగొండ




ప్రాజెక్టుకు చంద్ర బాబు చేతులమీదుగా శంకుస్థాపన జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. వెలిగొండ ప్రాజెక్టు కింద ఉండే ప్రతీ ఎకరాకు కూటమి ప్రభుత్వం నీరు ఇస్తుందని తెలిపారు. స్థానిక ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారంగా మార్కాపురాన్ని జిల్లాగా ప్రక టించామని పేర్కొన్నారు. అలానే అద్దంకి, కందుకూరు నియోజ కవర్గాలను ప్రకాశం జిల్లాలో కలిపామని తెలిపారు. గత ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసినట్లు ప్రకటించుకుందని విమర్శించారు. జగన్‌రెడ్డి మోసపు వాగ్దానాల ను ప్రకాశం జిల్లా ప్రజలు నమ్మలేదని, ఆయనను, వైసీపీ పార్టీని ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. పోలవరం, వెలిగొండతో పాటు ఇతర ముఖ్య ప్రాజెక్టులను కూడా కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతోందని, ఇప్పటికే సూపర్ సిక్స్ హామీలను అమలు చేశామని తెలిపారు. గతంలో చెప్పిన ట్లుగానే ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ట్రూ అప్ నుంచి ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# పీఏసీఎస్ ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు

- సమస్యలపై ఉన్నతస్థాయి కమిటీ కీలక నిర్ణయాలు
- మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో ఆందోళన విరమణ

అమరావతి(చైతన్యరథం): వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘా ల (పీఏసీఎస్) ఉద్యోగుల ఆందోళన విరమించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ (ఎక్స్ ఆఫీషియో), ఆర్‌సీఎస్ ఆహ్మద్‌బాబు, ఆప్కాబ్ ఎండీ రామకృష్ణ లతో కలిసి నిర్వహించిన ఉన్నతస్థాయి కమిటీ సమావేశంలో విస్తృత చర్చలు జరిపి ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశాల ఫలితంగా 6 డిసెంబర్ 2025 నుంచి కొనసాగుతున్న పీఏసీఎస్ ఉద్యోగుల ఆందోళనకు తెరపడింది. ప్రభుత్వం ఉద్యోగుల జీతాలకు మొత్తం 20 శాతం పెంపును ఆమోదించగా, గ్రాట్యుటీని రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షలకు పెంచింది. అలాగే ప్రతి ఉద్యోగికి రూ.5



లక్షల కవరేజీతో సమగ్ర గ్రూప్ మెడికల్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని నిర్ణయించింది. పీఏసీఎస్ ఉద్యోగులకు సంబం ధించిన పై ప్రయోజనాల అమలు విధానాలను ఉన్నత స్థాయి కమిటీ అతి త్వరలో ప్రకటిస్తుందని తెలిపారు. అదేవిధంగా పీఏసీ ఎస్ యూనియన్లకు సంబంధించిన ఇతర డిమాండ్లను కూడా కమిటీ పరిశీలించి ప్రభుత్వానికి సిఫారసులు చేయనుందన్నారు. సహకార బ్యాంకింగ్ రంగాన్ని బలోపేతం చేయడంలో, రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధికి మద్దతు ఇవ్వడంలో పీఏసీఎస్ ఉద్యోగుల పాత్ర కీలకమని ప్రభుత్వం స్పష్టంగా గుర్తించిందని తెలిపారు. పీఏసీఎస్ కంప్యూటరైజేషన్, ఈఆర్పీలో రియల్‌టైమ్ లావాదేవీలు, డైనమిక్ ఈఓడీ ప్రక్రియలు, హెచ్‌ఆర్‌ఎంఎస్ ద్వారా జీతాల చెల్లింపు వంటి కీలక బాధ్యతలను ఉద్యోగులు నిబద్ధతతో నిర్వ హిస్తున్నారని ప్రశంసించారు. అనంతరం విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో పీఏసీఎస్ ఉద్యోగులు మంత్రిని మర్యాద పూర్వ కంగా కలసి సత్కరించారు. ఈ నిర్ణయాలు ముఖ్యమంత్రి చంద్రబాబు కార్మిక హిత దృక్పథానికి, మంత్రి అచ్చెన్నాయుడు దూరదృష్టి నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు హెచ్‌ఆర్ పాలసీని ఆచరణ లోకి తీసుకురావడం, నేడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జీతాల పెంపు జరగడం చాలా ఆనందంగా ఉందని కృతజ్ఞతలు తెలుపుతూ తక్షణమే ఆందోళన విరమించి సాధారణ విధులకు హాజరవుతామని స్పష్టం చేశారు.

# గుడికట్ల పూజారుల సమస్యల పరిష్కారానికి చర్యలు

- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- సవిత వినతిపత్రంపై సానుకూలంగా స్పందన

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గుడికట్ల పూజా రులకు గౌరవ వేతనం అందించాలని బీసీ సంక్షేమ శాఖ ఎస్.సవి త కోరారు. సచివాయలంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆమె మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గుడికట్ల పూజారులకు సంబంధించిన సమస్యలపై చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా 700 వరకూ గుడికట్ల దేవాలయా లు ఉన్నాయి..వాటిలో ఉండే పూజారులు కురబ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. వారిని ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. దీనిలో భాగంగా వారికి గౌరవ వేతనం అందిం చాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో చిన్న దేవాలయాలకు గౌరవం వేతనంతో పాటు ధూప, దీప, నైవేద్యాల కింద రూ.10 వేలు అందిస్తున్నారు..వారికి మాదిరే గుడికట్ల దేవాలయాల నిర్వ హణకూ



రూ.10 వేలు చొప్పున అందించాలని కోరారు. గుడికట్ల పూజార్ల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. దీనిపై మంత్రి ఆనం సానుకూలంగా స్పందించారు. గుడికట్ల పూజార్ల సమస్యల పరిష్కారానికి అంగీకారం తెలిపారు. మంత్రి సవిత వెంట రాష్ట్ర కురుబల సంక్షేమ సంఘం, గుడికట్ల దేవాలయ పూజారుల ప్రతినిధులు ఉన్నారు.

# మదనపల్లి ఘటన బాధాకరం

- చిన్నారి తల్లిదండ్రులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భరోసా



అమరావతి (చైతన్యరథం): మదనపల్లిలో చిన్నారిపై అత్యాచార ఘటనపై రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. అత్యాచారానికి గురై మృతి చెందిన చిన్నారి తల్లిదండ్రులు మంత్రిని సచివాలయం లోని ఆయన చాంబర్లో కలిశారు. చిన్నారి తల్లిదండ్రులను ఆయన ఓదార్చారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల సహాయం అందేలా కలెక్టర్‌తో మాట్లాడతానని చెప్పారు. రూ.15 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారని గుర్తు చేశారు. ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.



# పర్యాటకంలో కీర్తి కిరీటంగా విశాఖ

- మూడు నగరాలను హబ్‌లుగా తీర్చిదిద్దుతాం
- సీఆర్‌జెడ్ 19 అమలుతో తొలగనున్న అడ్డంకులు
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్



అమరావతి(చైతన్యరథం): పర్యాటక రంగంలో విశాఖ నగరం కీర్తి కిరీటంగా నిలుస్తుందని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా విశాఖపట్నం దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధాన మిచ్చారు. విశాఖపట్నం పరిసర ప్రాంతాల అభివృద్ధికి రూ.8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఎంవోయూ ఒప్పందాలు కుదుర్చుకున్న ట్లు మంత్రి తెలిపారు. హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో విశాఖను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. సీ-ప్లేన్, క్రూజ్ సర్క్యూట్, హెలీ టూరిజంపై ప్రత్యే క దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. విశాఖను అడ్వెంచర్, యాంకర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రసాద్ స్కీమ్ కింద సింహాచలం దేవస్థానానికి రూ.54.04 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 కింద బొర్రా గుహల అభివృద్ధికి రూ.28.87 కోట్లు మంజూరు చేసి పనులు వేగవంతం చేశామని వివరించారు. రుషికొండ, తిమ్మాపురం, సాగర్ నగర్ బీచ్, గోస్తనీ బ్యాక్ వాటర్స్‌లో స్కూబా డైవింగ్, పారా మోటరింగ్ వంటి 10 రకాల జల క్రీడలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడంతో మరింత ఊతం వచ్చిందని తెలిపారు. క్యారవాన్ పాలసీలో భాగంగా అన్ని ప్రాంతా ల్లో క్యారవాన్ పార్కుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పా రు. విశాఖలో 'హాప్-ఆన్, హాప్-ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులు' సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. హోమ్ స్టే పాలసీ, బ్రెడ్ అండ్ బ్రేక్ ఫాస్ట్ విధానంతో 490 హోమ్ స్టేలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. 'సీఆర్‌జెడ్ 19' అమల్లోకి వస్తే పర్యాటక ప్రాజె క్టుల నిర్మాణాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయన్నారు. 2019 -24 కాలంలో కుదేలైన పర్యాటక రంగాన్ని కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించిందని వివరించారు. నూతన పర్యాటక పాలసీ 2024 -29తో విస్తృతంగా పెట్టుబడులు వచ్చాయన్నారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలను పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు నిధులు

- **అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**
- **వ్యవసాయ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు**

విజయవాడ(చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లాలోని పలు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు ఎదుర్కొంటున్న సాంకేతిక, ఆర్థిక సమస్యలను స్టేట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సూపరింటెండింగ్ ఇంజినీర్ కేవీవీ సుబ్రహ్మణ్యం, విజయవాడలోని క్యాంప్ కార్యాల యంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా రైతులకు సాగునీరు అందించడంలో కీలకంగా ఉన్న మదనగోపాలసాగరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం వివరాలను వివ రిం చారు. ఈ స్కీం ద్వారా 3300 ఎకరాలకు సాగునీరు అందించేం దుకు నిర్మాణం చేపట్టినప్పటికీ స్కీం నిర్మాణ సమయంలో కొన్ని గ్రావిటీ మెయిన్‌లను ఏర్పాటు చేయకపోవడం వల్ల నిర్దేశించిన ఆయకట్టు పూర్తిస్థాయిలో సాగులోకి రాలేదని తెలిపారు. అందు వల్ల అదనపు గ్రావిటీ మెయిన్‌ల ఏర్పాటు అత్యవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా స్కీం నిర్మించి ఆరేళ్లు పూర్తవడంతో పంపులు,



మోటార్లు, ఎలక్ట్రికల్, మెకానికల్ సామగ్రి మార్పిడి అవసరమైం దని తెలిపారు. దీనికై సుమారు రూ.4.28 కోట్ల వ్యయంతో అం చనాలు సిద్ధం చేసినట్లు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కోటబొమ్మాళి మండలం, కొండపేట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా 2500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు నిర్మాణం చేపట్టినప్పటికీ ప్రస్తుతం ప్రెజర్ మెయిన్ మరమ్మతులు, పైప్‌లైన్ పనులు, ఇతర నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ స్కీంను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి సుమారు రూ.4 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు రైతుల జీవితాల్లో కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి అచ్చెన్నాయుడు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ స్కీముల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని స్పష్టం చేశారు. అవసరమైన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి పంపిం చాలని అధికారులను ఆదేశించారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి, అలాగే నీటిపారుదల శాఖ మంత్రి రామా నాయుడు దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు విడుదల చేయించే దిశగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రైతులకు నిరంతర సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల బలోపేతానికి అవసరమైన అన్ని సహాయక చర్యలు చేపడతామని వెల్లడించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

## 2020లో నెయ్యి సేకరణ నిబంధనలు మార్చారు

**సమగ్ర అధ్యయనం లేకుండా సడలింపు: దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

అమరావతి(చైతన్యరథం): తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై తొలుత తిరుపతి ఈస్ట్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందని ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. అనంతరం సీనియర్ అధికారులతో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటైందని చెప్పారు. ఆ తర్వాత సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో సిట్‌ను పునర్ వ్యవస్థీకరించినట్లు వివరించారు. తిరుమల లడ్డూ కల్తీ అంశంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో మంత్రి మాట్లాడారు. "2014 నుంచి ఈ-టెండర్ల ద్వారా అగ్ మార్క్ స్పెషల్ ఆవు నెయ్యిని టీటీడీ సేకరిస్తోంది. కమిటీ సిఫార్సుల ఆధారంగా 2019లో టెండర్ నిబంధనలను బలోపేతం చేశారు. ఆ తర్వాత 2020లో



సేకరణ నిబంధనలను మార్చారు. 5 నెలల వ్యవధిలోనే వాటిని సవరించినట్లు తేలింది. నిర్వహణ అనుభవాన్ని 3 ఏళ్ల నుంచి ఏడాదికి.. వార్షిక టర్నోవర్ అవసరాన్ని తగ్గించారు. ఆవు పాల కొవ్వు ఉత్పత్తి ప్రమాణాలను తగ్గించారు. తప్పనిసరి పాల సేకరణ నిబంధనను తొలగించారు. సమగ్ర అధ్యయనం. క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా సడలింపు చేశారు. అనుభవం లేని డెయిరీల ప్రవేశానికి ఇది దోహదపడినట్లు సిట్ గమనించింది. భోలేబాబా, వైష్ణవి సంస్థలతో పాటు ఇతర నిందితుల డెయిరీలు. తక్కువ ధరను కోట్ చేయడం ప్రారంభించాయి. భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యంగా పేర్కొన్నప్పటికీ బిడ్డర్ల సంఖ్య గణనీయంగా పెరగలేదు. కొన్ని నిర్దిష్ట సరఫరా దారులకు మాత్రమే అసమా నంగా ప్రయోజనం చేకూర్చినట్లు ఈ సడలింపు ద్వారా తెలుస్తోందని వివరించారు.

## కల్తీ పాల ఘటన..

***నిందితుడికి 14 రోజుల రిమాండ్***

రాజమండ్రి(చైతన్యరథం): కల్తీ పాల కేసులో నిందితుడు అడ్డాల గణేష్‌ను త్రీటౌన్ పోలీసులు మంగళవారం కోర్టులో హాజరుపరిచారు. కోరుకొండ మండలం నరసాపురంలోని వరల క్ష్మి మిల్క్ డెయిరీలో సేకరించిన ఆధారాలతో సహా గణేష్‌ని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించారు. పోలీసులు గణేష్‌ను రాజ మండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. పాల వ్యాపారి గణేష్ వరలక్ష్మి మిల్క్ డెయిరీని అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నా డని డీఎస్పీ దేవకుమార్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, లాభాపేక్షతో పాలల్లో నీళ్లు కలిపి ప్రజలకు పోసే వాడని అన్నారు. ఈ నెల 14వ తేదీన పాలు తక్కువగా సేకరించడం వల్ల పాలు చిక్కగా కనిపించేందుకు కల్తీ చేశాడన్నారు. కల్తీ చేసిన పాలను ఫ్రిజ్‌లో నిల్వ చేయడం వల్ల కూలెంట్ ఆయిల్ లీకై పాలు కలుషితమయ్యాయని తెలిపారు.



### మృతుల కుటుంబాలకు చెక్కులు

కాగా కల్తీ పాలు తాగి అస్వస్థతకు గురై మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించింది. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మంగళవారం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ కల్తీ పాల ఘటనకు సంబంధించి ప్రస్తుతం 15 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. వారిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు.

**108 అంబులెన్స్ సేవల్లో**

## ఏఐ ఆధారిత రూట్ ఆప్టిమైజేషన్

అమరావతి (చైతన్యరథం): అత్యవసర పరిస్థితుల్లో ప్రతి నిమిషం అమూల్యమైనది. రాష్ట్రంలో 108 అంబులెన్స్ సేవలను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా మార్చే దిశగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత రూట్ ఆప్టిమైజేషన్ అమలుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసే ప్రక్రియ ప్రారంభమైంది.

ప్రస్తుతం ట్రాఫిక్ రద్దీ, రోడ్డు మరమ్మతులు, మార్గ నిరోధాలు, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల దుస్థితి వంటి కారణాల వల్ల స్పందన సమయం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో రియల్‌టైమ్ ట్రాఫిక్ డేటా, జీపీఎస్ సమాచారం, దూరం, వాతావరణ పరిస్థితులను విశ్లేషించి వేగవంతమైన మార్గాన్ని సూచించే




108 మేనేజ్‌మెంట్ వ్యవస్థ రూపకల్పనపై ఐటీ నిపుణులతో చర్చలు నిర్వహించాం.

ప్రణాళికలో భాగంగా: రాష్ట్రవ్యాప్తంగా స్పందన సమయంపై సమగ్ర డేటా విశ్లేషణ

జిల్లాలవారీగా సగటు రీచ్ టైమ్ అంచనా

సాంకేతిక భాగస్వాముల ఎంపిక

కాల్ సెంటర్, జీపీఎస్ వ్యవస్థల సమన్వయం

పైలట్ ప్రాజెక్ట్‌గా కొన్ని జిల్లాల్లో అమలుచేసి అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ

ఈ సాంకేతికతో స్పందన సమయం గణనీయంగా తగ్గి, ప్రమాదాలు, గుండెపోటు, ప్రసవాల వంటి అత్యవసర పరిస్థితుల్లో మరింత ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది

## మార్చి 9 నుంచి ఎయిర్‌ఫోర్స్ అగ్నివీర్ ర్యాలీ

**- ఏపీ, తెలంగాణ అభ్యర్థులు అర్హులు**

**- నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎంపిక**



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మహిళ, పురుష అభ్యర్థులకు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ మార్చి 9 నుంచి ప్రారంభం అవుతుందని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీపై కలెక్టర్ కార్యాల యంలో మంగళవారం సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అభ్యర్థులకు మంచి అవకాశం అన్నారు. ఎంతో మంది ఉద్యోగాలకు వస్తున్నారని అటువంటి యువత ఉద్యోగం పొందు టకు అవకాశం లభించిందన్నారు. హైదరాబాద్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ డైరెక్టర్ వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ మాట్లా డుతూ ఎయిర్‌ఫోర్స్ అగ్నివీర్ ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహి స్తుందన్నారు. మార్చి 9, 10 తేదీలలో బాలికలకు, మార్చి 12,13 తేదీలలో ఆంధ్రప్రదేశ్ పురుష అభ్యర్థులకు, మార్చి 15,16 తేదీల లో తెలంగాణ పురుష అభ్యర్థులకు ఓపెన్ ర్యాలీ జరుగుతుం దన్నారు. గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎంపిక కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. 2005 జూలై 2 నుంచి 2009 జనవరి 2వ తేదీ మధ్య జన్మించిన అవివాహిత పురుష, మహిళా అభ్యర్థులు అర్హులన్నారు. కనీస ఎత్తు 152 సెం.మీ. (స్త్రీ, పురుషులు), ఇంటర్మీడియట్ (10ప్లస్2) లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత లేదా 3 సంవత్సరాల డిప్లొమా ఇంజనీరింగ్ లేదా 2 సంవత్సరాల ఒకేషనల్ కోర్సు ఉత్తీర్ణత కలిగిన విద్యార్హత ఉండాలన్నారు. మొత్తం మార్కుల్లో 50 శాతం మరియు ఇంగ్లీషులో 50 శాతం మార్కులు తప్పనిసరిగా ఉండా లని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎలాంటి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, నేరుగా ర్యాలీకి హాజరుకావచ్చని తెలిపారు. ఒరిజినల్ లేదా డిజీలాకర్ ద్వారా ధృవపరిచిన విద్యా ర్హత సర్టిఫికెట్లు (టెన్త్, ఇంటర్) పాసైన సర్టిఫికెట్లు లేదా తత్సమాన విద్యార్హత సర్టిఫికెట్లు), నివాస ధృవీకరణ (డొమిసైల్ సర్టిఫికేట్), ఎన్‌సీసీ సర్టిఫికెట్ (ఒక వేళ ఉంటే), ఆధార్ కార్డ్, ఈ-మెయిల్ ఐడీ, మొబైల్ నంబర్, ఇటీవలి తీసుకున్న 10 కాపీలు పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటోలు, ప్రతి సర్టిఫికెట్‌కు సంబంధించిన 6 జిరాక్స్ కాపీలు తీసుకురావాలని వివరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మహిళ అభ్యర్థులు మార్చి 9న, ఆంధ్రప్రదేశ్ పురుష అభ్యర్థులు మార్చి 12వ తేదీన, తెలంగాణ పురుష అభ్యర్థులు మార్చి 15వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 10 గంటలు వరకు నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో హాజరుకావాలని కోరారు. 1.6 కిలో మీటర్ల పరుగు పోటీ, భౌతిక, శారీరక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రాత పరీక్ష ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.విజయలక్ష్మి, రవాణా శాఖ ఉప కమిషనర్ కె.సీతా రామిరెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్.గుణ శీల, ఎంటీఎంసీ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్, డీఎస్పీ బి.శ్రీనివా సరావు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో 43,948 మంది అనర్హులకు ఇళ్లపట్టాలు



- పరిశీలనలో ఇంకా 1,11,037 మంది లబ్ధిదారులు
- పేదలకు ఇళ్ల పేరుతో దోచుకున్న జగన్ సర్కార్
- రూ.6 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారు
- అందరికీ ఇళ్ల కింద 4,08,876 దరఖాస్తులు
- శాసనసభలో మంత్రి అనగాని సమాధానం

అమరావతి(చైతన్యరథం): వైసీపీ హయాంలో పేదలందరికీ ఇళ్లు పేరుతో రూ.6 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం శాసనసభలో టీడీపీ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ గత ప్రభుత్వం 22 లక్షల మంది ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తే అందులో 7 లక్షల మంది కన్వేయన్స్ డీడ్లే తీసుకోలేదన్నారు. ఇళ్ల పట్టాల కోసం నివాస యోగ్యం కాని పల్లపు భూములు, శశ్మానాలు, ఊరికి దూరంగా ఉండే భూములు, వర్షాలకు మునిగిపోయే భూములను రెండింతలు, మూడింతలు అధిక రేట్లు ఇచ్చి సేకరించరాని చెప్పారు. ఇళ్ల పట్టాలు నివాసయోగ్యంగా లేని కారణంగా రెండున్నర లక్షల మంది ఇళ్ల పట్టాలు తీసుకునేందుకు నిరాకరించారని తెలిపారు. ఇళ్ల పట్టాల పంపిణీలో అక్రమాలకు పాల్పడ్డారని, తమ ప్రభుత్వం విచారణ చేయించగా 43,948 మంది అనర్హులుగా తేలినట్లు చెప్పారు. పరిశీలనలో ఇంకా 1,11,037 లబ్ధిదారు లు ఉన్నారని తెలిపారు. కాగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వా త అందరికీ ఇళ్లు పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని నిర్ణయించి నట్టు చెప్పారు. అయితే గత ప్రభుత్వం సెంటున్నర, సెంటు మాత్రమే ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుతం మొత్తం 4,08,876 దరఖా స్తులు ఇళ్ల పట్టాల కోసం వచ్చాయని, ఇందులో 1,03, 494 దరఖాస్తులను అమోదించగా 1,41,928 దరఖాస్తులను తిరస్క రించామని వివరించారు. ఇంకా 1,56,454 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు.

# లస్కర్ల వ్యవస్థను చక్కదిద్దుతాం



- వారి సేవలను వినియోగించుకుంటాం
- గత ప్రభుత్వం వారికి జీతాలు బకాయి పెట్టింది
- తాము వాటిని చెల్లించాం..బడ్జెట్‌లోనూ నిధులు
- మండలిలో మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి(చైతన్యరథం): నీటిపారుదల రంగ సమర్థ నిర్వ హణకు లస్కర్ల వ్యవస్థ చాలా కీలకమని జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. శాసనమండలిలో మంగ ళవారం సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 7224 మంది లస్కర్లకు గాను 1517 మంది మాత్రమే పని చేస్తున్నారని తెలిపారు. లస్కర్ల పదవీ విరమణ అనంతరం ఆ పోస్టులు ఎప్పటికప్పుడు భర్తీ చేయకపోవడం వల్ల ఖాళీలు ఏర్ప డ్డాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే లస్కర్ల వ్యవస్థ ప్రాధాన్యాన్ని గుర్తించి తక్షణ చర్యలు తీసుకున్నామని తెలిపారు. 2025-26 ఏడాదికి ఆఖరి ఎకరం వరకు నీరు అందించాలనే లక్ష్యంతో 1033 మంది లస్కర్లను ఔట్‌సోర్సింగ్ లో తీసుకున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం లస్కర్ల భర్తీ మాట అటుంచి వాళ్ల జీతాల బకాయిలు కూడా చెల్లించలేదని వివరించారు. ఆ బకాయిలు రూ.9.16 కోట్లను కూటమి ప్రభుత్వం చెల్లించిందని గుర్తుచేశారు. లస్కర్ల రోజు వారీ జీతం రూ.350 నుంచి రూ.550లకు నేడు కూటమి ప్రభుత్వం పెంచి న విషయం సభ దృష్టికి తీసుకువచ్చారు. గతంలో నీటి తీరువా పన్ను వసూలు చేస్తేనే లస్కర్ల జీతాలు ఇచ్చే పరిస్థితి ఉండేది.. కానీ నేడు బడ్జెట్‌లో లస్కర్ల జీతాల కోసం నిధులు కేటాయించా మని వివరించారు. లస్కర్ల వ్యవస్థను చక్కదిద్దడంతో పాటు లాకులు, షట్టర్ల మరమ్మతులు కూడా చేయడం వల్ల ఫలితాలు బాగుంటాయని ఛైర్మన్ మోషేన్‌రాజు సూచించగా మీ సూచన కూడా పాటిస్తామని మంత్రి నిమ్మల సమాధానమిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఓ అండ్ ఎం పనుల నిమిత్తం రూ.200 కోట్లు కూడా ఖర్చు చేయలేదని..అందువల్లే ఎక్కడికి అక్కడ షట్టర్లు, లాకులు తుప్పు పట్టిపోయాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ఓఓ అండ్ ఎం పనుల కోసం రూ.780 కోట్లు మంజూరు చేసామని స్పష్టం చేశారు.

# ఫోర్జరీ డాక్యుమెంట్లతో భూమి కబ్జా

- బుచ్చిరెడ్డిపాలెంలో వడ్డీ వ్యాపారి దౌర్జన్యం
- పట్టా మార్పిడికి ఏళ్లుగా నిరీక్షణ
- ప్రజావినతుల కార్యక్రమంలో అర్జీలు
- వినతులు స్వీకరించిన అశోక్‌బాబు



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజావినతుల కార్యక్రమంలో నంద్యా ల జిల్లా బండి ఆత్మకూరు మండలం పార్నపల్లె గ్రామానికి చెందిన షేక్ ఉస్మాన్ బాషా, కాకనూరు నూర్జహాన్ తమ సమస్యను వివ రించారు. 1964లో నంద్యాల మున్సిఫ్ కోర్టు డిక్రీ ప్రకారం తమ జేజినాయన తురుకు హుస్సేన్‌సాహెబ్ మైనుద్దీనన్ నుంచి 0.76 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేసి రిజిస్టర్ చేయించుకున్నారు. హుస్సేన్ సాహెబ్‌కు హక్కు ఉన్న ఈ భూమిపై, మైనుద్దీనన్ అనే వ్యక్తి ఫోర్జరీ సంతకాలతో మళ్లీ హక్కులు సృష్టించుకున్నారు. 0.76 సెంట్ల భూమిని 1.08 ఎకరాలుగా చూపించి 1965లో నెరవాటి కృష్ణంశెట్టి, వెంకట కృష్ణయ్యశెట్టి, మల్లికార్జునరావులకు అక్రమం గా రిజిస్టర్ చేశారు. తర్వాత రిజిస్ట్రేషన్లలో అసలు సర్వే నంబర్ 438/ఏ2ను దాచిపెట్టి ప్రభుత్వ భూమికి సంబంధించిన 438/ ఏ2బీ అనే సర్వే నెంబర్‌ను చూపిస్తూ భాగ పరిష్కారాలు, విక్రయాలు జరిపారు. లెక్కల ప్రకారం ఉండాల్సిన విస్తీర్ణంలో 22 1/2 సెంట్ల స్థలం ఎక్కడ ఉందో రికార్డుల్లో కనబడకుండా మాయం చేశారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసి నా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ముస్తాక్ అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్య దర్శి పర్చూరి అశోక్‌బాబు అర్జీలు స్వీకరించారు.

**వడ్డీ వ్యాపారి దౌర్జన్యం**

పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన విజయకుమారి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గతంలో తన తమ్ముడి వివాహం కోసం తమ తల్లిదండ్రులు స్థానిక నక్క మానదయ్య తండ్రి వద్ద రూ.70 వేలు అప్పు తీసుకున్నారు. దురదృష్టవశాత్తూ తమ తల్లిదండ్రులు ఇద్దరూ మరణించారు. ఆ అప్పును రూ.3 లక్షలుగా మారుస్తూ వడ్డీ వ్యాపారి దౌర్జన్యంగా కాగితం రాయించుకున్నాడు. గత 4-6 ఏళ్లుగా నెలకు రూ.9 వేల చొప్పున వడ్డీ కడుతూనే ఉన్నాం. ఇప్పటివరకు దాదాపు రూ.3 లక్షలు అసలు పూర్తిగా చెల్లించాం. అప్పు మొత్తం చెల్లిం చినా అదనంగా మరో రూ.50 వేలు వడ్డీ కావాలని లేనిపక్షంలో ఇంటి పత్రాలు ఇవ్వబోమని వడ్డీ వ్యాపారి కుటుంబం బెదిరిం పులకు దిగుతోంది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**పట్టా మార్చకుండా ఇబ్బంది పెడుతున్నారు**

పల్నాడు జిల్లా మాచర్ల మండలం విజయపురి సౌత్‌కు చెంది న ముత్యాలమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ముటుకూ రు శివారు మంగాపురం తండాలో సర్వే నెం.173-2డీ7లో 2.60 ఎకరాల డి.కె.పట్టా భూమి, సర్వే నెం.173/2సీలో 5.00 ఎకరాల పట్టా భూమి తమ తల్లి పేరిట ఉంది. గురజాల సర్వే యర్ వచ్చి భూమిని కొలతలు వేయడం జరిగింది. అయితే కొలతలు పూర్తయినప్పటికీ సర్టిఫికేట్ ఇచ్చేందుకు అధికారులు నిరాకరిస్తున్నారు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పుల్ల య్య, పెదభిక్షం, లింగయ్య అనే వ్యక్తులు మధ్యవర్తులుగా మారి అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. వారి మాటలు విని సర్వేయర్ తనకు న్యాయం చేయడం లేదు. అధికారులు పట్టా మార్పిడి చేయకుండా తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్క రించాలని కోరారు.

**భూమి సమస్యను పరిష్కరించాలి**

వై.యస్.ఆర్ కడప జిల్లా యర్రగుంట్లకు చెందిన వీరప్రతాప్ రెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 640/3లో 30 సెంట్ల భూమి ఉంది. భూమికి సమాన హక్కుదారులైన తమకు నోటీసులు పంపకముందే 18.03. 2021న పిల్లిగోయిల గంగమ్మ పేరున టైటిల్ డీడ్ జారీ చేశా రు. మ్యూటేషన్ కోసం నోటీసు పంపిన తేదీ (10.04.2021) కంటే ముందే పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేశారు. దీనిపై అభ్యంతరాలు చెబుతూ రిజిస్టర్ పోస్ట్ పంపినా అధికారు లు పట్టించుకోలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

**కోడలు భూమి రాయించుకుని పట్టించుకోవడం లేదు**

పల్నాడు జిల్లా మాచర్ల మండలం కంభంపాడు గ్రామానికి చెందిన ఏసుదాసు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.178/1బీలో తమ పేరున ఎకరం భూమి ఉంది. వృద్ధుడినైన తన బాగోగులు చూస్తానని కోడలు మేరమ్మ నమ్మబలకగా ఆమె పేరిట అగ్రిమెంట్ ద్వారా భూమిని రాసి చ్చాను. ఆమె తన పేరున ఆన్‌లైన్ రికార్డులను కూడా ఎక్కించు కుంది. భూమి తన పేరిట మార్పిన తర్వాత తనను పోషించ కుండా కనీస అవసరాలు తీర్చకుండా ఇబ్బందులకు గురిచే స్తోంది. తిరిగి భూమి ఇవ్వమని అడిగినా పట్టించుకోవడం లేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి తమకు ఇప్పించా లని కోరాడు.

**భూమికి హక్కులు కల్పించండి**

పల్నాడు జిల్లా రెంటచింతల మండలం పశర్లపాడు గ్రామానికి చెందిన మల్లయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.274/బీలో 4.68 ఎకరాల పోరంబోకు భూమి ఉంది. తన తండ్రి రామయ్య 40 ఏళ్లుగా వ్యవసాయం చేస్తూ దాని ద్వారా వచ్చే ఆదాయంతోనే తన కుటుంబాన్ని పోషిం చుకుంటున్నాను. భూమిపై పూర్తి హక్కులు కల్పించి డి.కె. పట్టా మంజూరు చేయాలని కోరారు.

# కైలాసగిరిపై త్రిశూల్ పనులు


### రూ.2.5 కోట్లకు పెరిగిన బడ్జెట్ - ఉగాదికి ప్రారంభించేలా ఏర్పాట్లు

విశాఖపట్నం(చైతన్యరథం): ప్రసిద్ధ పర్యాటక కేంద్రం కైలాస గిరిపై శివుడి ఆయుధమైన త్రిశూలాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దానికి ఢమరుకం కూడా పెడుతున్నారు. సుమారు రూ.1.55 కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టును శివరాత్రి నాటికి ప్రారంభించాలని భావించారు. అయితే యథా ప్రకారం అన్ని ప్రాజెక్టుల్లాగే ఇది కూడా ఆలస్యమైంది. ఇంజనీరింగ్ అధికారుల్లో 80 శాతం మంది మాస్టర్‌ప్లాన్ రహదారుల నిర్మాణంలో నిమగ్నం కావడంతో ఈ పనులు ముందుకుసాగలేదు. దాంతో వ్యయం కూడా పెరిగింది. కైలాసగిరిపై ఆ చివరన తెలుగు మ్యూజియం ఉంది. దూరంగా ఉండడంతో ఎవరూ అక్కడి వరకు వెళ్లడం లేదు. సర్క్యులర్ రైలు కూడా నిలిచిపోయింది. బ్యాటరీ కార్లు అవసరమైనన్ని అందుబాటులో లేవు. ఈ నేపథ్యంలో ఆ ప్రాం తంలో ఆకర్షణీయమైన 'త్రిశూల్' ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తే అటు వైపు కూడా సందర్శకుల సంఖ్యను పెంచవచ్చునని అధికారులు భావించారు. ఇటీవల ప్రారంభించిన గ్లాస్ బ్రిడ్జికి ఊహించని ఆదరణ లభిస్తోంది. ఎక్కువ మంది సెల్ఫీలు, ఫొటోలు తీసుకోవ డానికే అక్కడికి వస్తున్నారు. త్రిశూల్ ప్రాజెక్టు కూడా ఆ విధంగానే అందరినీ ఆకర్షించాలనే ఉద్దేశంతో దానికి మరిన్ని మెరుగులు దిద్ది వ్యయం పెంచారు. పుణేలో 25 అడుగుల ఎత్తు, 20 అడు గుల వెడల్పుతో దీనిని తయారు చేయించారు. అక్కడి నుంచి విడి భాగాలు తీసుకువచ్చి, క్రేన్ సాయంతో అమరుస్తున్నారు. సోమ వారం ఈ పనులు ప్రారంభమయ్యాయి. దీని చుట్టూ సందర్శకులు కూర్చొనేలా వేదిక నిర్మిస్తారు. రాత్రిపూట నగరంలో ఎక్కడి నుంచి చూసినా దేదీప్యమానంగా కనిపించేలా ఎల్ఈడీ లైట్లు కూడా పెట్టనున్నారు.

**తుఫాన్ గాలులకు తట్టుకునేలా నిర్మాణం**

**ప్రణవ్ గోపాల్, చైర్మన్, వీఎంఆర్‌డీఏ**

హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు కైలాసగిరికి బాగా నష్టం జరిగింది. ఆ స్థాయిలో తుఫాన్ గాలులు వచ్చినా తట్టుకునేలా బలంగా త్రిశూల్ నిర్మిస్తున్నాం. దీనిని ఉగాది నాటికి పర్యాటకు లకు అందుబాటులోకి తీసుకువస్తాం. ఇది విశాఖ వచ్చే పర్యాట కులకు అదనపు ఆకర్షణగా నిలుస్తుంది.



# వెలిగొండపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- **పూర్తికాకుండానే అంకితంతో జగన్‌రెడ్డి మోసం**
- **నేడు పటిష్టంగా ఫీడర్ కాలువ కాంక్రీట్ వాల్**
- **నాటి తప్పిదాలను సరిచేస్తూ చకచకా పనులు**
- **రూ.456 కోట్లతో ఫీడర్ కాలువ లైనింగ్ పనులు**
- **నేడు శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు**

అమరావతి(చైతన్యరథం): ఉమ్మడి ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాల ప్రజలకు ఇటు సాగు, అటు తాగునీటిని అందించాలన్న సంకల్పంతో వెలిగొండ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు పనులు పూర్తికాకుండానే అయిపోయినట్లు గత వైసీపీ ప్రభుత్వం జాతికి అంకితం చేసి ప్రజలను మోసం చేసింది. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తరువాత అసంపూర్తిగా ఉన్న రెండో టన్నెల్ లోపల లైనింగ్ ప్రారంభించింది. ప్రతిరోజూ దాదాపు 200 మంది కూలీలు ఈ పనులను చేస్తున్నారు. లోపల 11 కి.మీ వద్ద టన్నెల్ బోరింగ్ యంత్రం (టీబీఎం) నిలిచిపోయి ఉంది. దాని తొలగింపు విషయం కోర్టు పరిధిలో ఉండటంతో మొదటి సొరం గం నుంచి రెండో సొరంగం లోపలికి దాదాపు 6 చోట్ల రంధ్రాలు వేసి పనులకు అవసరమైన సామగ్రిని తరలిస్తూ కష్టసాధ్యమైన పనులను పూర్తి చేసేందుకు కూలీలు శ్రమిస్తున్నారు.

**18 నెలల్లోనే ఎంతో పురోగతి**

ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే పనుల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది. టన్నెల్-2లో దాదాపు 7 కి.మీ



లైనింగ్ పనులు పెండింగ్‌లో ఉంటే అందులో 18 నెలల్లోనే 3.2 కి.మీ పూర్తి చేశారు. దాదాపు రూ.428 కోట్లను ఈ కొద్ది కాలంలో వెచ్చించారు. టన్నెల్ లోపల ప్రతిరోజూ కూలీలతో 16 మీటర్ల లైనింగ్ పనులు జరుగుతున్నాయి. మరో 360 మీటర్ల ఎర్త్ వర్క్ మిగిలి ఉంది. అది కూడా త్వరలో పూర్తికానుంది. ఇవి కాకుండా పునరావాస కాలనీల్లోని 7 గ్రామాల్లో 630 కుటుంబా లకు రూ.80 కోట్ల పరిహారం కూడా మంజూరు చేశారు. ఇవి త్వరలోనే వారి ఖాతాల్లో జమ కాను న్నాయి. ఫీడర్ కాలువకు టెండర్లు ఖరా రైన వెంటనే ఎలాంటి జాప్యం లేకుండా పనులను ప్రారంభించారు. రోజుకు 1,000 క్యూబిక్ మీటర్ల చొప్పున కాంక్రీట్ పనులు జరుగుతున్నాయి. లైనింగ్ పనులకు కూడా అన్ని ఏర్పాట్లు చేశారు. ఇలా అటు టన్నె ల్, ఇటు కాలువ పనులు శరవేగంగా చేప ట్టి ఈ ఏడాది వెలిగొండ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తోంది.

**గతంలో తూతూమంత్రంగా ఫీడర్ కాలువ పనులు**

గత వైసీపీ ప్రభుత్వం ఫీడర్ కాలువ పనులను తూతూ మంత్రంగా చేసి దులుపుకుంది. దాదాపు 22 కి.మీ పొడవున కాలువ తవ్వి వదిలేయడం తప్ప చేసిందేమీ లేదు. వెలిగొండ నీటిని ఈ కాలువ ద్వారా రిజర్వాయర్‌ల కు చేర్చాలి. అంటే నీరు వదిలినప్పుడు ఆ ప్రవాహానికి కాలువ కట్టలు తట్టుకునేలా దృఢం గా ఉండాలి. ఈ విషయాన్ని నిపుణుల కమిటీ చెప్పినప్పటికీ పెడచెవిన పెట్టారు. ఫలితంగా గతంలో వర్షాలు, తుఫాన్‌లు వచ్చినప్పుడు ఫీడర్ కాలువ పలుచోట్ల కోతకు గురై గండ్లు పడ్డాయి.

**పటిష్టతకు రిటైనింగ్ వాల్ పనులు**

ప్రజాప్రభుత్వం ఫీడర్ కాలువ లైనింగ్ పనులు, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.456 కోట్లు మంజూరు చేసింది. ఆ వెంటనే టెండర్ల ప్రక్రియను పూర్తి చేసింది. ఈ పనులకు సీఎం చంద్రబా బు బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే 5.6 కి.మీ పొడవున రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రారంభించారు. రోజుకు 1,500 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేస్తున్నారు. నిర్దేశించిన గడువు 6 నెలల్లో ఈ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందు కెళుతున్నారు. రిటైనింగ్ వాల్ కోసం దాదాపు 20 అడుగుల లోతు పునాది నుంచి కాంక్రీట్ గోడను కడుతున్నారు. ఇవన్నీ చూసిన ప్రజలు పునాది స్థాయి నుంచి చేయాల్సిన కొన్ని పనులు పెండిం గ్‌లో ఉండగానే గత ప్రభుత్వం ప్రాజెక్టును జాతికి అంకితం చేసి మోసం చేసిందని గుర్తించారు. ప్రజా ప్రభుత్వం వెలిగొండను తప్పక పూర్తిచేస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# వైఎస్ హయాం నుంచే తిరుమలపై కుట్రలు

- **టీటీడీని వైఎస్సార్ ప్రైవేట్ కంపెనీగా మార్చారు**
- **కల్తీ నెయ్యి అసలు దోషులెవరో బయటపెట్టాలి**
- **అసెంబ్లీ చర్చలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**

అమరావతి(చైతన్యరథం): వైఎస్ హయాం నుంచే తిరుమలపై కుట్రలు జరిగాయని అసెంబ్లీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. కల్తీ నెయ్యిపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. కల్తీ నెయ్యి వెనుక ఆ బ్యాక్ బోన్, డాన్ ఎవరనేది ఏకసభ్య కమిషన్ తేల్చాలని శ్రీవారి భక్తులందరూ కోరుకుంటున్నారు. 2005 వరకు ప్రపంచంలోనే అత్యధిక భక్తులు సందర్శించే క్షేత్రంగా వాటికన్ సిటీ ఉండేది. ఆ తర్వాత ప్రపం చంలోనే తిరుమల పుణ్యక్షేత్రం అగ్రస్థానంలో నిలుస్తోంది. అలాంటి తిరుమల పవిత్రతను వైఎస్, జగన్‌రెడ్డి హయాంలో దెబ్బతీస్తూ వచ్చారని వ్యాఖ్యానించారు. వారి ఎమ్మెల్యేలు, స్థాని కంగా ఉండే కొందరు వ్యక్తులు తిరుమలను



వైఎస్సార్ టీటీడీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చారని మండిపడ్డారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారు..ఇది క్షమించరాని నేరం. రాజశేఖర్ రెడ్డి సీఎం అయిన 2004లోనే టీటీడీపై స్పెసిఫైడ్ అథారిటీ తెచ్చారు. టీటీడీ పాలకమండలి, దేవాదాయ శాఖ, సీఎం, మంత్రులు ఉండగానే ఆ స్పెసిఫైడ్ అథారిటీ ఎందుకు? భక్తులు, హిందూ సంఘాలు ఆందోళనకు దిగడంతో ఆ ఆలోచనను ఉపసంహరించుకున్నారు. మొదట ఆలయ పరిధి కేవలం 27.5 చదరపు కిలోమీటర్లు అంటూ 2005 సెప్టెంబర్ 16న పంచాయతీరాజ్ శాఖ ద్వారా జీఓ నెం 338 తెచ్చారు. భక్తులు, పీఠాధిపతులు, సాధువులు తిరగబడటంతో ఆ నిర్ణయాన్ని కూడా వెనక్కి తీసుకున్నారని గుర్తుచేశారు. 1996లో హైకోర్టు ఒక తీర్పు ఇచ్చివుందని, దాని ప్రకారం వెనక్కి తీసుకుంటున్నామని సెలవిచ్చారు. ఆ తర్వాత జీఓ 746 జారీ చేస్తూ 322.68 చదరపు కిలోమీటర్ల పరిధి శ్రీనివాసుడికే చెందుతుందని 2007లో ప్రకటిం చారు. ఈ దుర్మార్గాలన్నీ 2004లో వైఎస్ హయాంలోనే ప్రారంభ మయ్యాయి. ఆ తర్వాత ఆయన కుమారుడు సీఎంగా ఉండగా కల్తీ మద్యంలో డబ్బు కోసం 30 వేల మంది ప్రాణాలు తీసే పరిస్థితి తెచ్చారు. వీటన్నింటికి కారణమెవరు..ఆ డాన్ ఎవరు..బిగ్ బాస్ ఎవరో..అందరికీ తెలిసిన విషయమే. కల్తీ నెయ్యిలో ఆయనకు సంబంధం లేకుండానే వారి మనుషులు, అక్కడుండే రెడ్లు భాగ స్వాములయ్యారా అని ప్రశ్నించారు. కల్తీ నెయ్యి కేసులో అసలు దోషులెవరో తేలాలి..ఏకసభ్య కమిషన్ ఆ బాధ్యత నెరవేర్చాలని ప్రపంచంలోని శ్రీవారి భక్తులందరూ కోరుకుంటున్నారని తెలిపారు.

# ఆ గుండె ఆగిపోలేదు..

- **మంత్రి చొరవతో హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్**
- **ముందుకొచ్చిన యువకుడి కుటుంబం**
- **శస్త్రచికిత్స విజయవంతంతో ప్రాణదానం**



ధర్మవరం (చైతన్యరథం): వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో ఓ యువకుడు ప్రాణాపాయం నుంచి బయట పడ్డారు. కదిరి పట్టణానికి చెంది చరణ్‌కుమార్ అనే యువకుడు గుండె సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యులు అతడికి అత్య వసరంగా హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలని చెప్పడంతో కుటుం బసభ్యులు ధర్మవరంలోని మంత్రి సత్యకుమార్ కార్యాలయాన్ని సంప్రదించారు. విషయం మంత్రి దృష్టికి చేరగానే ఆయన తక్షణ మే స్పందించి రోగిని మెరుగైన చికిత్స కోసం బెంగళూరులోని వైదేహి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్‌కు రెఫర్ చేయాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. అక్కడి వైద్యులతో స్వయంగా మాట్లాడి రోగికి అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. వైదేహి ఆసుపత్రి వైద్య బృందం సమగ్ర పరీక్షలు నిర్వహించింది. బ్రెయిన్ డెడ్‌గా ఉన్న 27 సంవత్సరాల యువకుడి కుటుంబం అవయవదానం చేయడా నికి ముందుకురావడంతో గుండె మార్పిడి చేయడానికి అవకాశం ఏర్పడింది. అనంతరం హృదయ శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ దుర్గాప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గుండె మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు. దీంతో కుటుంబ సభ్యు లు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా జరుగుతున్న అభివృద్ధిని చూసే ఓర్వలేకే వైసీపీ నేతలు విషం చిమ్ముతున్నారని పలువురు కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఓ ప్రధాన పత్రికలో ప్రజా ప్రభుత్వంపై అలాగే స్థానిక శాసనసభ్యులు వస్తున్న ప్రచారంపై నిరసన చేపట్టారు. ప్రధాన సెంటర్‌లో ఆ దినపత్రికలను చించి నినాదాలు చేసి ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా జరుగుతున్న అభివృద్ధిని చూసే ఓర్వలేకే వైసీపీ నేతలు విషం చిమ్ముతున్నారని పలువురు కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఓ ప్రధాన పత్రికలో ప్రజా ప్రభుత్వంపై అలాగే స్థానిక శాసనసభ్యులు వస్తున్న ప్రచారంపై నిరసన చేపట్టారు. ప్రధాన సెంటర్‌లో ఆ దినపత్రికలను చించి నినాదాలు చేసి ర్యాలీ నిర్వహించారు.



శాసనసభ, శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలలో పాల్గొన్న శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు



## పర్యాటక కేంద్రం కైలాసగిరి రక్షణ కవచంగా త్రిశూలం



విశాఖపట్టణం (చైతన్యరథం): ప్రసిద్ధి పర్యాటక కేంద్రం కైలాసగిరిపై పరమ శివుడి ఆయుధమైన త్రిశూలాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దానికి ఢమరుకం కూడా పెడుతున్నారు. సుమారు రూ.1.55 కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టును శివరాత్రి నాటికి ప్రారంభించాలని భావించారు. అయితే యథా ప్రకారం అన్ని ప్రాజెక్టుల్లాగే ఇది కూడా ఆలస్యమైంది. ఇంజనీరింగ్ అధికారుల్లో 80 శాతం మంది మాస్టర్‌ప్లాన్ రహదారుల నిర్మాణంలో నిమగ్నం కావడంతో ఈ పనులు ముందుకుసాగలేదు. దాంతో వ్యయం కూడా పెరిగింది. కైలాసగిరిపై ఆ చివరన తెలుగు మ్యూజియం ఉంది. దూరంగా ఉండడంతో ఎవరూ అక్కడి వరకు వెళ్లడం లేదు. సర్క్యులర్ రైలు కూడా నిలిచిపోయింది. బ్యాటరీ కార్లు అవసరమైనన్ని అందుబాటులో లేవు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఆకర్షణీయమైన 'త్రిశూల్' ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తే అటు వైపు కూడా సందర్శకుల సంఖ్యను పెంచవచ్చునని అధికారులు భావించారు. ఇటీవల ప్రారంభించిన గ్లాస్ బ్రిడ్జికి ఊహించని ఆదరణ లభిస్తోంది. ఎక్కువ మంది సెల్ఫీలు, ఫొటోలు తీసుకోవడానికే అక్కడికి వస్తున్నారు. త్రిశూల్ ప్రాజెక్టు కూడా ఆ విధంగానే అందరినీ ఆకర్షించాలనే ఉద్దేశంతో దానికి మరిన్ని మెరుగులు దిద్ది వ్యయం పెంచారు. పుణేలో 25 అడుగుల ఎత్తు, 20 అడుగుల వెడల్పుతో దీనిని తయారు చేయించారు. అక్కడి నుంచి విడి భాగాలు తీసుకువచ్చి, క్రేన్ సాయంతో అమరుస్తున్నారు. సోమవారం ఈ పనులు ప్రారంభమయ్యాయి. దీని చుట్టూ సందర్శకులు కూర్చొనేలా వేదిక నిర్మిస్తారు. రాత్రిపూట నగరంలో ఎక్కడి నుంచి చూసినా దేదీప్యమానంగా కనిపించేలా ఎల్‌ఈడీ లైట్లు కూడా పెట్టనున్నారు.

# నాడు వైసీపీ ఏలుబడిలో నిర్లక్ష్యం.. నేడు కూటమి పాలనలో సమస్యకు పరిష్కారం

## వచ్చే విద్యా సంవత్సరం నుంచి సొంత భవనాల్లో తరగతులు
## శరవేగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భవనాల నిర్మాణం

మాడుగుల (చైతన్యరథం): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎట్టకేలకు పద్దెనిమిది ఏళ్ల తరువాత సొంత గూడు ఒనగూరుతోంది. సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో కోటి రూపాయల పైచిలుకు వ్యయంతో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ ఏడాది జూన్ నాటికి పనులన్నీ పూర్తిచేసి, వచ్చే విద్యా సంవత్సరం నుంచి సొంత భవనాల్లో డిగ్రీ తరగతులు నిర్వహించేలా అధికారులు కృషి చేస్తున్నారు. మాడుగులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2008లో మంజూరైంది. అప్పట్లో స్థలాన్ని ఎంపిక చేయకపోవడం, నిధులు విడుదల కాకపోవడతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల్లో తాత్కాలికంగా తరగతులను ప్రారంభించారు. సైన్స్, ఆర్ట్స్ గ్రూపులు వుండేవి. వసతి చాలకపోవడంతో ఉదయం ఉదయం 7.30 నుంచి 12.30 గంటల వరకు జూనియర్ కళాశాల, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు డిగ్రీ కళాశాల తరగతులను నిర్వహించడం మొదలుపెట్టారు. దీంతో తరగతుల వేళలు తగ్గడం, సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం వంటివి లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సైన్స్ ల్యాబ్ ప్రాక్టికల్స్ కోసం చోడవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లి రావాల్సి వచ్చేంది. దీంతో పలువురు విద్యార్థులు ఇక్కడ చేరకుండగా, చోడవరం కళాశాలలో చేరడం మొదలుపెట్టారు. ఫలితంగా విద్యార్థుల సంఖ్య ఊహించినంతగా పెరగలేదు. సొంత భవనాల నిర్మాణంతోనే ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని విద్యార్థులు, అధ్యాపకులు పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అయితే సరైన స్థలం లభించకపోవడంతో సొంతూ గూడు ఒనగూరలేదు. ఇదే సమయంలో జూనియర్ కళాశాల యాజమాన్యం నుంచి ఒత్తిళ్లు వచ్చాయి. ఇంటర్ తరగతులను పూర్తిస్థాయిలో నిర్వహించడానికి డిగ్రీ కళాశాలను వేరేచోటుకు తరలించాలని స్పష్టం చేశారు. దీంతో 2023 జూన్ నెలలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణానికి ఆనుకొని ఖాళీగా వున్న బాలికల వసతిగృహం భవనంలోకి డిగ్రీ కళాశాలను తరలించారు. ఇక్కడ మొత్తం 12 గదులు వుండడంతో పూర్తిస్థాయిలో తరగతుల నిర్వహణకు వీలుకలిగింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో బీఎస్సీ మ్యాథ్స్, కంప్యూటర్స్, బోటనీ, జువాలజీ, బీఏ హిస్టరీ, పాలిటిక్స్, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ గ్రూపులు ఉన్నాయి. సుమారు 200 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రిన్సిపాల్‌తో కలిపి 12 మంది అధ్యాపకులు ఉన్నారు. రెండుపూటలా తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే ఎప్పటికైనా బాలికల వసతిగృహ భవనాన్ని ఖాళీ చేయాల్సి వస్తుందన్న ఉద్దేశంతో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కళాశాలకు సొంత భవనాల కోసం స్థలం, నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సర్వే నంబరు 261లో 3.46 ఎకరాలు, సర్వే నంబరు 262లో ఒక ఎకరాల 54 సెంట్లు.. మొత్తం ఐదు ఎకరాలను కేటాయించేలా కృషి చేశారు. భవనాలకు నిధుల కోసం కలెక్టర్ విజయకృష్ణన్‌తో మాట్లాడారు. గత ఏడాది ఆగస్టులో జిల్లా అ?భివృద్ధి నిధుల్లో నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ దృష్టికి కూడా తీసుకెళ్లడంతో ఆయన ఎంపీ నిధులు కోటి రూపాయిలు మంజూరు చేశారు. మొత్తం కోటి పది లక్షల రూపాయలతో సమగ్ర శిక్ష అధికారులు టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్‌తో భవన నిర్మాణ పనులు ప్రారంభింపజేశారు. , సర్వే నంబరు 262లోని స్థలంలో రెండు అంతస్థులతో భవనం నిర్మిస్తున్నారు. ఇందులో మొత్తం ఎనిమిది గదులు వుంటాయి. రెండో అంతస్థు శ్లాబ్ పనులు జరుగుతున్నాయి. ఈ భవనం పక్కనే ప్రిన్సిపాల్‌కు, ఆఫీసు కోసం చిన్నపాటి భవనం నిర్మిస్తున్నారు. ప్రహరీ గోడ, మరుగుదొడ్లు నిర్మిస్తారు. ఈ పనులన్నీ జూన్ చివరినాటికి పూర్తవుతాయని, జూలై ఒకటో తేదీ నుంచి కొత్త భవనంలో డిగ్రీ తరగతులు నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ శాస్త్రి తెలిపారు. ఇంకా ల్యాబ్‌లు, గ్రంథాలయం, విద్యార్థులకు డైనింగ్ హాలు, అధ్యాపకులకు స్టాఫ్ రూమ్ వంటివి నిర్మించాల్సి వుందని, నిధుల కోసం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.



# కల్తీపాల మృతుల కుటుంబాలకు పరిహారం పంపిణీ

## ఇంటింటికీ వెళ్లి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి, కలెక్టర్ కీర్తి



రాజమహేంద్రవరం(చైతన్యరథం): పాల కల్తీ కారణంగా మృతి చెందిన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రకటించిన నష్ట పరిహారం చెక్కులు ముగ్గురికి ఒక్కొక్కరికీ రూ. 10,00,000 చొప్పున రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, కలెక్టర్ కీర్తి చేకూరి కూటమి నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఆర్టీవో కార్యాలయం ఎదురుగా ఉన్న ఆనాల ఎన్క్లేవ్‌లోని తాడి కృష్ణవేణి, తాడి రమణిలకు సంబంధించిన రూ. 20,00,000 లక్షల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు, అలాగే లాలా చెరువు గ్లో గార్డెన్ సమీపంలోని మృతుడు నీలా శేషగిరిరావుకు చెందిన రూ. 10,00,000 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, కలెక్టర్ కీర్తి చేకూరి అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రకటించిన విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా విడుదల చేశారని తెలిపారు. అలాగే హాస్పిటళ్లలో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని ఖర్చులు భరిస్తుందన్నారు. ఇప్పటికే పెట్టిన డబ్బులు తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. కూటమి నాయకులు తదితరులు వారి వెంట ఉన్నారు.





దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను పలు ఆహ్వాన పత్రికలను అందించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# పరుచుకున్న పచ్చదనం

ఏలూరు(చైతన్యరథం): ఏలూరులోని సీఆర్ఆర్ రెడ్డి కళాశాల, వట్లూరు, మినీ బైపాస్, పోస్టల్ కాలనీ మధ్య రోడ్డుకు ఇరువైపులా భారీ వృక్షాలు కనువిందు చేస్తున్నాయి. సుందర ప్రకృతి దృశ్యంతో మది పులకించిపోతున్నది. మనం ప్రయాణించే రహదారిలో ఓ చెట్టు నీడ రాగానే పచ్చదనం తగిలి హాయిగా అనిపిస్తుంటుంది. అనేక చెట్లు రహదారికి ఇరువైపులా పచ్చని పందిరేసి చల్లటి నీడనిస్తే ఇంకేముంది అప్పటి వరకు పడిన ప్రయాణ బడలిక కాస్త ఇట్టే ఎగిరిపోతుంది. రోడ్డు ఎక్కితే చాలు ఒకటే దుమ్ము, దూళి, ఎందుకొచ్చాం రా బాబు రోడ్డుపైకి అనుకునేలోనే మనం ప్రయాణించే రహదారిలో ఓ చెట్టు నీడ రాగానే పచ్చదనం తగిలి హాయిగా అనిపిస్తుం టుంది. ఏలూరు సీఆర్‌రెడ్డి కళాశాల రోడ్డు డివైడర్‌కు ఇరువైపులా పచ్చని పందిరిలా అల్లుకున్న చెట్లు కొమ్మలు, పోస్టల్ కాలనీ బైపాస్ రహదారికి ఇరువైపులా ఎత్తైన చెట్లు కనువిందు చేస్తున్నాయి. ఏపుగా పెరిగిన కొమ్మలతో రహదారి మొత్తం పచ్చని పందిరి వేసినట్లు ఆహ్లాదాన్ని ఇస్తున్నాయి. మంచి నీడనిస్తున్నాయి. శిశిర ఋతువు ఆ చెట్లకు మరింత శోభను ఇచ్చాయి. వాహన చోదకులు అక్కడికి రాగానే ఓ మధురాను భూతి ని పొందేలా చేస్తున్నాయి. ఇక్కడి రహదారిని పందిరిలా అల్లుకున్న చెట్లు ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తుంటాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. రోడ్లు వెంబడి ఇలా మొక్కలు పెరిగితే మన ఊరు మంచి పర్యాటక ప్రాంతంగా భాసిల్లుతుందని ఇలాంటి దృశ్యాలు ప్రతి రోడ్డుకు ఇరువైపులా కనిపించాలని కృషి చేయాల్సిన బాధ్యత సమాజంలోని అన్ని వర్గాలపై ఉంది.





# అభివృద్ధి, సంక్షేమ పాలనే కూటమి ఎజెండా

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి

దెందులూరు (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కూటమి పాలనకు ఎజెండా అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. జనసేన సీనియర్ నాయకులు, గన్నవరం నియోజకవర్గ జనసేన కన్వీనర్ చలమల శెట్టి రమేష్ బాబు జన్మదినోత్సవ సందర్భంగా పెదపాడు మండలం అప్పన్న వీడులోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు చలమల శెట్టి రమేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఆశయాల కోసం ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే చలమలశెట్టి రమేష్ బాబు అన్ని రంగాల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఆపన్నులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

## ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు (చైతన్యరథం): ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో తోడ్పాటునిస్తుందని శాసనసభ్యుడు బోడె ప్రసాద్ అన్నారు. పెనమలూరు నియోజకవర్గం, ఉయ్యూరు మండలం ఉయ్యూరు గ్రామానికి చెందిన ఆరేపల్లి నవీన్ తల్లిదండ్రులు కోల్పోవడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ఐదు లక్షల చెక్కును రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కృష్ణా జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి అందజేశారు. నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయ నిధులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గానికి 13 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కృషి అభినందనీయమని గురుమూర్తి అన్నారు.



# మండలానికో పశువైద్యశాల ఏర్పాటు చేయాలి

## చెక్‌పోస్టులతోనే పశు అక్రమ రవాణాకు అడ్డుకట్ట: ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పశుసంవర్ధక శాఖ పనితీరు పశువుల సంరక్షణపై సుదీర్ఘంగా మాట్లాడారు. రాష్ట్రంలో వెటర్నరీ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతో ఉందని, బ్రిటిష్ కాలంలో బాగున్న ఈ వ్యవస్థ కాలక్రమేణా ప్రాధాన్యతలు మారి బలహీనపడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పశువైద్యశాలల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, కేవలం గోపాల మిత్రలు, పారామెడికల్ టీమ్‌లతోనే వ్యవస్థ నడుస్తోందని పేర్కొన్నారు. ప్రతి మండలానికి ఒక పశు వైద్యశాలను ఏర్పాటు చేసి, తగినంత మంది డాక్టర్లను నియమించకపోతే భవిష్యత్తులో పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా గన్నవరం ఎయిర్‌పోర్ట్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ భవన ప్రహరీ పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, విదేశీ ప్రతినిధులు వచ్చినప్పుడు అది మన రాష్ట్ర పరువు తీసేలా ఉందని విమర్శించారు. గత సమావేశాల్లో మంత్రి హామీ ఇచ్చినట్లుగా, వెంటనే నిధులు కేటాయించి ఆ ఆసుపత్రిని ఆధునీకరించాలని కోరారు. 2019-24 మధ్య కాలంలో పశుసంవర్ధక శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. ఆ సమయంలో స్థానిక నేతలు, కొందరు అధికారులు మరియు పోలీసుల అండతో ఒంగోలు గిత్తలు, ఆవులను అక్రమంగా కలకత్తా మీదుగా బంగ్లాదేశ్‌కు తరలించారని ఆరోపించారు. లక్షలాది రూపాయల విలువైన పశువులను తక్కువ ధరకే కొనుగోలు చేసి అక్రమ రవాణాకు పాల్పడ్డారని, దీనివల్ల రాష్ట్రంలో పశు సంపద తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వెంటనే చెక్ పోస్టులను బలోపేతం చేసి, పశువుల అక్రమ రవాణాను అరికట్టాలని, వెటర్నరీ వ్యవస్థకు పూర్వవైభవం తీసుకురావాలని యార్లగడ్డ వెంకట్రావు సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.



# ప్రాధాన్యతాక్రమంలో రోడ్డు నిర్మాణ పనులు

## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు (చైతన్యరథం): ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం స్థానిక తాడిగడప మున్సిపాలిటీ యనమలకుదురు గ్రామంలో ఆయన పర్యటించారు. ఆదివారం లిబ్రా కాలనీ, వెలగపూడి రామకోటయ్యకాలనీలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు స్థానిక ప్రజలు, మహిళలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిలో భాగంగా మంగళవారం నీలం సంజీవ్ రోడ్డును స్థానిక అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాన పనులు ప్రారంభించడానికి అవసరమయ్యే నిధుల కేటాయింపునకు కౌన్సిల్‌లో ప్రవేశపెట్టి త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణ పనులకు టెండర్లు వచ్చేలా ప్రయత్నం చేస్తానని స్థానికులకు హామి ఇచ్చారు. ముప్పవరపు రామయ్య, జానకమ్మ వీధుల రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా టెండర్లు ఆహ్వానించామని, నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# టీడీపీ అనుబంధ సంఘాల్లో యువతకు ప్రాధాన్యం: వీరంకి

విజయవాడ (చైతన్యరథం): జిల్లా అనుబంధ సంఘాలలో ప్రతి కులంలో యువతకు ప్రాధాన్యతిస్తూ సంఘాలను ఏర్పాటు చేయాలని కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కృష్ణా జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో జిల్లా అధ్యక్షులు వీరంకి గురుమూర్తి సమావేశం నిర్వహించారు. జిల్లా అనుబంధ సంఘాలను రెండు రోజుల్లో పూర్తి చేయాలి, 14 అనుబంధ సంఘాలలో ప్రతి సంఘములో కులాల వారీగా యువత ప్రాతినిధ్యం వహించే విధంగా చూసుకోవాలని అధ్యక్షులు సూచించారు, మూడు రోజుల్లో సంఘాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో యువతను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బోడె ప్రసాద్, పామర్రు ఎమ్మెల్యే రాజా, పెడన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడ నగరాభివృద్ధికి బృహత్తర ప్రణాళిక

## సమీక్ష సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ వెల్లడి

విజయవాడ (చైతన్యరథం): నగర అభివృద్ధే లక్ష్యంగా సాంస్కృతిక పునరుజ్జీవన గని విజయవాడ నగరాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఇందుకోసం స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం, డ్రింకింగ్ వాటర్ పనులతో పాటు నగర సుందరీకరణకు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) తయారైందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. గ్రేటర్ విజయవాడ కాకముందే నగరంలోని సమస్యలను ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, సుజనా చౌదరిలతో కలిసి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) నగరాభివృద్ధిపై కమిషనర్ ధ్యానచంద్ర ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, కార్పొరేటర్ చంటి తదితరులు కూడా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ రానున్న వర్షాకాలం దృష్ట్యా, నగరంలో వర్షపు నీరు రోడ్డుపైన నిల్వ ఉండకుండా స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు విజయవాడ నగర పాలక సంస్థ తయారుచేసిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సమీక్షించారు.

అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం పంట కాలువ డ్రైన్ 2.5 మీటర్లు ఉండగా ప్రస్తుత డీపీఆర్ ప్రకారం 8 మీటర్లకు వెడల్పు పెంచడం వల్ల వర్షపు నీరు నగరంలో నిలవ ఉండకుండా ప్రవహించేటట్టు చర్యలు తీసుకున్నామన్నారు. నగరంలో వర్షపు నీటి డ్రైన్‌ల నిర్మాణం ఎక్కడైతే అసంపూర్తిగా ఉన్నాయో వాటిని పూర్తి చేసేటట్టుగా, ముఖ్యంగా కొండ ప్రాంతాలలో వర్షపునీటి నిలువల సమస్య లేకుండా ఈ డ్రైన్లు నిర్మించే విధంగా డీపీఆర్ తయారు చేశామని అన్నారు. అమరావతి ప్రాంతానికి అనుబంధంగా ఉన్న విజయవాడ నగర అభివృద్ధికి ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. గత సంవత్సరం నుంచే స్ట్రామ్ వాటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరాకు సంబంధించి డీపీఆర్ సిద్ధం చేయాలని సూచించినట్లు తెలిపారు. గత పాలక మండలి డిపిఆర్ సిద్ధం చేయటానికి కూడా సుముఖత వ్యక్తం చేయకపోవటంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో డీపీఆర్ పూర్తి చేయించినట్లు తెలిపారు. గతంలో ఎల్ అండ్ టీ సంస్థ చేపట్టిన డ్రైనేజ్ వ్యవస్థ, స్ట్రాంమ్ వాటర్ పనుల్లో ఉన్న లోపాలను గుర్తించామని, వాటిని సరిదిద్దుతూ ఎక్కడా సమస్యలు లేకుండా సమగ్ర డీపీఆర్ రూపొందిస్తున్నామని వివరించారు. నగరంలో నేషనల్ హైవేలో, పలు ప్రాంతాల్లో రాబోయే ఆర్.ఓ.బీలు (=ాదీలు), ఆర్‌యూబీల నిర్మాణానికి సంబంధించిన పనుల్లో రైల్వే, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సమన్వయం చేసుకునే దిశగా ప్రత్యేకంగా సమావేశం నిర్వహించే అంశంపై చర్చించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు నగరంలోని మూడు ప్రధాన కాలువలను అందంగా తీర్చిదిద్దే ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువల్లో కలిసే ప్రాంతాల్లో మినీ ఎస్‌టీపీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. గ్రేటర్ విజయవాడను దృష్టిలో ఉంచుకుని నగరంలో చిన్నచిన్న సమస్యల పరిష్కారం నుంచి భారీ మౌలిక సదుపాయాల వరకు అన్ని అంశాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, సుజనా చౌదరి లతో కలిసి కృషి చేస్తున్నామని చెప్పారు. ఇందుకు సంబంధించి ఎమ్మెల్యేలతో మరోసారి సమీక్ష నిర్వహించి పూర్తి ప్రణాళికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు. నగరానికి ప్రభుత్వం నుంచి తగిన గ్రాంట్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. "విజయవాడ అభివృద్ధే మా లక్ష్యం. నగరాన్ని గ్రీన్ అండ్ క్లీన్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటాం. మౌలిక వసతులు, కాలువల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తాం" అని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 51వ డివిజన్ అధ్యక్షులు కుంచం దుర్గారావు , క్లస్టర్ ఇన్చార్జ్ దీటి ప్రభుదాస్, 49వ డివిజన్ ప్రధాన కార్యదర్శి దీపంగి మధు, టీడీపీ నాయకులు సరుగుపల్లి రమేష్, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) పి.సత్యకుమారి, సూపర్ ఇండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె శ్రీనివాస్ ఏ శ్రీనివాసరెడ్డి జి సామ్రాజ్యం సురేఖతో పాటు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## వెలుగొండ ప్రాజెక్ట్ వద్ద పరిశీలించిన జిల్లా అధికారులు



మార్కాపురం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వెలుగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్ పనులకు శంకుస్థాపనకు విచ్చేయనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేసింది. వెలిగొండ ప్రాజెక్ట్ వద్ద హెలిప్యాడ్, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వంటి ప్రతి అంశాన్ని జిల్లా అధికారులు సమగ్రంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మొత్తం అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ ఎటువంటి లోపాలు లేకుండా పర్యటన విజయవంతం చేయాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్సన్ బాబు స్వయంగా పరిశీలించారు. అధికారులు పార్టీ నాయకులతో సమన్వయం చేస్తూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావాలని కృషి చేశారు.





## నాడు తూతూ మంత్రం ... నేడు సంపూర్ణ సాక్షాత్కారం!

### సీఎం చంద్రబాబు చేతుల మీదుగా వెలుగొండ పనులు ప్రారంభం



మార్కాపురం(చైతన్యరథం): ఉమ్మడి ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాల ప్రజలకు ఇటు సాగు, అటు తాగునీటిని అందించాలన్న సంక ల్పంతో వెలిగొండ ప్రాజెక్టును చేపట్టారు. ఈ ప్రాజెక్టు పనులు పూర్తికాకుండానే అయిపోయినట్లు గత వైసీపీ ప్రభుత్వం జాతికి అంకితం చేసి ప్రజలను మోసం చేసింది. కానీ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అసంపూర్తిగా ఉన్న రెండో టన్నెల్ లోపల లైనింగ్ ప్రారంభించింది. ప్రతిరోజూ దాదాపు 200 మంది కూలీలు ఈ పనులను చేస్తున్నారు. లోపల 11 కి.మీ వద్ద టన్నెల్ బోరింగ్ యంత్రం (టీబీఎం) నిలిచిపోయి ఉంది. దాని తొలగింపు విషయం కోర్టు పరిధిలో ఉండటంతో మొదటి సొరంగం నుంచి రెండో సొరంగం లోపలికి దాదాపు 6 చోట్ల రంధ్రాలు వేసి పనులకు అవసరమైన సామగ్రిని తరలిస్తూ కష్టసాధ్యమైన పనులను పూర్తి చేసేందుకు కూలీలు శ్రమిస్తున్నారు.

#### 18 నెలల్లోనే ఎంతో పురోగతి

ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే పనుల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది. టన్నెల్-2లో దాదాపు 7 కి.మీ లైనింగ్ పనులు పెండింగ్‌లో ఉంటే అందులో 18 నెలల్లోనే 3.2 కి.మీ పూర్తి చేశారు. దాదాపు రూ.428 కోట్లను ఈ కొద్ది కాలంలో వెచ్చించారు. టన్నెల్ లోపల ప్రతిరోజూ కూలీలతో 16 మీటర్ల లైనింగ్ పనులు జరుగుతున్నాయి. మరో 360 మీటర్ల ఎర్త్ వర్క్ మిగిలి ఉంది. అది కూడా త్వరలో పూర్తికానుంది. ఇవికాకుండా పునరావాస కాలనీల్లోని 7 గ్రామాల్లో 630 కుటుంబాలకు రూ.80 కోట్ల పరిహారం కూడా మంజూరు చేశారు. ఇవి త్వరలోనే వారి ఖాతాల్లో జమ కాను న్నాయి. ఫీడర్ కాలువకు టెండర్లు ఖరా రైన వెంటనే ఎలాంటి జాప్యం లేకుండా పనులను ప్రారంభించారు. రోజుకు 1,000 క్యూబిక్ మీటర్ల చొప్పున కాంక్రీట్ పనులు జరుగుతున్నాయి. లైనింగ్ పనులకు కూడా అన్ని ఏర్పాట్లు చేశారు. ఇలా అటు టన్నెల్, ఇటు కాలువ పనులు శరవేగంగా చేపట్టి ఈ ఏడాది వెలిగొండ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తోంది.

#### తూతూమంత్రగా ఫీడర్ పనులు

గత వైసీపీ ప్రభుత్వం ఫీడర్ కాలువ పనులను తూతూమంత్రంగా చేసి దులుపుకుంది. దాదాపు 22 కి.మీ పొడవున కాలువ తవ్వి వదిలేయడం తప్ప చేసిందేమీ లేదు. వెలిగొండ నీటిని ఈ కాలువ ద్వారా రిజర్వాయర్‌లకు చేర్చాలి. అంటే నీరు వదిలినప్పుడు ఆ ప్రవాహానికి కాలువ కట్టలు తట్టుకునేలా దృఢంగా ఉండాలి. ఈ విషయాన్ని నిపుణుల కమిటీ చెప్పినప్పటికీ పెడచెవిన పెట్టారు. ఫలితంగా గతంలో వర్షాలు, తుఫాన్‌లు వచ్చినప్పుడు ఫీడర్ కాలువ పలుచోట్ల కోతకు గురై గండ్లు పడ్డాయి.

#### పటిష్టతకు ప్రజాప్రభుత్వం చర్యలు

ప్రజాప్రభుత్వం ఫీడర్ కాలువ లైనింగ్ పనులు, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.456 కోట్లు మంజూరు చేసింది. ఆ వెంటనే టెండర్ల ప్రక్రియను పూర్తి చేసింది. ఈ పనులకు సీఎం చంద్రబాబు బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే 5.6 కి.మీ పొడవున రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రారంభించారు. రోజుకు 1,500 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేస్తున్నారు. నిర్దేశించిన గడువు 6 నెలల్లో ఈ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. రిటైనింగ్ వాల్ కోసం దాదాపు 20 అడుగుల లోతు పునాది నుంచి కాంక్రీట్ గోడను కడుతున్నారు. ఇవన్నీ చూసిన ప్రజలు పునాది స్థాయి నుంచి చేయాల్సిన కొన్ని పనులు పెండింగ్‌లో ఉండగానే గత ప్రభుత్వం ప్రాజెక్టును జాతికి అంకితం చేసి మోసం చేసిందని గుర్తించారు. ప్రజా ప్రభుత్వం వెలిగొండను తప్పక పూర్తిచేస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు.



పొదిలి పట్టణం లోని 2వ సచివాలయం పరిధిలోని నవాబ్ మిట్ట (5,6) వార్డు లలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా ప్రజలకు ఆహ్వాన పత్రికలు అందజేస్తున్న పరిశీలకులు వార్డు టీడీపీ సభ్యులు

## సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

మార్కాపురం (చైతన్యరథం): మార్కాపురంలో బుధవారం జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. సీఎం సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లపై అధికారులతో ఆయన మాట్లాడారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని, ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో బహిరంగ సభ ప్రాంగణం వద్ద అవసరమైన బారికేడ్లను ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బీ అధికారులకుచెప్పారు. వేదిక సమీపంలోనే నిర్మిస్తున్న హెలిప్యాడ్ పటిష్టంగా ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమానికి వచ్చే వీఐపీలకు పార్కింగ్ సౌకర్యం, భద్రతపై చర్చించారు. నియోజకవర్గాలవారీగా వచ్చే వాహనాలకు వేర్వేరుగా పార్కింగ్ స్థలాలను కేటాయించాలన్నారు. పారిశుధ్యం, మరుగుదొడ్ల విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలే పంచాయతీ అధికారులు చూడాలన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తాగునీరు సరిపడా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, జడ్పీ సీఈవో చిరంజీవి, డీపీవో వెంకటేశ్వరరావు, డీఆర్డీఏ పీడీ నారాయణ, డ్వామా పీడీ జోస్‌ఫకుమార్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ ద్వారా పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు. సభ ఏర్పాట్లను ఎస్ఎ?సజీ అదనపు ఎస్పీ రమణతో కలిసి పరిశీలించి ఈ వివరాలను వెల్లడించారు. హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి కాన్వాయ్ రూట్, బందోబస్తు చర్యలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం దోర్నాల మండలం గంటవానిపల్లె వద్ద ఫీడర్ కాలువ పనుల ప్రాంతాన్ని పరిశీలించి ఎక్కడా భద్రతా లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట మార్కాపురం డీఎస్పీ నాగరాజు, సీఐ సుబ్బారావు, ఎర్రగొండపాలెం సీఐ అజయ్‌కుమార్ ఉన్నారు.

### సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి

## మార్కాపురం టీడీపీ శ్రేణుల ఆహ్వానం

మార్కాపురం (చైతన్యరథం): మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసిన నేపథ్యంలో తొలిసారిగా 25 తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాకు పర్యటనకు రావడం ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి సూచనలతో బేస్తవారిపేట 7వ వార్డులో ప్రతి ఇంటికీ వెళ్లి నాయకులు, కార్యకర్తలను కలిసి మార్కాపురంలో 25వ తేదీన జరిగే కార్యక్రమానికి భారీగా ప్రజలు, కార్యకర్తలు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు యాదవ్( డీసీఎంఎస్) చైర్మన్, కంభం మార్కెట్ కమిటీ చైర్మన్ పునూరు భూపాల్ రెడ్డి, బెస్తవారిపేట మండల అధ్యక్షుడు సోమిరెడ్డి మోహన్ రెడ్డి, బెస్తవారిపేట మండల ప్రధాన కార్యదర్శి గుంటక నరసింహ యాదవ్, బేస్తవారిపేట టౌన్ అధ్యక్షుడు దూదేకుల కాసిం పీరా, బెస్తవారిపేట కస్టర్ ఇంచార్జి ముప్పూరి రాము, కంభం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బత్తుల గంగయ్య రంగయ్య, రోషన్ బాబు, తీగి రెడ్డి భూపాల్ రెడ్డి, దూదేకుల ఆదాం, తదితులు పాల్గొన్నారు



మార్కాపురం నియోజకవర్గంలోనీ పొదిలి పట్టణం లోని 2వ సచివాలయం పరిధిలోని నవాబ్ మిట్ట (5,6) వార్డు లలో ఈ నెల 25 తేదీన మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్కాపురానికి వస్తున్న సందర్భంగా ప్రజలకు ఆహ్వాన పత్రికలు అందజేస్తున్న పరిశీలకులు వార్డు టీడీపీ సభ్యులు

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో ఎమ్మెల్యే పరిటాల సునీత భేటీ



## తాగునీరు, రోడ్ల నిర్మాణాల కోసం వినతి పత్రం అందజేత, మంత్రులు లోకేష్, రాంప్రసాద్ రెడ్డి, జనార్ధన్ రెడ్డికి వినతి పత్రాల అందజేత

రాప్తాడు (చైతన్యరథం): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌తో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత భేటీ అయ్యారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె పవన్ కళ్యాణ్ ఛాంబర్‌లో ప్రత్యేకంగా భేటి అయ్యారు. తమ నియోజకవర్గంలో తాగునీరు, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. వేసవి కాలం మొదలైన నేపథ్యంలో నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారనుందని, దీని వల్ల గ్రామస్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని అన్నారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో అత్యవసర నీటి సరఫరా పనులను అమలు చేయడం కోసం సీపీడబ్ల్యూఎస్ కు నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతపురము రూరల్ మండలములోని 27 గ్రామాలకు, మరియు ఆత్మకూరు మండలములోని 25 గ్రామాలకు ఇస్తున్న సమగ్ర సురక్షిత మంచినీటి పథకం ఇంతవరకు సత్యసాయి నీటి పథకంపై ఆధారపడి ఉందన్నారు. పథకం ఏర్పాటు చేసి 30 సంవత్సరాలైనా.. ఇప్పటికీ అంతరాయాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ 52 గ్రామాలకు గాను రూ.50కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అనంతపురము రూరల్ మండలంలోని 12గ్రామాలకు, రాప్తాడు మండలంలోని 26 గ్రామాలకు ఇంత వరకు సరైన నీటి సౌకర్యం లేక తాగునీటికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అనంతపురం రూరల్ ప్రాంతాల్లో సమ్మర్ స్టోరేజి ట్యాంకును, పైపు లైనుల మరమ్మత్తులు చేయడంతో పాటు 2ఎం.ఎల్.డి. స్లో సాండ్ (రా) ఫిల్టర్ల స్థానంలో 6ఎంఎల్‌డీ రాపిడ్ సాండ్ ఫిల్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు రూ.55కోట్ల అవసరం ఉంటుందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో అన్ని గ్రామాలకు తాగునీటి అవసరాలకు గొల్లపల్లి రిజర్వాయర్ నుండి సీపీడబ్ల్యూఎస్ పథకం నిర్మాణానికి రూ.180 కోట్లు మంజూరు చేయాలని కోరారు. దీంతో పాటు రామగిరి, కనగానపల్లి, సీకే పల్లి, రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లోని కొన్ని గ్రామాల్లో రోడ్లు చాలా దయనీయ స్థితిలో ఉన్నాయన్నారు. దీని వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక్కడ రోడ్ల పునర్నిర్మాణం కోసం రూ.11.50 కోట్లు రూపాయలు అవసరం ఉన్నందున నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు. తాగునీటి అవసరాలు తీర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలలో జలజీవన్ మిషన్ క్రింద చేస్తున్న పనులకు సంబంధించిన బిల్లులతో పాటు ఈ రూ.11.50కోట్ల రోడ్డు పనులకు అనుమతులు మంజూరు చేస్తానని, గతంలో అడిగిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించవచ్చని హామీ ఇచ్చారు.

# మంత్రులను కలిసిన ఎమ్మెల్యే సునీత

## అభివృద్ధి పనుల కోసం వినతి పత్రాలు

రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అలాగే సమస్యలపై ఎమ్మెల్యే పరిటాల సునీత పలువురు మంత్రులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. అసెంబ్లీ లాబీలోనే మంత్రి నారా లోకేష్‌ని కలిసి ఆత్మకూరు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలకు ఆడిటోరియం, కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం రూ.60లక్షల నిధులు కేటాయించాలని కోరారు. ఆత్మకూరు మండలంలో ఎస్సీ ఎస్టీ జనాభా ఎక్కువగా ఉండటం వల్ల సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయాలని, ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో పెండింగ్‌లో ఉన్న నసనకోటలో ఎంజేపీ బాలికల గురుకుల జూనియర్ కాలేజీ ఫైల్ క్లియర్ చేయాలని కోరారు. రామగిరి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల కోసం హాస్టల్ మంజూరు చేసి భవన నిర్మాణానికి రూ.2.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మరో మంత్రి మండ్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండల కేంద్రాల్లో అసంపూర్తిగా ఉన్న స్పోర్ట్స్ స్టేడియంలను పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆత్మకూరు మండలంలో నూతన స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి జనార్దన్ రెడ్డిని కలిసి అనంతపురం బైపాస్ కనగానపల్లి రోడ్డుకు రూ.30కోట్లు, కనగానపల్లి చిగరచెట్టు రోడ్డుకు రూ.20కోట్లు, ధర్మవరం-కళ్యాణదుర్గం రోడ్డులకు రూ.22కోట్లు, అనంతపురం చిగిచెర్ల రోడ్డుకు రూ.18కోట్లు మంజూరు చేయాలని కోరారు. దీనిపై మంత్రులు సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి సంబంధిత పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# సాధ్యమైతే పార్కింగ్‌కు స్థలం కేటాయిస్తాం

## ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్



నెల్లూరు (చైతన్యరథం): నగరంలోని మద్రాసు బస్టాండ్ వద్ద గల మస్జీద్ ఏ అల్ ఖుద్దుస్ నందు జరుగు ఇఫ్తార్ విందులో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, దాదాపు 1000 మంది ఈ మసీదులో ఇఫ్తార్ లో పాల్గొంటారని, అందరికీ చక్కగా ఏర్పాట్లు చేసి ఉన్నారని అన్నారు. మసీదు పక్కనే కాలువ పోతుందని, పార్కింగ్ లేక మసీదుకు వచ్చే బండ్లు రోడ్లమీద పెట్టడంతో, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, పార్కింగ్ కొరకు కొంత స్థలం కేటాయించమని అడిగారని తెలిపారు. మంత్రి పొంగూరు నారాయణ రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డితో చర్చించి సాధ్యమైతే పార్కింగ్ కు స్థలం కేటాయించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉండటం పుణ్యకార్యమని పేదవాడి ఆకలి తెలుసుకోవటమే దీని యొక్క లక్ష్యం అని తెలిపారు. ఉపవాసం ఉండటమే కాదు ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చడం ముస్లిం బాధ్యత అని అన్నారు. ప్రతి మానవుడి కోరిక తీరాలని ఆ భగవంతుని ప్రార్థించామని తెలిపారు. కార్యక్రమంలో కరిముల్లా, సాబీర్ ఖాన్, సమీ హుసేని, నన్నే సాహెబ్, ఇంతియాజ్, రియాజ్, అన్వర్, హయాద్ బాబా, పాషా మొహిద్దిన్, మౌలానా అజీజ్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరుపతి 896వ ఆవిర్భావ దినోత్సవం

తిరుపతి (చైతన్యరథం): ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతి 896వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అలిపిరి పాదాల మండపం వద్ద మంగళవారం భక్తి పారవశ్యంతో వేడుకలు నిర్వహించారు. హేమంత్ కుమార్ యాదవ్, టి.ఎం. భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది భక్తులు పాల్గొని నగర క్షేమాభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మొక్కుబడిగా భక్తులు పెద్ద ఎత్తున కొబ్బరికాయలు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 500 మంది యాత్రికులకు అన్నదానం చేసి స్వామివారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి. నరసింహ యాదవ్ మాట్లాడుతూ, తిరుపతి పురాతన కాలం నుంచే దానధర్మాలు, ఆతిథ్య సత్కారాలకు ప్రసిద్ధి చెందిన నగరమని పేర్కొన్నారు. పండుగలు, శుభకార్యాల సమయంలో స్థానికులు భక్తి, సేవా భావంతో ముందుండి సహకరిస్తున్నారని చెప్పారు. బయట నుంచి వచ్చే భక్తులకు వసతి సదుపాయాలు కల్పించడం వంటి సంప్రదాయాలు నగర ప్రత్యేకతగా నిలుస్తున్నాయని తెలిపారు. తిరుపతి అభివృద్ధికి కృషి చేసిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని, ముఖ్యంగా సెరబయా యాదవ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలనే అభిప్రాయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని వెల్లడించారు. తిరుమల తిరుపతి దేవస్థానాలు ఆధ్వర్యంలో అనువైన ప్రదేశంలో విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చరిత్ర ప్రకారం, భగవద్ రామానుజాచార్యులు 1130 ఫిబ్రవరి 24న గోవిందరాజ స్వామి ఆలయంకు శంకుస్థాపన చేసిన రోజే తిరుపతి నగర పునాది పడిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ వారసత్వాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని వారు నొక్కిచెప్పారు.

కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ, వైసీపీకి చెందిన పలువురు నాయకులు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు మరియు సామాజిక ప్రముఖులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. తిరుపతి నగరంలో శాంతి, ఐక్యత కొనసాగాలని ఆకాంక్షిస్తూ వేడుకలు భక్తి వాతావరణంలో ముగిశాయి.



# అన్నదాతకు అండగా నిలవండి

## సింగిల్ విండో ప్రెసిడెంట్, డైరెక్టర్లకు పరిటాల శ్రీరామ్ పిలుపు



ధర్మవరం, (చైతన్యరథం): రైతులకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అండగా నిలవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రెసిడెంట్, డైరెక్టర్లకు ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. తాడిమర్రి పీఏసీఎస్ ప్రెసిడెంట్‌గా కునుకుంట్ల గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, బత్తలపల్లి పీఏసీఎస్ డైరెక్టర్లు బసికొండ రవీంద్ర, నాగార్జున రెడ్డిలు నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో వారు అనంతపురం క్యాంపు కార్యాలయంలో శ్రీరామ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తమకు పదవులు వచ్చేలా సహకరించినందుకు వారు శ్రీరామ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్‌తో పాటు ఇతర పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. తాడిమర్రి, బత్తలపల్లి ప్రాంతాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు చాలా కీలకంగా ఉన్నాయని శ్రీరామ్ అన్నారు. ఇక్కడ రైతాంగం ఎక్కువగా ఉందని.. ఇలాంటి సమయంలో వారికి అవసరమైన సేవలు అందించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణాల మంజూరు, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ వంటివి అందేలా చూడాలన్నారు. సొసైటీ ఆర్థిక ప్రగతికి, కార్యకలాపాలను పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఒక చిన్న తప్పిదం జరిగినా అది ప్రభుత్వానికి మచ్చ వస్తుందని, దీనిని మీరు బాధ్యతగా తీసుకోవాలని శ్రీరామ్ సూచించారు.



- నా రూటే సెపరేటు అంటూ
- గగనతలంలో
- దూసుకుపోతున్నాడీ
- యువకుడు...
- ఫిలిప్పీన్స్‌లోని ఓ విమాన
- సంస్థలో పైలెట్‌గా చేరిన
- సిక్కోలు కుర్రోడు...
- ఆ తర్వాత అక్కడ ఏకంగా

ట్రావెల్ మేనేజ్‌మెంట్ కంపెనీనే నెలకొల్పాడు. దేశం కాని దేశంలో దుమ్మురేపుతూ ప్రస్తుతం మన దేశంలో సరికొత్త ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎదిగిన 'వింగో గ్రూప్ ఆఫ్ కంపెనీస్' మేనేజింగ్ డైరెక్టర్ రాజశేఖర్‌రావు విజయగాథ ఇది...




# విమానాలనే కొనేశాడు!

## సిక్కోలు యువకుడు రాజశేఖర్‌రావు విజయగాథ

పట్టుదల, కృషి ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ లేదు. కలలు కనండి...సాకారం చేసుకోండి అని చెప్పిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ మాటలను చేతల్లో చూపించాడు సిక్కోలు యువకుడు వేపరపల్లి రాజశేఖర్‌రావు. పైలట్ కావాలనే కలతో ఫిలిప్పీన్స్ వెళ్లిన అతడు ఏకంగా విమానాలనే కొనేశాడు. ఈ యువకుడు ప్రపంచవ్యాప్తంగా వున్న ప్రవాసాంధ్రులకు ఆదర్శంగా నిలిచాడు.

ఫిలిప్పీన్స్: ఫిలిప్పీన్స్‌లో పైలెట్ ఉద్యోగంలో చేరిన రాజశేఖరరావుకు అనుభవం నుంచి ఓ సరికొత్త ఆలోచన వచ్చింది. వంద దీవులకు కేరాఫ్ అడ్రస్ ఫిలిప్పీన్స్. ఇక్కడ టూరిస్టులు ఒక దీవి నుంచి మరో దీవికి విమానం లేదా బోటులో వెళ్లాలి. బోటులో వెళ్తే ఎక్కువ సమయం పడుతుంది. ఫ్లైట్ జర్నీ కోసం ఒక్కోసారి చాలా సమయం ఎదురుచూడాల్సి వస్తుంది. టూరిస్టుల కష్టాలు చూసినపుడు చార్టెడ్ ఫ్లైట్స్‌ను ఫిలిప్పీన్స్ దీవుల మధ్య నడిపితే బాగుంటుందని ఆలోచించాడు. ఆచరణ కష్టసాధ్యమే అయినప్పటికీ మొండిధైర్యంతో అడుగు ముందుకు వేశాడు.

రాజశేఖర్‌రావుది శ్రీకాకుళం జిల్లా. తండ్రి అసోంలో ప్రభుత్వోద్యోగి. బాల్యమంతా అసోంలోనే సాగింది. ఇంటర్, ఎంబీఏ హైదరాబాద్‌లో చదివాడు. డిఫెన్స్‌లోకి వెళ్లాలనుకున్నా కుదరలేదు. దీంతో పైలెట్ అవ్వాలనుకున్నాడు. రిస్కీ ఉద్యోగం వద్దని అమ్మానాన్న వారించారు. చిన్నప్పటి నుంచి ఎందరో ఇంజనీర్లు, డాక్టర్లను చూసిన అతడు ఏదైనా కొత్తగా చేయాలని కలలు కనేవాడు.

**సొంత సంస్థను స్థాపించాడిలా...**

రాజీవ్‌గాంధీ ఏవియేషన్ అకాడమీలో సివిల్ పైలెట్ లైసెన్స్ కోర్సు పూర్తి చేశాక ఫిలిప్పీన్స్‌లో సౌత్ ఫినిక్స్ ఎయిర్‌వేస్ సంస్థలో ఉద్యోగంలో చేరాడు. దీవుల మధ్య చార్టెడ్ విమానాల అవసరం చాలా ఉందని గుర్తించిన వెంటనే ఓ సంస్థ స్థాపించాలనుకున్నాడు. తెలియని వ్యాపారం వద్దంటూ తల్లిదండ్రులు తిరస్కరించారు. అయితే సీనియర్ పైలెట్ అంబిక నా ఆలోచన బావుందని చెప్పింది. ఏదైతేనేం ఆలోచన వచ్చిన తర్వాత ఆగలేదు. పేరెంట్స్‌తో మాట్లాడి వారిని ఒప్పించాడు. నాన్న, తాతయ్య సంపాదించిన ఆస్తులన్నీ ఫణంగా పెట్టి రెండు చార్టెడ్ విమానాల్ని కొన్నాడు. 2009లో వింగో గ్రూప్ పేరుతో కేవలం 23 ఏళ్ల వయసులో ఫిలిప్పీన్స్‌లో విమాన సంస్థను నెలకొల్పాడు.

**మొండిధైర్యంతో ముందుకు:** దేశం కాని దేశంలో ఓ కంపెనీ నడపాలంటే చాలా కష్టమే. అక్కడి లోకల్ పొలిటీషియన్స్, బిజినెసమెన్ నుంచి సమస్యలు వచ్చాయి. మొండిగా ముందుకు వెళ్లాడు. విమానాల్ని ఖాళీగా ఉంచకుండా వేరే కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి చాలా కష్టాలు పడ్డాడు. ఫిలిప్పీన్స్‌లో విమాన సర్వీసులు ప్రారంభించిన తొలినాళ్లలోనే సీనియర్ అంబికను ప్రేమించి వివాహం చేసుకున్నాడు. ఇదే సమయంలో 8 సీటర్స్ ప్లెయిన్ క్రాష్ అయ్యింది. అదృష్టం కొద్దీ ఎవరికీ ఏమీ కాలేదు. దీంతో రాజశేఖర్‌రావు లైసెన్స్, ప్లెయిన్ లైసెన్స్ రద్దు చేశారు.
ఆ సమయంలో అతడికి అర్ధాంగి అండగా నిలిచింది.
తల్లిదండ్రులు, అత్తింటివారు ఈ వ్యాపారం మనకెందుకని అన్నా అతడు ధైర్యం కోల్పోలేదు.
అంబిక ఇచ్చిన ఆత్మస్థైర్యం, ప్రోత్సాహంతో అడ్డంకులన్నిటినీ అధిగమించాడు.



ఫిలిప్పీన్స్‌లో వ్యాపారం సాఫీగా సాగుతోంది. ప్రస్తుతం ఇండియాలో కూడా అలాంటి వ్యాపారం చేయాలనే ఆలోచనతో వున్నాడు. విమానం, హోటల్ బుకింగ్, కార్ ప్రొవైడింగ్.. మూడు సేవలు కలిపి అందించేందుకు 'వింగో వెకేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్' అని స్థాపించాను. ఇండియా నుంచి వివిధ ప్రాంతాలకు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చులోనే తీసుకెళ్లడమే దీని లక్ష్యం. మన దేశంలో మధ్య తరగతికి విమాన ప్రయాణం చేరువ చేయాలన్నదే ఈ యువకుడి కోరిక. ఇంటర్‌లో విజయ్‌మాల్యా గురించి పుస్తకాల్లో చదివి స్ఫూర్తి పొందాడు. డబ్బులు సంపాదించటం కాకుండా పదిమందికీ సాయం చేయాలనే సంకల్పంతో యువత స్టార్టప్ కంపెనీలు పెట్టాలని పిలుపునిస్తున్నాడు. ఇండియాలో బెస్ట్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా.. ఏనాటికైనా ఫోర్బ్ మ్యాగజైన్‌లో అతడి కథనం చూసుకోవాలన్నదే డ్రీమ్.

విమానమే తనకు గర్ల్‌ఫ్రెండ్ అంటాడు సిక్కోలు కుర్రాడు. తన కోసం ఏదైనా చేస్తానంటాడు 'నాకు ఫిలిప్పీన్స్‌లో రెండు సొంత విమానాలున్నాయి (ఒకటి 8 సీటర్, రెండోది 18 సీటర్). మరో నాలుగు విమానాల్ని అద్దెకు తీసుకుని నడుపుతున్నా. ప్రతి క్షణం సవాళ్లతో కూడుకున్న వ్యాపారం నాది. సెక్యూరిటీ ఉండదు. ఖర్చులు ఎక్కువ.. ఇలా పలు రకాల సమస్యలుంటాయి. సాధారణంగా చార్టెడ్ ఫ్లైట్స్ 2,200 అడుగుల ఎత్తులో విహరిస్తాయి' అని చెప్పాడు రాజశేఖర్‌రావు.



అంబికది కాన్పూర్. ఆమె నాన్న, అన్నయ్యలకు పైలెట్ లైసెన్స్‌లున్నాయి. చిన్నప్పటి నుంచే పైలట్ కావాలన్న కలకు తోడు నాన్న ఎంతగానో ప్రోత్సహించేవారు. మనోధైర్యం ముఖ్యమని చెప్పేవారు. పైలట్ శిక్షణ ముగిసిన తర్వాత ఫిలిప్పీన్స్‌లో ఉద్యోగం కోసం వెళ్తే అక్కడ రాజశేఖర్ పరిచయం అయ్యారు. ఉద్యోగంలో ఇద్దరి మాటలతో పాటు అభిప్రాయాలూ కలిశాయి. మొదట అంబికే ప్రపోజ్ చేసింది. దీంతో పెద్దల్ని ఒప్పించి తిరుపతిలో పెళ్లి చేసుకున్నారు. వారికి ఒక అబ్బాయి. వాడి కోసం హైదరాబాద్‌కు వచ్చారు. అంబిక ఇంటి పనితో పాటు కంపెనీ డైరెక్టర్‌గా సంస్థ బాధ్యతలు చూసుకుంటుంది. 'పైలట్ ఉద్యోగంలో చేరితే బంధువులు, సమాజం ఏమనుకుంటుందో అని కొందరు అమ్మాయిలు బిడియపడుతారు. పైలట్ ఉద్యోగం చేయాలని ఉంటే ఆ డ్రీమ్‌ను నేర్చుకోవడం కష్టమేమీ కాదు' అంటుంది అంబిక.

# న్యూజెర్సీలో మార్చి 1న త్రిమూర్తి దినోత్సవ ఆరాధన

న్యూజెర్సీ: తెలుగు ఫైన్ ఆర్ట్స్ సొసైటీ (TFAS) ఆధ్వర్యంలో మార్చి 1వ తేదీ ఆదివారం త్రిమూర్తి దినోత్సవ ఆరాధనను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. సోమర్‌సెట్‌లోని శ్రీ స్వామినారాయణ మందిర్ వడ్తాల్ ధామ్ వేదికగా ఉదయం 8.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు కార్యక్రమం జరుగుతుంది.


ఉత్సవంలో భాగంగా పూజ, సామూహిక గానం నిర్వహిస్తారు. కర్ణాటక సంగీత త్రిమూర్తులైన త్యాగరాజ స్వామి, ముత్తుస్వామి దీక్షితులు, శ్యామశాస్త్రి కీర్తనలను ప్రముఖ కళాకారులు ఆలపిస్తారు.

ముఖ్యమైన కచేరీలు:

దీక్షితుల కృతులు: విదుషీ నెయ్వేలి రామలక్ష్మి (గాత్రం), విదుషీ సంధ్యా ఆనంద్ (వయోలిన్), కీర్తి వెంకటరమణి (మృదంగం).

శ్యామశాస్త్రి కృతులు: విద్వాన్ ప్రకాష్‌రావు బృందం (తాళవాద్యం), అనంత్ రాయర్ (గాత్రం, కొన్నక్కోల్).

త్యాగరాజ కృతులు: విదుషీ విజయలలిత వేమూరి (గాత్రం), సమేత్ సీతారామన్ (వయోలిన్), వినయ్ మల్లికార్జున్ (మృదంగం).




వాతాపిగణపతింభజే, జగదానందకారక, కనకన రుచిరా, ఎందరో మహానుభావులు, కామాక్షి స్వరజతి వంటి ప్రముఖ సంకీర్తనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

ప్రవేశం ఉచితం. విచ్చేసిన భక్తులకు మధ్యాహ్న భోజన సదుపాయం ఉంది. ఆసక్తి గల వారు ఈ కింది లింకుల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు:

సాధారణ రిజిస్ట్రేషన్: https://tinyurl.com/2026TrimurthiRegn

ప్రదర్శన రిజిస్ట్రేషన్: https://tinyurl.com/2026Trimurthyperformer

మరిన్ని వివరాలకు రేఖ బ్రహ్మసముద్రం (732-513-0716)/జ్యోతి కామరాజు (609-578-8606)ను సంప్రదించవచ్చు. టీఎఫ్ఏఎస్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు (2024-2026) కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. హెల్ప్ ఫౌండేషన్, పోలేపల్లె ఫౌండేషన్ గ్రాండ్ స్పాన్సర్లుగా వ్యవహరిస్తుండగా, భోగ్ క్యాటరర్స్ ఆహార సౌకర్యాన్ని అందిస్తున్నారు. వివిధ తెలుగు మీడియా సంస్థలు ఈ మీడియా భాగస్వాములుగా వ్యవహరిస్తున్నాయి.

## సెయింట్ లూయిస్‌లో
# 'నాట్స్' ఉచిత వైద్య శిబిరం, రక్తదానం

మిస్సోరి: తెలుగు వారి మేలు కోసం అమెరికాలో పనిచేస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) తాజాగా మిస్సోరిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది. సెయింట్ లూయిస్‌లోని మహాత్మా గాంధీ సెంటర్లో జరిగిన ఉచిత వైద్య శిబిరం, రక్తదాన కార్యక్రమానికి మంచి స్పందన లభించింది.

నాట్స్ అడ్వైజరీ బోర్డ్ సభ్యుడు డాక్టర్ సుధీర్ అట్లూరి స్వయంగా రక్తదానం చేసి శిబిరాన్ని అధికారికంగా ప్రారంభించారు. అనంతరం ఆయన డాక్టర్ ఏజేతో కలిసి శిబిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. తగిన సలహాలు, చికిత్స అందించారు. నాట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రమేష్ బెల్లం, నాట్స్ మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత అడ్వైజరీ బోర్డ్ సభ్యుడు శ్రీనివాస్ మంచికలపూడి, మిస్సోరి చాప్టర్ కో-ఆర్డినేటర్ సందీప్ కొల్లిపర రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

నాట్స్ మిస్సోరి చాప్టర్ కో-ఆర్డినేటర్ సందీప్ కొల్లిపర, నాట్స్ నాయకులు నాగ శ్రీనివాస్ శిష్ట్లా, నవీన్ కొమ్మినేని, మధుసూదన్ దద్దాల తదితరులు విలువైన సేవలు అందించారు. చాలా మంది స్వచ్ఛంద సేవకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చి అమెరికాలో స్థిరపడిన వారితో పాటు, స్థానిక సమాజానికి మేలు చేకూరాలనే ఉద్దేశంతో నాట్స్ ఇలాంటి కార్యక్రమాలను



నిరంతరం చేపడుతోందని నిర్వాహకులు తెలిపారు. సమాజ హితం కోరి రక్తదానం చేసిన దాతలకు, సేవలు అందించిన వైద్యులకు నాట్స్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

శిబిరాన్ని విజయవంతం చేసిన నాట్స్ నాయకులను నాట్స్ చైర్మన్ కిషోర్ కంచెర్ల, నాట్స్ అధ్యక్షుడు శ్రీహరి మందాడి అభినందించారు.

# క్యాన్సర్‌పై వ్యాక్సిన్ యుద్ధం

- గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నిరోధానికి చర్యలు
- దేశవ్యాప్తంగా హెచ్‌పీవీని అందచేయనున్న కేంద్రం



గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించే హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను దేశవ్యాప్తంగా అందించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ప్రత్యేక టీకా కార్యక్రమంలో భాగంగా 14ఏళ్ల వయసు పైబడిన బాలికలకు ఉచితంగా అందించనున్నట్టు కేంద్ర ఆరోగ్యశాఖ వర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా గార్డాసిల్ ఇంజెక్షన్‌ను ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వనున్నట్టు సమాచారం. ఈ వ్యాక్సిన్ నాలుగు రకాల గర్భాశయ క్యాన్సర్లను నిరోధిస్తుంది. ఈ క్యాన్సర్‌కు కారణమయ్యే హెచ్‌పీవీ టైప్ 16, 18తోపాటు టైప్ 6, 11 రకాలనుంచి ఇది రక్షణ కల్పిస్తుందని ఆరోగ్యశాఖ వర్గాలు వెల్లడించాయి. ఒక డోసు వ్యాక్సీన్ అందించడం వల్ల బాలికలకు సంబంధిత వైరస్‌ల నుంచి దీర్ఘకాల రక్షణ కల్పిస్తుందని దేశీయంగా, అంతర్జాతీయంగా జరిపిన శాస్త్రీయ పరిశోధనల్లో తేలింది. జాతీయ కార్యక్రమంలో భాగంగా దీన్ని స్వచ్ఛందంగా, ఉచితంగా అందివ్వనున్నారు.

15ఏళ్ల లోపు బాలికల కోసం ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న గార్డాసిల్-4 టీకాను రెండు డోసుల్లో తీసుకోవాల్సి ఉంటుంది. ఒక్కో డోసు ధర.3,927. అదే 15 ఏళ్ల వయసు పైబడిన బాలికలు మాత్రం మూడు డోసుల్లో తీసుకోవాలి. ఈ వ్యాక్సిన్ 2006లో అందుబాటులోకి రాగా.. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు 50 కోట్ల డోసులను పంపిణీ చేశారు. దీంతో అనేక దేశాల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్లు గణనీయంగా తగ్గినట్టు అంచనా. 160 దేశాల్లో ఇప్పటికే ఈ టీకా పంపిణీ కార్యక్రమం అమల్లో ఉండగా.. వీటిలో 90 దేశాలు సింగిల్ డోసులో అందిస్తున్నాయి.

ప్రపంచంలో క్యాన్సర్ బాధితుల సంఖ్యపరంగా చైనా, అమెరికా తర్వాత భారత్ మూడోస్థానంలో ఉంది. 2040 నాటికి దేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య ఏటా 20 లక్షలకు చేరే అవకాశం ఉందని అంచనా. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏటా 2 కోట్లమంది క్యాన్సర్ బారిన పడుతుండగా.. వీరిలో 15 లక్షలమంది భారతీయులే ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి.

## త్వరలో తీపికబురు చెప్తా

**తమిళనాడు ప్రజలకు శశికళ హామీ**

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత జయంతిని పురస్కరించుకొని ఆమె స్నేహితురాలు శశికళ కీలక వ్యాఖ్యలు చేశారు. అమ్మ జయంతి సందర్భంగా ఓ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందులో శుభవార్త చెబుతానన్నారు. అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురైన శశికళ.. కొత్త పార్టీని ఏర్పాటు చేస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో శశికళ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



దేవాలయాలు, స్కూల్స్ దగ్గరలో

## మాంసం వికయాలు బంద్

**- బిహార్ డిప్యూటీ సీఎం సిన్హా ఆదేశాలు**

మాంసం విక్రయాలపై బిహార్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్కూల్స్, ఇతర విద్యాసంస్థలు, దేవాలయాల పరిసరాల్లో అన్నిరకాల మాంసం విక్రయాలు నిలిపివేయాలని ఆదేశించింది. ఈమేరకు ఇటీవల బిహార్ డిప్యూటీ సీఎం, అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్టర్ విజయ్ కుమార్ సిన్హా ఆదేశాలు జారీ చేశారు. దీని ప్రకారం.. ఇకపై విద్యాసంస్థలు, దేవాలయాల పరిసరాల్లో మాంసం, చేపలు, గుడ్లు వంటివి అమ్మడానికి వీల్లేదు. రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని విజయ్ కుమార్ హెచ్చరించారు. ఇటీవల తాను వివిధ ప్రాంతాల్లో పర్యటించిన సందర్భంగా వచ్చిన ఫిర్యాదులు, సలహాల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. "ప్రజలు మాంసం తినడానికి మేం వ్యతిరేకం కాదు. కానీ, వాటినుంచి వచ్చే వాసనతో అటు విద్యార్థులు, ఇటు దేవాలయాల్లో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా టెంపుల్స్‌కు వచ్చే భక్తుల మనోభావాలకు ఇబ్బంది కలుగుతోంది. అలాగే, మాంసం షాపుల కారణంగా విద్యార్థుల హింసాత్మక ధోరణి పెరగొచ్చు. అందుకే స్కూల్స్, ఇతర విద్యాసంస్థలు, దేవాలయాలు, వాటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, సామాజిక సామరస్యానికి దోహదపడాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాం" అని ఆయన తెలిపారు. అయితే, ఈ నిర్ణయాన్ని ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. వీటి వెనుక దురుద్దేశాలున్నాని విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో మాంసం విక్రయాలకు ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేసిన తరువాత ఇలాంటి నిర్ణయాలు అమలు చేయాలని ప్రతిపక్ష నేతలు సూచిస్తున్నారు.





## ఇకపై.. కేరళం!

- పేరు మార్పు తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం
- పరిగణనలోకి తీసుకున్న కేంద్ర కేబినెట్

దేవుడి సొంత భూమిగా పిలిచే కేరళ పేరు మారనుంది. ఈ రాష్ట్రం పేరును అధికారికంగా కేరళంగా మార్చేదిశగా కీలక అడుగుపడింది. సుదీర్ఘకాలంగా పెండింగులోవున్న ప్రతిపాదనకు మంగళవారం కేంద్ర క్యాబినెట్‌ఆమోదం తెలిపింది. పేరు మార్పుపై కేంద్రాన్ని అభ్యర్థిస్తూ ఇప్పటికే కేరళ అసెంబ్లీ పలుమార్లుతీర్మానాలు చేసిన సంగతి తెలిసిందే. అధికారిక రికార్డుల్లో రాష్ట్రం పేరును సవరించాలంటూ తీసుకువచ్చిన తీర్మానానికి ఇటీవల కేరళ శాసనసభ ఆమోదంతెలపగా.. తాజాగా కేంద్ర క్యాబినెట్ పరిగణనలోకి తీసుకుంది. ఈ ఏడాది కేరళలో అసెంబ్లీ ఎన్నికలుజరగనున్న వేళ.. ఈపరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కేరళ పేరు మార్పుపై తొలిసారి 2023లో రాష్ట్ర అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. తమ రాష్ట్రం పేరును పూర్వం నుంచే మలయాళంలో 'కేరళం' అని పిలిచేవారని అప్పట్లో ముఖ్యమంత్రి పినరయి విజయన్ గుర్తు చేశారు. కానీ, ఇతర భాషల్లో మాత్రం కేరళ అని పిలుస్తున్నారని ఆయన తెలిపారు.కాగా..ఈవిషయంలో విజయన్ ప్రభుత్వానికి భాజపా మద్దతు ఇచ్చింది. ఈ మేరకు ఇటీవల ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ సీఎంకు లేఖ రాశారు. దానికి ముఖ్యమంత్రి బదులిస్తూ.. "రాష్ట్రం అసలు పేరు కేరళం. కానీ బ్రిటిషర్లు తమ సౌకర్యం కోసం కేరళగా మార్చారు. వారు చేసిన మార్పులను రాష్ట్ర సంస్కృతికి అనుగుణంగా సరిదిద్దుతున్నాం" అని పేర్కొన్నారు.

**ఒక రాష్ట్రం పేరు మార్చాలంటే..?**

ఒక రాష్ట్రం పేరు మార్చాలంటే.. మార్పునకు ప్రతిపాదన చేస్తూ చేసిన తీర్మానానికి ఆ శాసన సభలో ఆమోదం లభించాలి. ఈ బిల్లును పార్ల మెంట్‌లో ప్రవేశపెట్టేముందు రాష్ట్రపతి సంబంధిత రాష్ట్ర శాసనసభ అభిప్రాయం తీసుకుంటారు. అయితే ఆ అభిప్రాయాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదు. తర్వాత రాష్ట్రపతి సిఫార్సు మేరకు పేరు మార్పు బిల్లును పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రవేశపెడతారు. ఆ బిల్లు ఆమోదానికి సాధారణ మెజార్టీ సరిపోతుంది. తర్వాత రాష్ట్రపతి ఆమోద ముద్రతో పేరు అధికారికంగా మారుతుంది. ఈ ప్రక్రియకు రాజ్యాంగ సవరణ అవసరం లేదు. ఆర్టికల్ 3 ప్రకారం సాధారణ చట్టం ద్వారానే చేయవచ్చు. అనంతరం రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్లో పేర్కొన్న అన్ని భాషల్లో మార్పులు చేస్తారు.

## మోదీ ఇమేజ్ కోసం

**దేశ ప్రయోజనాల తాకట్టా**

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శ**

ప్రధాని నరేంద్రమోదీ తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశ ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బకొడుతుందని ఆయన చెప్పారు. ఈ వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని మోదీ.. అమెరికా ఒత్తిడికి పూర్తిగా లొంగిపోయారని అన్నారు. మంగళవారం భోపాల్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'మహా కిసాన్ సమ్మేళన్'లో రాహుల్‌గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో కుదిరిన ఒప్పందం ప్రకారం.. రాబోయే ఐదేళ్లలో భారత్ ఆ దేశం నుంచి రూ.9 లక్షల కోట్ల విలువైన వస్తువులను కొనుగోలు చేయాల్సి ఉంటుందని రాహుల్‌గాంధీ చెప్పారు. దానివల్ల దేశీయ పరిశ్రమలు, ముఖ్యంగా వ్యవసాయ, టెక్స్‌టైల్ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తంచేశారు. టెక్స్‌టైల్ రంగాన్ని ఇప్పటికే నాశనం చేశారని విమర్శించారు. బంగ్లాదేశ్‌కు సున్నా శాతం సుంకాలు ఇచ్చిన అమెరికా.. తమనుంచి పత్తి కొనాలంటూ భారత్‌పై ఒత్తిడి తెస్తోందని రాహుల్ విమర్శించారు. ప్రధాని మోదీ తన రాజకీయ భవిష్యత్తును, వ్యక్తిగత ఇమేజ్‌ను కాపాడుకోవడానికే అమెరికా ఒత్తిడికి తలొగ్గారని రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రధానిని డిమాండ్ చేశారు. కాగా భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ దేశవ్యాప్తంగా తలపెట్టిన కిసాన్ సమ్మేళనాలకు ఈ సభతో శ్రీకారం చుట్టారు.

## గోదావరిలో 'గోల్డ్ రష్'

**పైఠణ్ పట్టణంలో గ్రామస్థుల వేట**

*నదీ ప్రవాహం తగ్గిపోతోందంటే పరివాహక రైతులు, మత్స్యకారులు సహా వాటిపై ఆధారపడే వారిలో కలవరం మొదలవుతుంది. కానీ, మహారాష్ట్రలోని పైఠణ్ పట్టణంలో మాత్రం స్థానికుల కొత్త ఆశలకు ఊపిరి పోస్తుంది. అక్కడ ప్రవహించే గోదావరి నదిలో నీటి ప్రవాహం తగ్గడమే తరువాయి.. వలలు, జల్లెడలతో రంగంలోకి దిగుతారు. బంగారం, ఇతర విలువైన వస్తువులు లభ్యమవుతాయనే ఆశతో అన్వేషణ మొదలు పెడతారు. ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలో పైఠణ్ పట్టణాన్ని పవిత్ర ప్రదేశంగా భావిస్తారు. మరణించిన వారి కుటుంబ సభ్యులు, బంధువులకు ఇక్కడ అంతిమ సంస్కారాలు చేస్తుంటారు. అనంతరం వారికి సంబంధించిన ఆభరణాలు, నాణేలు, ఇతర విలువైన వస్తువులను అందులో వేస్తుంటారు. ఇలా వేసిన వాటిని గాలించి తీసుకునేందుకే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎగబడుతుంటారు. అక్కడ తాజాగా గోదావరి ప్రవాహం తగ్గడంతో సమీప గ్రామాల ప్రజలు నది ఒడ్డుకు చేరుకున్నారు. నడుములోతు ఉన్న నీటిలోకి దిగి.. జల్లెడలు, వలలతో విలువైన వస్తువుల కోసం వేట కొనసాగిస్తున్నారు. నదీ గర్భంలో బురదను తీసి జల్లెడ పడుతున్నారు. ఈ క్రమంలో ఏదైనా విలువైన వస్తువు లభ్యమైతే దాన్ని భగవంతుడు తమకు ఇచ్చిన కానుకగా భావిస్తామని స్థానికులు పేర్కొనడం గమనార్హం.*





# ముంచెత్తిన హిమపాతం!

## అమెరికాలో వేలాది విమాన సర్వీసులు రద్దు - స్థంభించిన ప్రజా జీవనం.. విద్యుత్ అంతరాయం

అమెరికాలో మంచు తుపాను తీవ్రరూపం దాల్చింది. ఈశాన్య ప్రాంతాల్లో భారీగా మంచు కురుస్తోంది. దీంతో లక్షలాది ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. మంచు తుపాను, బలమైన ఈదురు గాలుల కారణంగా రవాణా వ్యవస్థలు స్తంభించాయి.

వేలాది విమాన సర్వీసులు రద్దయ్యాయి. తుపాను తీవ్రత దృష్ట్యా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్టు విమానయాన సంస్థలు ముందుగానే ప్రకటించాయి. శనివారం నుంచి మంగళవారం మధ్య పదివేలకంటే ఎక్కువ విమాన సర్వీసులు రద్దయినట్టు విమానాల ట్రాకింగ్ సర్వీస్ 'ఫ్లైట్‌అవేర్' పేర్కొంది. ఇందులో సోమవారమే 5వేలకంటే ఎక్కువ రద్దయ్యాయని తెలిపింది.

న్యూయార్క్‌లోని జేఎఫ్కే, లగ్వార్డియా విమానాశ్రయాలు, బోస్టన్ లోగన్, నెవార్క్ లిబర్టీనుంచి రాకపోకలు సాగించాల్సినవే ఎక్కువగా ఉన్నట్టు వెల్లడించింది.

పలు రాష్ట్రాల్లో రైలు, బస్ సేవలు కూడా నిలిచిపోయాయి. న్యూయార్క్ నగరంలోని సెంట్రల్ పార్కులో 15 అంగుళాలకంటే ఎక్కువ మంచు కురిసింది.

మరికొన్ని ప్రాంతాల్లో రెండు అడుగులకు పైనే మంచు పేరుకుంది. ఈ భారీ హిమపాతం కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో లక్షలాది ఇళ్లు, వ్యాపార సముదాయాలు అంధకారంలో చిక్కుకుపోయాయి. విద్యుత్ సేవలను పునరుద్ధరించేందుకు సిబ్బంది ప్రయత్నిస్తున్నారని అధికారులు తెలిపారు.

# భూకక్ష్యలోకి మళ్లీ షెన్‌లాంగ్

### - రహస్యంగా చైనా అంతరిక్ష విమాన ప్రయోగం



అంతరిక్ష ప్రయోగాల్లో చైనా దూకుడు ప్రదర్శిస్తోంది. తాజాగా తమ రహస్య అంతరిక్ష విమానం షెన్‌లాంగ్‌ను మరోసారి భూకక్ష్యలోకి ప్రవేశపెట్టింది. జియుక్వాన్ ఉపగ్రహ ప్రయోగ కేంద్రంనుంచి లాంగ్‌మార్చ్-2ఎఫ్ రాకెట్ సాయంతో ఫిబ్రవరి 7న దీనిని అంతరిక్షంలోకి పంపించినట్టు తెలుస్తోంది. షెన్‌లాంగ్‌ను చైనా భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టడం ఇది నాలుగోసారి. అయితే దీని యాత్రలకు సంబంధించిన సమాచారాన్ని బీజింగ్ ప్రభుత్వం అత్యంత రహస్యంగా ఉంచుతోంది. దీంతో ఈ ప్రయోగాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్తులో అంతరిక్షాన్ని మరింత సమర్థంగా వినియోగించుకోవడం, అందుబాటు వ్యయాల్లో ప్రయోగాలను చేపట్టడంవంటి అంశాలపై అధ్యయనం చేసేందుకు వీలుగా తాము ఈ అంతరిక్ష విమాన ప్రయోగాలు చేపడుతున్నట్టు బీజింగ్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అయితే విమానం డిజైన్, దాని లక్ష్యాలు, ఎన్ని రోజులు కక్ష్యలో ఉండనుంది అనే వివరాలను మాత్రం చైనా బయటపెట్టడం లేదు. దీంతో పలు దేశాలకు చెందిన అంతరిక్ష నిపుణులు, ట్రాకర్లు భూ కక్ష్యలోని షెన్లాంగ్‌ను ట్రాక్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

గతంలో చైనా షెన్‌లాంగ్ మిషన్లు చేపట్టిన సమయంలో విమానం కనిష్ఠంగా రెండు రోజులనుంచి గరిష్ఠంగా ఎనిమిది నెలల వరకు కక్ష్యలో ఉన్నట్టు వారు గుర్తించారు. అది కక్ష్యలోకి చిన్న ఉప గ్రహాలవంటివి విడుదల చేయడం గమనించినట్టు తెలిపారు. అయితే ఈ విషయంపై కచ్చితమైన సమాచారం ఎవరివద్దా లేకపోవడం గమనార్హం. 2020నుంచి చైనా ఈ తరహా ప్రయోగాలు చేపడుతోంది.

# లవర్‌ను ట్రాక్ చేసి.. మెంచోను లేపేశారు!

### - వివరాలు వెల్లడించిన మెక్సికో రక్షణ మంత్రి



కరడుగట్టిన నేరగాడు, డ్రగ్ డాన్ ఎల్ మెంచో మరణంతో మెక్సికో అట్టుడుకుతోంది. ఆదివారం మెక్సికో సైన్యం చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో మెంచో హతమైన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలు తాజాగా బయటికొచ్చాయి. మెంచో తన ప్రియురాలిని కలవడమే.. అతడి ఆచూకీని పట్టించింది. ఈమేరకు ఆ దేశ రక్షణ మంత్రి రికార్డో ట్రెవిల్లా వెల్లడించారు. "అమెరికా ఇంటెలిజెన్స్ సహకారంతో మా ప్రత్యేక దళాలు చేపట్టిన మిషన్‌లో ఎల్ మెంచో తన సొంత రాష్ట్రం హాలిస్కోలో ఉన్నట్టు తెలిసింది. ఇటీవల ఈ డ్రగ్ డాన్ ప్రియురాలి నమ్మకస్థుడైన అనుచరుడిపై మెక్సికన్ మిలిటరీ నిఘా పెట్టింది. ఆ అనుచరుడితో కలిసి ఆమె గత శుక్రవారం తపాల్పాలో డ్రగ్ కింగ్‌పిన్‌ను కలిసింది. ఆ కచ్చితమైన లొకేషన్‌ను అమెరికా నిఘా వర్గాలు మాకు షేర్ చేశాయి. మరుసటి రోజు ఎల్ మెంచో ప్రియురాలు అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత మా ప్రత్యేక దళాలు ఆపరేషన్ ప్రణాళికను ఖరారు చేశాయి. డ్రగ్ డాన్ అక్కడే ఉన్నట్లు ధ్రువీకరించుకున్న తర్వాత ఆదివారం ఆపరేషన్ చేపట్టాయి" అని రికార్డో ట్రెవిల్లా వివరించారు.

ఎల్ మెంచో ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టిన మెక్సికో సైన్యం నిర్బంధ తనిఖీలు చేపట్టింది. మరోవైపు, అతడు పట్టణం విడిచి పారిపోకుండా శివారు ప్రాంతాల్లో ఆరు హెలికాప్టర్లు, అదనపు దళాలనూ మోహరించింది. సైన్యాన్ని చూడగానే మెంచో అనుచరులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో మెక్సికో బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. ఇవి కొనసాగుతుండగా మెంచో తన ఇద్దరు బాడీగార్డులతో కలిసి పారిపోయేందుకు ప్రయత్నించాడు. అండర్‌గ్రౌండ్‌లో నక్కాడు. ఆ ప్రాంతాన్ని గుర్తించిన దళాలు భీకర కాల్పులు జరిపాయి. ఘటనలో ఎల్ మెంచో తీవ్రంగా గాయపడ్డారు. అతడిని విమానంలో ఆసుపత్రికి తరలించేందుకు సైన్యం ప్రయత్నించింది. అయితే, అక్కడకు చేరుకునేలోపే మెంచో మరణించాడని రికార్డో ట్రెవిల్లా వెల్లడించారు.



# ఎంతకాలం ఉంటానో తెలీదు

### నన్ను చంపాలని చాలామంది చూస్తున్నారు: ట్రంప్

తనపై జరుగుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలామంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదన్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని, కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారన్నారు. ఈ సందర్భంగా అమెరికా మాజీ అధ్యక్షులు అబ్రహం లింకన్, జాన్ ఎఫ్ కెన్నడీ హత్య ఘటనలను ఉదహరించారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏమాత్రం వెనక్కి తగ్గబోనన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. శనివారం అర్ధరాత్రి సమయంలో ఓ దుండగుడు ఫ్లోరిడాలోని ట్రంప్ నివాసంలోకి ప్రవేశించాడు. అతడి చేతిలో ఆయుధంతోపాటు ఇంధనం క్యాన్ ఉన్నట్టు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు గుర్తించారు. వాటిని కిందపడేయాలని హెచ్చరించినా ఆ దుండగుడు వినకపోవడంతో భద్రతా సిబ్బంది అతడిని హతమార్చారు. కాగా.. ట్రంప్‌పై గతంలోనూ పలుమార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవిభాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్ అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తినీ పోలీసులు అరెస్టు చేశారు.

# ఉక్రెయిన్‌కు స్లొవేకియా షాక్

### అత్యవసర విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ప్రకటన




ఉక్రెయిన్ విద్యుత్ వ్యవస్థలే లక్ష్యంగా రష్యా భీకర దాడులు చేస్తున్న క్రమంలో.. కీవ్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఉక్రెయిన్‌కు అత్యవసర విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్టు స్లొవేకియా ప్రకటించింది. రష్యానుంచి స్లొవేకియాకు సరఫరా అయ్యే చమురును కీవ్ ఆపడమే రెండు దేశాల మధ్య వివాదానికి దారితీసినట్టు తెలుస్తోంది. ఉక్రెయిన్‌లోని భూభాగం మీదుగా వెళ్లే ద్రుజ్బా పైప్‌లైన్ ద్వారా మధ్య ఐరోపా ప్రాంతానికి రష్యా ముడి చమురు సరఫరా అవుతోంది. అయితే, జనవరి 27నుంచి స్లొవేకియా, హంగరీకి చమురు సరఫరా నిలిచిపోయింది. రష్యా జరిపిన భీకర డ్రోన్ దాడుల్లో ద్రుజ్బా పైప్‌లైన్ దెబ్బతిందని ఉక్రెయిన్ అధికారులు పేర్కొన్నారు. కానీ, కీవ్ ఉద్దేశపూర్వకంగానే చమురు సరఫరాను నిలిపివేసిందని స్లొవేకియా ఆరోపించింది. పైప్‌లైన్ బాగానే ఉందని, దాన్ని పరిశీలించేందుకు తమ రాయబారికి ఉక్రెయిన్ అనుమతినివ్వడం లేదని పేర్కొంది. దీనిపై చర్చించేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ నిరాకరిస్తున్నారని తెలిపింది. అందుకే ఆ దేశంపై ప్రతీకార చర్యలు చేపట్టామని స్లొవేకియా ప్రధాని రాబర్ట్ ఫికో వెల్లడించారు. ఉక్రెయిన్‌కు అత్యవసర విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్టు ప్రకటించారు. రష్యా చమురు సరఫరాను కీవ్ పునరుద్ధరించే వరకు ఈ చర్యలు కొనసాగుతాయన్నారు.

చమురు సరఫరా తిరిగి ప్రారంభం కాకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బెదిరించారు. ఈయూలో సభ్యత్వం కోసం కీవ్ చేస్తోన్న ప్రయత్నాలకు మద్దతివ్వడం మానేస్తామని హెచ్చరించారు. ఐరోపా సమాఖ్యకు చెందిన స్లొవేకియా, హంగరీ అనుకూల దేశాలు కావడం గమనార్హం. మరోవైపు, తాజా పరిణామాలపై ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి స్పందించారు. ఆ రెండు దేశాలు సంయమనం పాటించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# గెరాల్డ్ ఆర్ ఫోర్డ్‌లో 'టాయిలెట్ వార్'

### ఇరాన్‌ను చుట్టుముట్టిన అమెరికా సేనకు కొత్త సమస్య



అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతోన్న నేపథ్యంలో ఇప్పటికే భారీస్థాయిలో అమెరికా సైన్యం ఇరాన్‌ను చుట్టుముట్టిన విషయం తెలిసిందే. అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ సహా పలు యుద్ధనౌకలను ఇరాన్ దిశగా తరలించింది. అయితే యుద్ధం ప్రారంభించకముందే అమెరికా సిబ్బంది తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నట్టు తెలుస్తోంది. విమాన వాహక నౌకలో విధులు నిర్వహిస్తోన్న 4500 సిబ్బంది 'టాయిలెట్ కష్టాలను ఎదుర్కొంటున్నట్టు వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదికలు వెల్లడిస్తున్నాయి. నివేదికల ప్రకారం.. ఎనిమిది నెలలుగా నడి సముద్రంలో ఉన్న యుద్ధనౌకలోని మురుగునీటి వ్యవస్థలో ఇటీవల వైఫల్యం తలెత్తింది. యుద్ధనౌక నిరంతరం కదులుతున్నందున, సరైన నిర్వహణ లేకపోవడంవల్ల అందులో ఉన్న మొత్తం 650 మరుగుదొడ్లలో చాలా వరకు పనిచేయడం లేదు. దీంతో మహిళా సిబ్బందితోపాటు పురుషులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బాత్రూంను ఉపయోగించుకోవాలంటే సిబ్బంది రోజు దాదాపు 45 నిమిషాలపాటు క్యూలో నిల్చోవాల్సి వస్తోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి నౌకలోని సాంకేతిక నిపుణులు రోజుకు 19 గంటలు పనిచేస్తున్నా లాభం లేకుండా పోతోంది. అయితే టాయిలెట్ సమస్యలు తలెత్తడం ఇదే మొదటిసారి కాదని.. గతేడాది మార్చిలోనూ నాలుగు రోజుల్లో నౌకలోని 205 టాయిలెట్లు పాడయ్యాయని సిబ్బంది తెలిపారు. ఇందులో అన్ని రకాల అత్యాధునిక సౌకర్యాలు ఉన్నప్పటికీ.. పెళుసుగా ఉండే వాక్యూమ్-ఆధారిత మురుగునీటి వ్యవస్థపై ఆధారపడడం వల్ల ఈ ఇబ్బందులు తలెత్తుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఇరుకైన మురుగు వ్యవస్థ నిర్మాణం కారణంగా ఒక వాల్వ్ వైఫల్యం తలెత్తినా అన్ని టాయిలెట్లపై ఆ ప్రభావం పడుతోందన్నారు. ఈ పైపులను పునరుద్ధరించడానికి ప్రతిసారీ యాసిడ్ ఫ్లష్ చేయాల్సి వస్తోందన్నారు. దీని కోసం దాదాపు రూ.3 కోట్లను ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. అమెరికా ప్రభుత్వం తన కార్యక్రమాలను తరచూ పొడిగిస్తున్న కారణంగా కొంతమంది సిబ్బంది తీవ్ర అసహనానికి గురై సైన్యం వదిలి వెళ్లిపోవాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇటీవల అమెరికా వెనెజువెలాపై దాడి చేసి, మదురోను బంధించిన సమయంలోనూ ఈ నౌకనుంచే యుద్ధ విమానాలు దాడిలో పాల్గొన్నట్టు పలు నివేదికలు వెల్లడించాయి.

# పాక్‌కు హ్యారీ బ్రూక్ షాక్

- 51 బంతుల్లోనే సెంచరీతో శివాలెత్తి..
- వరుసగా ఐదోసారి సెమీస్‌కు ఇంగ్లాండ్
- ఉత్కంఠ పోరులో ఘన విజయం

పల్లెకెలె: టీ20 ప్రపంచ కప్ 2026లో పాకిస్థాన్‌తో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 2 వికెట్ల తేడాతో విజయం సాధిం చింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 30 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఇంగ్లాండ్ 19.1 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. హ్యారీ బ్రూక్ (100, 51 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సులు) సెంచరీ బాది జట్టు విజ యంలో కీలకపాత్ర పోషించాడు. ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (0), జోస్ బట్లర్ (2)తో పాటు జాకబ్ బెతెల్ (8), టామ్ బాంటన్ (2) వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. దీంతో కష్టాల్లో పడిన ఇంగ్లాండ్‌ను బ్రూక్ ఆదుకుని విజయం దిశగా నడిపించాడు. 50 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న అతను.. తర్వాత బంతికే ఔటయ్యాడు. విల్ జాక్స్ (28), సామ్ కరన్ (16) పరుగులు చేశారు. పాకిస్థాన్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది (4/30) రాణించాడు. మహ్మద్ నవాజ్, ఉస్మాన్ తారిక్ రెండేసి వికెట్లు పడగొట్టారు. సూపర్-8లో వరుసగా రెండో విజయం సాధించిన ఇంగ్లాండ్ సెమీస్‌కు దూసుకెళ్లింది. 2010, 2021, 2022, 2024లోనూ ఇంగ్లీష్ జట్టు సెమీఫైనల్‌కు వెళ్లింది. దీంతో టీ20 ప్రపంచ కప్ చరిత్రలో వరుసగా ఐదు ఎడిషన్లలో సెమీస్‌కు చేరిన తొలి జట్టుగా ఇంగ్లాండ్ రికార్డు సృష్టించింది. తొలుత పాక్ బ్యాటర్లలో సాహి బాబా ఫర్హాన్ (63, 45 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులు) రాణించా డు. బాబర్ ఆజామ్ (25), ఫకార్ జమాన్ (25), షాదాబ్ ఖాన్ (23) పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో లియామ్ దాసన్ 3, జోఫ్రా ఆర్చర్ 2, జేమీ ఓవర్టన్ 2, ఆదిల్ రషీద్ ఒక వికెట్ పడగొట్టారు.






## భారత్‌తో తొలి వన్డే.. ఆస్ట్రేలియా ఘన విజయం



మూడు వన్డేల్లో భాగంగా భారత్-ఆస్ట్రేలియా మహిళా జట్లు బ్రిస్బేన్ వేదికగా నేడు తొలి వన్డేలో తలపడ్డారు. ఈ మ్యాచ్‌లో ఆసీస్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 215 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్ మహిళలు.. 38.2 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 217 పరుగులు చేసి ఛేదించారు. బెత్ మూనీ(76; 79 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లు), అలీసా హీలీ(50; 70 బంతుల్లో 4 ఫోర్లు) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. ఆదిలో కాస్త కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన భారత బౌలర్లు ఆఖరి వరకు ఆ దూకుడును కొనసాగించలేకపోయారు. ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (32), అనబెల్ సదర్లాండ్(48) రాణించారు. భారత బౌలర్లలో శ్రీచరణి 2, క్రాంతి గౌడ్, దీప్తి శర్మ చెరొక వికెట్ పడగొట్టారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన టీమిండియా.. 48.3 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌటైంది. స్మృతి మంధాన(58), హర్మన్ ప్రీత్ కౌర్(53) హాఫ్ సెంచరీలు చేశారు. కాష్వీ గౌతమ్(43) రాణించిం ది మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో ఆష్లీ గార్డ్నర్ 3, మెగాన్ 2, అలాన్ కింగ్, మెక్‌గ్రాత్, సోఫీ తలొక వికెట్ పడగొట్టారు. ఆసీస్ ఈ విజయంతో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది.

## భారత్ సెమీస్ ఆశలు సంక్లిష్టం




టీ20 ప్రపంచ కప్ 2026 సూపర్ 8 దశలో జింబాబ్వేపై వెస్టిండీస్ 107 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే విండీస్ సాధించిన ఈ భారీ గెలుపు కారణంగా టీమిండియా సెమీఫైనల్ ఆశలు సంక్లిష్టంగా మారా యి. అంతేకాకుండా.. సెమీస్ రేసులో కొనసాగాలంటే భారత జట్టుకు భారీ విజయాలు అనివార్యంగా మారాయి. సౌతాఫ్రికా తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 111 పరుగులకే ఆలౌట్ కావడంతో నెట్ రన్‌రేట్ గణనీయంగా పడిపోయింది. 76 పరుగుల భారీ ఓటమితో టీమిండియా నెట్ రన్‌రేట్ -3.800కి పడిపోయింది. గ్రూప్-1లో భారత్‌కు ఇంకా రెండు కీలక మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఆ మ్యాచుల్లో జింబాబ్వే, వెస్టిండీస్ తో భారత్ తలపడనుంది. టీమిండియా సెమీస్‌కు చేరాలంటే ఈ మ్యాచ్‌ల్లో తప్పనిసరిగా గెలవడమే కాకుండా నెట్ రన్‌రేట్‌ను భారీగా మెరుగుపరుచాల్సిన అవసరముంది. తదుపరి మ్యాచ్ జింబాబ్వేతో ఉండటంతో.. టీమిండియా వ్యూహమంతా నెగెటివ్‌లో ఉన్న నెట్ రన్‌రేట్‌ను పాజిటివ్‌గా మార్చడంపైనే ఆధారపడి ఉంటుంది. భారత్ ముందుగా బౌలింగ్ చేస్తే, జింబా బ్వేను తక్కువ స్కోర్‌కే కట్టడి చేసి లక్ష్యాన్ని అత్యంత వేగంగా ఛేదించాలి. ఉదాహరణకు జింబాబ్వే మొదటి బ్యాటింగ్ చేసి.. 90 పరుగులు మాత్రమే చేస్తే.. భారత్ 9 ఓవర్లలోనే ఆ లక్ష్యాన్ని ఛేదించాలి. అలా చేస్తేనే నెట్ రన్‌రేట్‌లో గణనీయమైన పెరు గుదల ఉంటుంది. ఒకవేళ టార్గెట్ 150 పరుగులు ఉంటే.. భారత్ 11 ఓవర్లలోనే మ్యాచ్ ముగించాలి. అలాకాకుండా తొలుత బ్యాటింగ్ చేస్తే నెట్ రన్‌రేట్‌ను నెగటివ్ నుంచి పాజిటి వ్‌గా మార్చడం చాలా కష్టం అవుతుంది. మొదట బ్యాటింగ్ చేయాల్సిన పరిస్థితిలో భారత్ కనీసం 200 నుంచి 240కి పైగా పరుగులు చేయాలి. అనంతరం ప్రత్యర్థిని 80-120 లేదా అంతకంటే తక్కువ స్కోర్‌కే కట్టడి చేయాల్సి ఉంటుంది. ఇలా జరిగితేనే భారత్ నెట్ రన్‌రేట్ మెరుగుపడి పాజిటివ్‌కు వస్తుం ది, సెమీస్ అవకాశాలు సజీవంగా ఉంటాయి. కాగా.. ఈ నెల 26న చెన్నై వేదికగా భారత్, జింబాబ్వే మ్యాచ్ జరగనుంది.

## మళ్లీ ఇండియా-పాక్ మ్యాచ్

**- మహిళల టీ20 ప్రపంచ కప్ షెడ్యూల్ విడుదల**



ప్రస్తుతం పురుషుల టీ20 ప్రపంచ కప్ 2026తో క్రికెట్ ఫ్యాన్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. సూపర్-8 మ్యాచులు చాలా రసవత్తరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే క్రికెట్ ప్రియులకు మరో క్రేజీ న్యూస్ వచ్చింది. మహిళల టీ20 ప్రపంచ కప్-2026 షెడ్యూల్‌ను ఐసీసీ మంగళవారం ప్రకటించింది. ఇటీవలే పురుషు ల ప్రపంచ కప్-2026 గ్రూప్ స్టేజ్‌లో ఇండియా, పాకిస్థాన్ తలపడగా.. మహిళల జట్లు కూడా తలపడనున్నాయి. మహిళల టీ20 ప్రపంచ కప్-2026 టోర్నీకి ఇంగ్లండ్ ఆతిథ్యమిస్తుండగా.. జూన్ 12న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్, శ్రీలంక జట్లు తలపడనున్నాయి. ఈ పొట్టి ప్రపంచ కప్‌లో మొత్తం మొత్తం 12 జట్లు పాల్గొంటున్నాయి. ఈ ఐసీసీ మెగా టోర్నీకి ఆస్ట్రేలియా, భారత్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజి లాండ్, వెస్టిండీస్, శ్రీలంక జట్లు నేరుగా అర్హత సాధించాయి. అలానే క్వాలిఫైయర్ మ్యాచ్‌ల ద్వారా బంగ్లాదేశ్, ఐర్లాండ్, స్కాట్లాండ్, నెదర్లాండ్స్ ఈ ఐసీసీ టోర్నీలో స్థానం దక్కించు కున్నాయి. ఈ మెగా టోర్నీ గ్రూప్-ఏలో భారత్, పాకిస్తాన్ జట్లు ఉన్నాయి. వీటితో పాటు, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, నెదర్లాండ్స్, బంగ్లాదేశ్ జట్లు కూడా గ్రూప్-ఏలో ఉన్నాయి. జూన్ 14న ఎడ్జ్‌బాస్టన్ వేదికగా భారత్, పాక్ తలడనున్నాయి. ఈ టోర్నీలో భారత్‌కు ఇదే తొలి మ్యాచ్ కావడం గమనార్హం. ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్ జూలై 5న లండన్‌లోని చారిత్రాత్మక లార్డ్స్ మైదానంలో జరగనుంది.

**భారత్ మ్యాచ్‌ల షెడ్యూల్:**

*జూన్ 14: భారత్ - పాకిస్థాన్, వేదిక: ఎడ్జ్‌బాస్టన్*
*జూన్ 17: భారత్ - నెదర్లాండ్స్, వేదిక: లీడ్స్*
*జూన్ 21: భారత్ - సౌతాఫ్రికా, వేదిక: మాంచెస్టర్*
*జూన్ 25: భారత్ - బంగ్లాదేశ్, వేదిక: మాంచెస్టర్*
*జూన్ 28: భారత్ - ఆస్ట్రేలియా, వేదిక: లార్డ్స్*

## మెక్సికోలో హింస..

**మ్యాచ్‌ల వేదికల మార్పు తప్పదా?**
**2026 ఫిఫా వరల్డ్ కప్‌పై నీలినీడలు**



ప్రపంచ వ్యాప్తంగా ఫుట్‌బాల్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 2026 ఫిఫా వరల్డ్ కప్ నిర్వహణపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. మెక్సికోలో పెరిగిపోతున్న హింసాత్మక ఘట నలు, డ్రగ్ కార్టెల్స్, సైన్యం మధ్య ఘర్షణలు ఈ మెగా టోర్నీ నిర్వహణను సందిగ్ధంలో పడేశాయి. మెక్సికోలోని పలు నగరాల్లో ప్రస్తుతం తీవ్రమైన హింస కొనసాగుతోంది. డ్రగ్ లార్డ్.. ఎల్ మెంచో హతమైన అనంతరం ముఖ్యంగా డ్రగ్ గ్యాంగ్‌లు, సైన్యం మధ్య జరుగుతున్న కాల్పులు, అల్లర్ల వల్ల శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. దీంతో క్రీడాకా రులు, పర్యాటకులు, అభిమానుల రక్షణపై ఫిఫా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. మెక్సికోలో పరిస్థితి అదుపులోకి రాకపోతే, అక్కడ జరగాల్సిన మ్యాచ్‌లను వేరే దేశాలకు మార్చాలని ఫిఫా యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా మెక్సికోలో జరగాల్సిన మ్యాచ్‌లను అమెరికా లేదా కెనడాకు తరలించే అవకాశం ఉంది. క్రీడాకారులు, క్రీడాభిమా నుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిచ్చే ఫిఫా.. భద్రతా కారణాల దృష్ట్యా వేదికలను మార్చే అధికారాన్ని కలిగి ఉంది.

**2026 వరల్డ్ కప్ ప్రత్యేకత**

2026 వరల్డ్ కప్‌ను అమెరికా, కెనడా, మెక్సికో దేశాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. మెక్సికోలో మెక్సికో సిటీ, గ్వాదల జారా, మాంటెర్రే వంటి నగరాల్లో మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. మెక్సికో గతంలో 1970 , 1986లో విజయవంతంగా వరల్డ్ కప్ నిర్వహించినప్పటికీ.. ప్రస్తుత పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. మెక్సికోలో పెరిగిపోతున్న నేరాలు, డ్రగ్ కార్టెల్స్ హింసతో ఆందోళనలు తీవ్రమయ్యాయి. అంతర్జాతీయ ప్రయాణి కులు, జట్ల భద్రత దృష్ట్యా ఫిఫా ఈ మేరకు నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతానికి అధికారికంగా వేదికల మార్పును ప్రకటించనప్పటికీ, ఫిఫా పరిస్థితిని నిశితంగా గమనిస్తోంది. ఒక వేళ మెక్సికో నుంచి మ్యాచ్‌లను తరలిస్తే, అది ఆ దేశ పర్యాటక రంగంపై, ప్రతిష్టపై కోలుకోలేని దెబ్బ తీస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ విషయంలో ఫిఫా త్వరలోనే ఒక స్పష్టమైన ప్రకటన చేసే అవకాశం ఉంది.

## మళ్లీ.. పూనకాలే!



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్‌కుమార్, దర్శకుడు శివ కాంబినేషన్ అనగానే అభిమానులకు ముందుగా గుర్తొచ్చేది. ‘వీరం’, ‘వేదాళం’, ‘వివేగం’, ‘విశ్వాసం’ వంటి భారీ చిత్రాలు. వీరిద్దరి కాంబోలో వచ్చిన ఈ నాలుగు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ సాధించాయి. అయితే బాక్సాఫీస్ సక్సెస్ ట్రాక్ రికార్డ్ దృష్ట్యా వీరి ఐదో కలయిక కోసం ఫ్యాన్స్ ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా దర్శకుడు శివ ఈ క్రేజీ అప్‌డేట్‌ను అధికారికంగా ధృవీకరించారు. ఇటీవల ‘కంగువ’ సినిమాతో నిరాశలోకి వెళ్లిపోయిన శివ.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. అజిత్‌కుమార్‌తో తన తదుపరి ప్రాజెక్ట్ ఉండబోతుందని తెలిపాడు. ఇప్పటికే అజిత్ కోసం ఒక అద్భుతమైన కథను సిద్ధం చేశానని, ఆయనకు కూడా ఈ లైన్ బాగా నచ్చిందని శివ తెలిపారు. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటించనున్నట్టు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం అజిత్‌కుమార్ తన రేసింగ్‌లో బిజీగా ఉండగా.. ఈ ఏడాది చివర్లో వీరిద్దరి కాంబో పట్టాలెక్కే అవకాశం కనిపిస్తుంది.



## బాలయ్య-పూరి.. మళ్లీ ఓ వెరైటీ?

మాస్ ఇమేజ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన నందమూరి బాలకృష్ణ, డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్‌తో మరోసారి చేతులు కలపబోతున్నారనే వార్తలు ఫిలింనగర్‌లో హాట్ టాపిక్‌గా ఉంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన పైసా వసూల్ బాక్సాఫీస్ వద్ద మిశ్రమ ఫలితాన్ని అందుకున్నా, బాలయ్యను స్టయిలిష్‌గా ప్రజెంట్ చేయడంలో పూరీ విజయం సాధించారు. అదే ఇప్పుడు రెండో సినిమాకు దారితీస్తుందా? అన్న చర్చ నడుస్తోంది. ప్రస్తుతం పూరీ జగన్నాథ్ ఫామ్‌లో లేకున్నా, ఆయన ప్రత్యేకమైన మేకింగ్ స్టైల్, పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్‌పై బాలకృష్ణ నమ్మకం ఉంచినట్టు సమాచారం. సరైన కథతో వస్తే పూరీతో మరోసారి పని చేయడానికి బాలయ్య సిద్ధంగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. అఖండ విజయంతో బాలకృష్ణ కెరీర్‌లో కొత్త ఊపు వచ్చింది. యంగ్ డైరెక్టర్లతో కలిసి తన ఇమేజ్‌కు తగ్గ కథలను ఎంచుకోవడం ఆయన విజయాలకు ప్రధాన కారణంగా మారింది. దర్శకుడి పేరుకంటే కథలోని కొత్తదనం, పాత్ర బలానికే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారని సమాచారం. ఇక పూరీ అయితే, ప్రస్తుతం విజయ్ సేతుపతితో కొత్త ప్రాజెక్ట్ తెరకెక్కిస్తున్నారు. చాలాకాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న పూరీ, ఈ సినిమాతో మళ్లీ పూర్వ వైభవాన్ని చాటాలని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ సక్సెస్ అయితే, బాలయ్య-పూరీ కాంబోకు మరింత బలాన్నిస్తుందని టాక్. ఈ కాంబోపై అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.

## మొదలైంది.. విరోష్ వెడ్డింగ్ ముచ్చట



రష్మిక మందన్న, విజయ్ దేవరకొండల వివాహ వేడుకకు ఉదయ్‌పూర్ ముస్తాబైంది. ఫిబ్రవరి 26న జరగనున్న వేడుకకు ఇప్పటికే సినీ ప్రముఖులు చేరుకుంటున్నారు. మంగళవారం ఉదయం ఉదయ్‌పూర్ విమానాశ్రయంలో దర్శకుడు తరుణ్ భాస్కర్, నటి ఈషా రెబ్బా, ప్రముఖ స్టయిలిస్ట్ శ్రావ్య వర్మ సందడి చేశారు. నగరానికి దూరంగా ఉన్న ‘మెమెంటోస్ బై ఐటిసి హోటల్స్’లో అత్యంత ప్రయివేట్‌గా వివాహం జరగబోతున్నట్టు సమాచారం. వేడుకకు కేవలం వందమంది అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యులను మాత్రమే ఆహ్వానించినట్టు సమాచారం. దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా సహా పలువురు ప్రముఖులు వివాహానికి హాజరు కానున్నారు. అభిమానులు ముద్దుగా ‘విరోష్’ అని పిలుచుకునే ఈ జంట పెళ్లి వేడుకలకు సంబంధించి సోషల్ మీడియాలో ఇప్పటికే ఫోటోలు వైరల్ అవుతున్నాయి. పెళ్లి వేడుకల్లో భాగంగా ఇప్పటికే ఆటపాటలతో సందడి మొదలవ్వగా, మంగళవారం సాయంత్రం మెహందీ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 25న హల్దీ, సంగీత్ వేడుకలు జరుగుతాయి. వైభవంగా, ఏకాంతంగా సాగుతున్న వేడుకల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



## సినిమా ఈజ్ డెడ్

దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక ఏఐ వీడియో ఇప్పుడు సినీవర్గాల్లో పెనుదుమారం రేపుతోంది. సూపర్‌స్టార్ మహేశ్‌బాబు,దర్శకధీరుడు రాజమౌళి ఒకరితో ఒకరు తలపడుతున్నట్టున్న ఈ వీడియోపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు.ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తనదైన శైలిలో వివాదాస్పద పోస్టలతో వార్తల్లో నిలుస్తుంటాడు అన్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో రూపొం దించిన ఒక వీడియోను ఎక్స్‌వేదికగా షేర్‌చేశారు.ఇందులో మహేశ్‌బాబు, రాజమౌళి ఒకరితో ఒకరు తలపడుతున్నట్టు చూపించారు.ఈ వీడియోను షేర్ చేస్తూ వర్మ “సినిమా ఈజ్ డెడ్” అనే క్యాప్షన్ ఇచ్చాడు. భవిష్యత్తులో నటులు, దర్శకులు ఫిజికల్‌గా అవసరంలేదని, ఏఐ సాంకేతికతతోనే ఏదైనా సృష్టించవచ్చనే అనే ఉద్దేశ్యం వచ్చేలా ఈ వ్యాఖ్యలు చేశాడు. అయితే, రాజమౌళి మహేశ్‌బాబుతోసినిమా చేస్తున్న తరుణంలో.. వారిద్దరినీ ఇలా గొడవ పడుతున్నట్టు చూపిం చడంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏఐ టెక్నాలజీ ఏ స్థాయికి చేరుకుందో చెప్పడానికి ఇది నిదర్శనమని కామెంట్లు చేస్తున్నారు.



నీ ప్యారడైజ్ కోసం..

## నా సర్వం ధారపోస్తున్నా

నాని పుట్టినరోజు సందర్భంగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. వీరిద్దరి కాంబినేషన్లో రెండో చిత్రం తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ‘ది ప్యారడైజ్, గతంలో ‘దసరా’ మేకింగ్ విషయంలో తనపై నమ్మకం ఉంచిన నానికి దర్శకుడు కృతజ్ఞతలు తెలిపారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. “నువ్వు ‘నీ ఇష్టం శ్రీకాంత్’ అని అన్న ప్రతిసారీ.. ‘నేను నిన్ను నమ్ముతాను శ్రీకాంత్’ అన్నట్టు వినిపిస్తుంది. ఒక్కోసారి నువ్వు నాపై పెట్టుకున్న నమ్మకం నన్ను భయపెడుతుంది. ‘ది ప్యారడైజ్’ కోసం నా సర్వం ధారపోస్తున్నాను. నేను ఈ చిత్రం కోసం నిన్ను ఎంతో కష్టపెడుతున్నాను. నీ రూల్స్‌ను బ్రేక్ చేశా, నీ వర్కింగ్ అవర్స్ మార్చాను. ఆఖరికి నీ సినిమాల విడుదల తేదీలలోనూ మార్పులు చేశాను. నేను ఇన్ని చేసినా నువ్వు ఒక్కమాట కూడా అనలేదు. అదే నా బాధ్యతను మరింత పెంచుతోంది”. “నువ్వు నమ్మినంతగా నన్ను ఎవరూ నమ్మలేదు అన్న. ఈ సినిమా కోసం జడలు వేసుకోవాలన్నా, చేతిపై టాటూ ఉండాలన్నా.. అన్నిటికీ అంగీకరించావు. నీకు జీవితమంతా రుణపడి ఉంటాను” అని శ్రీకాంత్ ఓదెల తన పోస్టులో రాసుకొచ్చారు. ‘ది ప్యారడైజ్’ యాక్షన్ డ్రామా ఆగస్టు 21న విడుదల కానుంది. భారతీయ భాషలతోపాటు ఇంగ్లిష్, స్పానిష్‌లో దీన్ని రిలీజ్ చేయనున్నారు.



## ఏడుస్తూ గడిపిన రోజులెన్నో..

శరీర బరువు కారణంగా తాను గతంలో ట్రోలింగ్‌కు గురైనట్టు నటి మృణాల్ ఠాకూర్ చెప్పారు. అది తనపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని.. ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసిందన్నారు. అలాంటి వాటిని పట్టించుకోవడం మానేసిన తర్వాత చాలా మార్పు వచ్చిందన్నారు. అక్షయ్ కుమార్ మాటలు తనలో ధైర్యాన్ని పెంచాయని తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. “నాకు ఇంకా ఆ రోజులు గుర్తున్నాయి. ఏడుస్తూ నిద్రపోయి.. ఉబ్బిన కళ్లతో మేల్కొన్న రోజులు ఎన్నో. శరీరాకృతి కోసం అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నాకు నేను అనుకునేదాన్ని. దాన్ని అధిగమించడానికి చాలా ధైర్యం కావాలి. అప్పట్లో నా చుట్టూ ఉండేవారు కూడా నన్ను ట్రోల్ చేసేవారు. కానీ, ఒక రోజు జిమ్ముకు వెళ్లినప్పుడు సన్నటి అమ్మాయి నా వద్దకు వచ్చి ‘నేను మీలాగా మారాలంటే ఏం చేయాలి’ అని అడిగింది. అప్పుడే అర్థమైంది.. మనం ఎలా ఉన్నా నచ్చేవాళ్లకు నచ్చుతామని. మనల్ని మనం గౌరవించుకుంటే ఇతరులు కూడా విలువిస్తారు” అని మృణాల్ చెప్పారు. గతంలో అక్షయ్ కుమార్ చెప్పిన మాటలను ఆమె పంచుకున్నారు. “ఆయన మాటల తర్వాత నాలో చాలా మార్పు వచ్చింది. వేల మంది ట్రోల్స్ చేసినా అవేవి వినకుండా కొనసాగాలని అన్నారు. కానీ, సినిమాలో పాత్ర కోసం సన్నగా మారాల్సి వస్తే కచ్చితంగా మారాలని చెప్పారు. అప్పటినుంచి ఆ మాటలే ఫాలో అవుతున్నాను” అని తెలిపారు.